www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

మంగళవారం జూన్ । 17 । 2025 | సంపుటి : 21 | సంచిక : 271 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada, Hyderabad Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## టీటీడీ ప్రతిష్ట మరింత పెంచేలా ఢిల్లీ ఎస్వీ కళాశాల



ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర కళాశాలలో వసతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.


6వ పేజీలో..

TV3 CHANNEL

## జగన్‌కు బిగ్ షాక్...

సత్తెనపల్లి పర్యటనకు నో పర్మిషన్

6లో



## ప్రధాని మోడీకి అత్యుత్తమ పురస్కారం

న్యూఢిల్లీ, జూన్ 16 (నినాదం) : సైప్రస్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3ను ప్రధానం చేశారు. ప్రధాని ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు.

2

### అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం

## రమేశ్ బయటపడ్డ ఘటనపై మరో వీడియో..



విమాన ప్రమాదం నుంచి లేచి నడచుకుంటూ వస్తున్న దృశ్యం

2

## యోగా ప్రతి ఒక్కరి జీవితంలో... భాగం కావాలి

### విశాఖ యోగా దినోత్సవంతో గిన్నీస్ రికార్డు

విశాక బీచ్‌లో యోగా ఏర్పాట్లు పరిశీలన

అధికారులకు పలు సూచనలు చేసిన సీఎం చంద్రబాబు

2

విశాఖపట్నం, జూన్ 16 (నినాదం) : యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాఖలో ఈ నెల 21న నిర్వహించబో తున్న యోగా దినోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. భద్రత ఏర్పాట్లపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమం చేపడుతున్నాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులకు ఎక్కేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి.



## మోడీపై నమ్మకంతోనే మూడుసార్లు..

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి



ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో మూడుసార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి అన్నారు.

2

## సీఎం హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు



సమగ్ర నివేదిక ఇవ్వాలని డీజీపీ ఆదేశాలు

2

## నో డిసిప్లినరీ.. అదో మిస్టరీ..!







ఒక్కో డాక్యుమెంటు

లక్షతో కమిట్మెంటు

ఆ సబ్ రిజిస్ట్రారుకు నో రూల్స్

అవినీతి రుజువైనా అధికారిపై నో యాక్షన్

పైగా మరింత మంచిపోస్టింగ్..

రామగుండం పాత సబ్ రిజిస్ట్రారు స్టోరీ

శాఖలోనే రికార్డుస్థాయి కహానీ

చర్యల పట్ల కొత్త ఐజీపై అంచనాలు

2

ప్రత్యేక ప్రతినిధి, జూన్ 16 (నినాదం): పెద్దపల్లి జిల్లా రామగుండం పాత సబ్ రిజిస్ట్రారు పై అవినీతి ఆరోపణలు రుజువై 10 నెలలు దాటినా చర్యలు మాత్రం పెండింగులోనే ఉన్నాయి. జీవోలను ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా వేలాది డాక్యుమెంట్లు చేసిన మేడం కు ఫలితంగా మరింత మంచిపోస్టింగే లభించింది.

## అరకొర ఫీజు రీయింబర్‌మెంట్..

6

విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం : రవిచంద్ర

## జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు చిత్ర విచిత్రమైన ఆంక్షలు



ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి అంబటి

గుంటూరు, జూన్ 16 (నినాదం) : జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు పోలీసులు చిత్రవిచిత్రమైన ఆంక్షలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. పోలీసుల వేధింపులకు ఆత్మహత్యకు పాల్పడ్డ వైసీపీ కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించనున్నారు. ఆయన పర్యటనకు అనుమతి తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు. జగన్ ఇంట్లో నుంచి బయటకు వస్తే ఊరుకోం అనేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పొదిలి పర్యటనలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్ళారు.

2

## విజయవాడలో 72 అడుగుల మట్టి మహా గణపతి


పూజా కార్యక్రమంలో పాల్గొన్న నటుడు సుమన్



విజయవాడ, జూన్ 16 (నినాదం) : విజయవాడలో 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటుకు పూనుకున్నారు. విజయవాడ లేబరు కాలనీ మైదానంలో డూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి మహాగణపతి విగ్రహ ఏర్పాటు కోసం సోమవారం శంకుస్థాపన చేశారు.

2

## కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ కైవసం



2

## కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు



ఇది రాష్ట్రానికి పనికి వచ్చే ప్రాజెక్ట్ కానే కాదు

గతంలోనే దీనిపై బీజేపీ స్పష్టత ఇచ్చింది

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

2

హైదరాబాద్, జూన్ 16 (నినాదం) : కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు.

## 30 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఎగవేత!

సంక్షేమ పతకాలకు కూటమి సర్కార్ తూట్లు...

2

### జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం

పుస్తకావిష్కరణలో మల్లాది విష్ణు విమర్శలు

## అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసీలు

పోడు భూమిలో గతేడాది గుడిసెలు వేసుకున్న ఆదివాసులు

గుడిసెలను కూల్చించేందుకు వచ్చిన అటవీశాఖ అధికారులు

రొయ్యూరు అటవీ సమీపంలో ఉదిక్తత వాతావరణం

అటవీ అధికారులపై కర్రలు, కత్తులతో దాడి

2

ములుగు జూన్16 (నినాదర్) : ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను కూల్చించేందుకు వచ్చిన అటవీశాఖ అధికారులపై కర్రలు, కత్తులతో ఆదివాసీలు తిరగబడ్డ సంఘటన ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు సమీపంలోని సోమవారం చోటుచేసుకుంది.





## బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం..

### సరిచేసేందుకు రోజుకు 18 గంటల కష్టం

రైతునేస్తం కార్యక్రమంలో సీఎం రేవంత్

రైతులకు కాంగ్రెస్‌తో విడదీయరాని బంధం ఉందన్న డిప్యూటీ సీఎం భట్టి

"బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిదన్నారు. వాళ్లు చేసిన తప్పులు సరి చేయడా నికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని చెప్పారు. రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయ న్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరి పోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేల్లు కోలుకోలేనిది."

రంగారెడ్డి, జూన్ 16 (నినాదం) : రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు.

2

## స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

జైలుకు పోవాలన్న తొందరలో కేటీఆర్

మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు

2



స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు.

## ఎన్నిసార్లైనా విచారణకు వస్తా..!

రేవంత్‌కు దమ్ముంటే లైవ్‌డిటెక్టర్‌కు సిద్ధమా..?

అక్రమ కేసులతో ప్రశ్నించేతత్వాన్ని ఆపలేరు

జైలు.. కేసులు మాకు కొత్తకాదు..

2

ప్రజలే రేవంత్‌కు గుణపాఠం చెప్తరు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



## మోడీపై నమ్మకంతోనే మూడుసార్లు విజయం

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

**రాజమహేంద్రవరం, జూన్ 16 (నినాదం) :** ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో మూడుసార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మోదీ అంటే ఓ నమ్మకమని అన్నారు. అవినీతి రహిత పాలన అందించిన ఘనత మోదీదేనని అన్నారు. ప్రభుత్వ సుపరిపాలన, పేదల సంక్షేమంపై రాజమహేంద్రవరంలో ఆమె సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. '2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రధాని మోదీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు. గతంలో కేవలం ఏడు కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారు. ప్రస్తుతం 52 కోట్ల మందికి సేవలు అందుతున్నాయి. దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ కింద మంచినీటి సరఫరా జరుగుతోంది. 12 కోట్ల మందికి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాం' అని పురందేశ్వరి తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తోందని అన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించే కృషి జరుగుతోందని అన్నారు.

## సీఎం హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు

### సమగ్ర నివేదిక ఇవ్వాలని డీజీపీ ఆదేశాలు

**అమరావతి, జూన్ 16 (నినాదం) :** ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాల పర్యటనలకు తరచూ వాడే హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు వస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌కు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఆదేశించారు. ఈజాగా రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్.. అమరావతి నుంచి ఆ హెలికాప్టర్‌లోనే తిరుపతి వెళ్లారు. అక్కడి నుంచి కృష్ణపట్నం పోర్టుకు ఆదే హెలికాప్టర్‌లో వెళ్లేలా షెడ్యూల్ ఖరారు చేశారు. అయితే, ఆయన తిరుపతిలో హెలికాప్టర్ ఎక్కిన తర్వాత సాంకేతిక లోపం బయటపడింది. సీఎం చంద్రబాబు జిల్లా పర్యటనలకు వెళ్తున్నప్పుడు జీఎంఆర్ సంస్థకు చెందిన హెలికాప్టర్‌ను వాడుతుంటారు. అయితే, ఆ హెలికాప్టర్‌లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంపై అధికార వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో కృష్ణపట్నం పర్యటనను కేంద్ర మంత్రి రద్దు చేసుకున్నారు. తరచూ ఈ హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో హెలికాప్టర్ వినియోగించవచ్చా? లేదా?స్పష్టంగా పేర్కొంటూ ఒక నివేదిక ఇవ్వాలని ఇంటెలిజెన్స్ చీఫ్‌కు డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఆదేశాలు జారీ చేశారు.

## విజయవాడలో 72 అడుగుల మట్టి మహా గణపతి

**విజయవాడ, జూన్ 16 (నినాదం) :** విజయవాడలో 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటుకు పూనుకున్నారు. విజయవాడ లేబరు కాలనీ మైదానంలో డూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి మహాగణపతి విగ్రహ ఏర్పాటు కోసం సోమవారం శంకుస్థాపన చేశారు. ఇంతపెద్ద విగ్రహం మట్టితో చేయడం అభినందనీయమని సినియర్ నటుడు సుమన్ అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నటుడు సుమన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మట్టితో మహాగణపతిని తయారు చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఎటువంటి విఘ్నాలు తలెత్తకుండా గణేశుని ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఎంపీ కేశినేని శివనాథ్ తనయుడు వెంకట్ మాట్లాడుతూ వినాయక చవితికి అందరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి ప్రతిమలకు పూజ చేయాలన్న స్ఫూర్తిని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో డూండీ గణేష్ సేవా సమితి కలిగించిందన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటు చేసి భక్తుల మన్ననలు పొందామన్నారు. ఈ కార్యక్రమంలో డూండీ గణేష్ సేవా సమితి కమిటీ సభ్యులు గద్దం రవి, ముక్తేశ్వరరావు, సుబ్బారావు, కూటమి నాయకులు శివశర్మ లక్ష్మణరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ కైవసం

**విజయవాడ, జూన్ 16 (నినాదం):** ఎన్టీఆర్ జిల్లాలో మరో మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను తెలుగుదేశం పార్టీ దక్కించుకుంది. చైర్మన్‌గా టీడీపీకి చెందిన చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్‌గా చుట్టుకుదురు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్మన్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థి కరిమికొండ శ్రీలక్ష్మి ఎన్నికయ్యారు. అయితే కొండపల్లి మున్సిపాలిటీ ఎన్నికపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ దగ్గరుండి మరీ అక్కడి పరిస్థితులను పర్యవేక్షించారు. హైకోర్టు ఆదేశాల మేరకు సీల్డ్ కవర్లో తీర్పు ఫలితం అధికారుల వద్దకు వచ్చింది. ఈ క్రమంలో భారీ బందోబస్తు మధ్య సీల్డ్ కవర్‌ను తెరిచి.. ఫలితాలను ప్రకటించారు అధికారులు. కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను టీడీపీ దక్కించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మరికాసేపట్లో కొండపల్లి మున్సిపల్ చైర్మన్‌గా చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్‌లుగా కరిమికొండ శ్రీలక్ష్మి, చుట్టుకుదురు శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కొండపల్లి మున్సిపాలిటీకి మొత్తం 29 వార్డులు ఉన్నాయి. ఇందులో 14 టీడీపీ, 14 వైసీపీ సరి సమానంగా కైవసం చేసుకున్నాయి. అలాగే ఒక ఇండిపెండెంట్ గెలుపొందారు. ఈ క్రమంలో ఇండిపెండెంట్ అభ్యర్థి టీడీపీకి మద్దతు ఇవ్వడం తెలుగుదేశం పార్టీ సీట్లు 15కు చేరాయి. దీంతో కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ సొంతమైంది. మరోవైపు 14 మంది వైసీపీ కౌన్సిలర్లు గాను కేవలం 8 మంది సభ్యులు మాత్రమే హాజరవగా.. మిగిలిన వారు గైర్హాజరయ్యారు.

## జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు

## చిత్ర విచిత్రమైన ఆంక్షలు

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి అంబటి రాంబాబు

**గుంటూరు, జూన్ 16 (నినాదం) :** జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు పోలీసులు చిత్రవిచిత్రమైన ఆంక్షలు పెట్టి ప్రయత్నం చేస్తున్నారు అని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. పోలీసుల వేధింపులకు ఆత్మహత్యకు పాల్పడ్డ వైసీపీ కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించనున్నారు. ఆయన పర్యటనకు అనుమతి తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు.. జగన్ ఇంట్లో నుంచి బయటకు వస్తే ఊరుకోం అనేలా వ్యవహరిస్తున్నారు. పొదిలి పర్యటనలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్లారు.. అక్కడ నలుగురు మహిళల్ని పెట్టి నల్ల బెలూన్లతో జగన్ కి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు.. వాళ్లే రాళ్లు వేసి వాహనాల మీద కేసులు పెట్టారు అని అంబటి రాంబాబు, ఫైర్ అయ్యారు.అయితే,పోలీసుల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను మనోధైర్యం చెప్పేందుకు జగన్ వస్తున్నారని మాజీమంత్రి అంబటి రాంబాబు తెలిపారు.. జగన్ వెళ్తున్నారంటే అనేక మంది అనుసరిస్తారు.. వైఎస్సార్ బిడ్డగా జగన్ కోసం జనం వస్తారు.. పార్టీ కార్యకర్త మృతి చెందారు.. కాబట్టి వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వెళ్తున్నారు.. ఇక, జగన్ బయటకు వస్తున్నాడంటే చంద్రబాబు, లోకేష్ భయపడుతున్నారు అని ఎద్దేవా చేశారు. మేం ఇన్ని పర్యటనలకు వెళ్లాం.. ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలు భగ్నం చేయాలనే కుట్రలు చేస్తున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. మిస్టర్ లోకేష్, మిస్టర్ చంద్రబాబు అధికారం ఉంది కదా అని మీ ఇష్టం వచ్చినట్టు చేస్తున్నారు అని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఓ పక్క కేసులు పెడతారు.. మాపైనే దాడులు చేస్తారు.. ప్రజాస్వామ్యంలో ఎన్నాళ్లు సాగుతుందో మేము చూస్తామని అన్నారు. మీరు చేసిన వాగ్దాన భంగాలు ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాం.. మీరు ఎన్నాళ్ళు అని చేస్తారో మేము చూస్తామని తెలిపారు. జగన్ కు ప్రజల్లో జనాదరణ పెరుగుతుంది.. ఇప్పటి వరకు చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలు చాలా చూశాం.. భయపడేదే రాజకీయాలు చేయలేం అని మాజీ మంత్రి అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు.

## స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

**ములుగు, జూన్ 16 (నినాదం) :** స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని ఆమె తెలిపారు. నాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి వివరాలు బయటకు వస్తాయి. నోటిఫికేషన్ కూడా విడుదలయ్యే అవకాశం ఉందని ఆమె తెలిపారు. అలాగే తాను కూడా ఎటువంటి తప్పుడు ప్రకటన ఇవ్వలేదు.. నా మాటల్లో మార్పు లేదని స్పష్టంచేశారు. ఈ అంశంపై పూర్తి అవగాహన వచ్చే అవకాశముందని మంత్రి తెలిపారు. ఎన్నికలపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకొని ముందుకు సాగుతామని, అన్ని వర్గాల ప్రతినిధ్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ఇది ఇలా ఉండగా.. మంత్రి సీతక్క మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారు.. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని మా సీఎంను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉంది.. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారు.. తాను వెనకబడ్డా అని కేటీఆర్ కూడా జైలుకు వెళ్లే పథకం రచించాలని అనుకుంటున్నారు. కేటీఆర్ పోరుతో మాట్లాడుతున్నారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని కుంటున్నారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి.కేటీఆర్‌కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా జైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయే పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ వేశారు. కేటీఆర్ పోరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు.

# యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

**విశాఖపట్నం, జూన్ 16 (నినాదం) :** యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాఖలో ఈ నెల 21న నిర్వహించబోతున్న యోగా దినోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. భద్రత ఏర్పాట్లపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమం చేపడుతున్నాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులకు ఎక్కేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి. సెక్రటేరియట్ యూనిట్ సిబ్బంది పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలి. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని ఏర్పాటు చేస్తే జవాబుదారీతనం ఉండదు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పని చేయాలి. యోగా నిర్వహణలో కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మందికి ఒకే ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నాం' అని చంద్రబాబు అన్నారు. అంతకుముందు యోగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. ఆర్కే బీచ్ వద్దకు వెళ్లి జిల్లా అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. వీఐపీల భద్రత తదితర అంశాలపై అధికారులు సీఎంకు వివరించారు. విశాఖపట్నం నగరంలో నిర్వహించే యోగా కార్యక్రమంతో సరికొత్త రికార్డ్ సృష్టించ బోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకూ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను



సీఎంకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్, ఐపీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో మంత్రుల కమిటీ, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ యూనిట్‌గా సిబ్బంది పర్యవేక్షణపై ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీ ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లోకి యోగా కార్యక్రమం ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. దాదాపు 3.4 లక్షల మంది ఒకే చోట యోగా చేయడానికి ఏర్పాట్లు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖలో ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక్కచోటే మూడు లక్షల మందితో యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఏపీవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని చెప్పారు. యోగా డేలో నేవీ 11 యుద్ధ నౌకలను ప్రదర్శిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒక చారిత్రక కార్యక్రమానికి విశాఖపట్నం వేదిక అవుతోందని అన్నారు. 11ఏళ్ల యోగా డేకు విశాఖ అనువైన ప్రదేశమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'ప్రశాంతతకు, పాజిటివ్ యాటిట్యూడ్‌కు నిలయం విశాఖపట్నం. ఇక్కడి ప్రజలకు ఒక పిలుపునిస్తే దాన్ని పాటిస్తారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు. విశాఖపట్నం యోగాకు అనువైన ప్రదేశం. యోగ అందరి జీవితాల్లో భాగం కావాలి. ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు యోగా ద్వారా తగ్గుతాయి. యోగా అనేది వారసత్వ సంపద.. ప్రజల భవిష్యత్తు కోసం చేస్తున్న పెద్ద ఈవెంట్ ఇది. అందరూ అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాం. యోగా ప్రివెంటివ్ హెల్త్‌కి బాగా ఉపయోగపడుతుంది. యోగా ద్వారా మన కోసం మనం సమయం కేటాయించాలి. యోగాకి చదువు అక్కరలేదు కామన్‌సెన్స్ ఉంటే సరిపోతుంది. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ కోసం పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగా ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నారు.ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ మా లక్ష్యం' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 'విశాఖపట్నం ఒక ప్రాంతంలోని 3.5 లక్షల మంది.. విశాఖ అంతట కలిపి 5 లక్షల మంది పాల్గొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది పాల్గొంటున్నారు. యోగా ద్వారా గిన్నిస్ రికార్డుతో పాటుగా సుమారుగా 22 రికార్డులు నమోదు చేయబోతున్నాం. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేశాం. ప్రస్తుతం వర్షం వచ్చేందుకు ఆస్కారం లేదు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా చేయాలని ఆలోచన చేస్తున్నాం. సమర్థవంతంగా, నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రజలు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమం తదనంతరం కూడా యోగాని కొనసాగిస్తాం' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అంతకుముందు విశాఖ చేరుకున్న సీఎం చంద్రబాబుకు పలువురు రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, డోలా బాలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.

# నో డిసిప్లినరీ.. అదో మిస్టరీ..!

**ప్రత్యేక ప్రతినిధి, జూన్ 16 (నినాదం):** పెద్దపల్లి జిల్లా రామగుండం పాత సబ్ రిజిస్ట్రారు పై అవినీతి ఆరోపణలు రుజువై 10 నెలలు దాటినా చర్యలు మాత్రం పెండింగులోనే ఉన్నాయి. జీవోలను ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా వేలాది డాక్యుమెంట్లు చేసిన మేడం కు ఫలితంగా మరింత మంచిపోస్టింగే లభించింది. పలు ఆరోపనలు,వాటి ఆధారంగా నినాదం ప్రచురించిన అనేక కథనాల నేపథ్యంలో ఉన్నతాధికారులకు ఆడిటింగ్ అనివార్యం కాగా, అందులో పాల్గొన్న బృందం 36 డాక్యుమెంట్లలో అవకతవకలు జరిగినట్లు నిర్ధారించారు. దీనిని జిల్లా రిజిస్ట్రారు ధృవపరిచి డిఐజీ కరీంనగర్ కు తదుపరి చర్యల నిమిత్తం నివేదించారు. ఇది జరిగి యేడాది కావస్తున్నా ఎటువంటి డిసిప్లినరీ యాక్షన్ లేకపోవటం అతిపెద్ద మిస్టరీగా మారింది.

**దాచబడుతున్న మరక 'ఎంకన్న'కే ఎరుక ...!**

శాఖ పరువు మొత్తాన్ని ఫణంగా పెట్టి ఈ మేడంను కాపాడటం కేవలం ఆ ఏడుకొండల ఎంకన్నకే సాధ్యమని ఇంకెవరివల్లా కాదని ఈ కహానీ తెలిసిన పలువురు పెదవివిరుస్తున్నారు. కాగా ఈ బాగోతం మొత్తం తెలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇతర అధికారులు ఆ అధికారికి అన్ని నిబంధనలూ ఎత్తేసి తమకే ఎందుకు వర్తింపజేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. కిందినుండి పై వరకు ఆవహించిఉన్న ఈ అవినీతికథ తెరదించాలంటే మిగిలింది సీఎస్, ఐజీలు మాత్రమే నని గడిచిన పదినెల్ల కాలంలోని అనేక పరిణామాలు స్పష్టంచేస్తున్నాయి. కాగా ఇటీవలి ఐఏఎస్ ల బదిలీల నేపథ్యంలో ప్రస్తుత ఐజీ బుద్ధప్రకాష్ స్థానంలో నూతన ఐజిగా రాజీవ్ గాంధీ హన్మంతును నియమించబడటం, పై వాదనకు ఊతమిస్తోంది.మరి ఈ కొత్త ఐజీ అయినా స్పందించి చర్యలకు ఉపక్రమిస్తారో లేదో వేచిచూడాలి.

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

**హైదరాబాద్, జూన్ 16 (నినాదం) :** కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు 'మనవారే' అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో 'బేసిన్లు లేవు, భేషజాలు లేవు' అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్ కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

# బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం..

**రంగారెడ్డి, జూన్ 16 (నినాదం) :** రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక్షప్రసారం చేసింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిదన్నారు వాళ్లు చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని చెప్పారు. రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేల్లు కోలుకోలేనిది. రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం.గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం. రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ' 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం' అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్శిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు. ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు.

# అటవీశాఖ అధికారులపై తిరగబడ్డ ఆదివాసీలు

**ములుగు జూన్16 (నినాదర్) :** ఆదివాసీలు వేసుకున్న గుడిసెలను కూల్చేందుకు వచ్చిన అటవీశాఖ అధికారులపై కర్రలు, కత్తులతో ఆదివాసీలు తిరగబడ్డ సంఘటన ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రొయ్యూరు సమీపంలోని సోమవారం చోటుచేసుకుంది. రొయ్యూరు గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు సమీపంలోని పోడు భూమిలో గత ఏడాది గుడిసెలు వేసుకున్నారు. తరచూ అటవీ శాఖ అధికారులు ఇబ్బంది పెడుతున్నప్పటికి తమకు నివాసానికి గుడిసెలు వేసుకున్నామని చెప్పుకుంటూ వచ్చారు. కాగా, సోమవారం ఉదయం సుమారు 60 నుంచి 80 మంది అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు, 20 మంది పోలీసుల సహాయంతో అక్కడికి వెళ్లి గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో ఆదివాసులు అటవీశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసి గుడిసెల కూల్చివేతను అడ్డుకున్నారు. జెసిబికి అడ్డుపడ్డారు. కర్రలు, కత్తులతో తిరగబడ్డారు. గుడిసెల కూల్చివేత పాల్పడితే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ ఒకరు పెట్రోల్ మీద పోసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఉద్యోగిపై పెట్రోల్ పడింది. సుమారు రెండు గంటల పాటు అటవీ శాఖ అధికారులు, ఆదివాసీల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. విధి లేని పరిస్థితిలో అటవీ శాఖ అధికారులు వెనుదిరిగారు. ఛత్తీస్‌గఢ్ నుంచి ఇక్కడికి వచ్చి అడవిని పోడు చేసుకుంటూ నివాసాలు ఏర్పాటు చేసుకుంటే పట్టించుకోని అటవీశాఖ అధికారులు తాము ఉండేందుకు గుడిసెలు వేసుకుంటే ఇబ్బంది పెడుతున్నారంటూ ఆదివాసులు గొల్లుమంటున్నారు. అటవీశాఖ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు స్పందించారని తమకు రక్షణ కల్పించాలని గుడిసెలను కూల్చివేసే ప్రయత్నం చేస్తే తాము ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## ప్రధాని మోడీకి అత్యుత్తమ పురస్కారం

**న్యూఢిల్లీ, జూన్ 16 (నినాదం) :** సైప్రస్ పర్యటనలో ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ మకరియోస్ 3ను ప్రధానం చేశారు. ప్రధాని ఈ గౌరవాన్ని స్వీకరిస్తూ ఇరుదేశాల మధ్య ఉన్న స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ చేతుల మీదుగా మోదీ ఈ పురస్కారం అందుకున్నారు. రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ తొలి అధ్యక్షుడు మకరియోస్ 3 పేరుతో ఈ అత్యున్నత పురస్కారాన్ని ఏర్పాటు చేశారు. సైప్రస్ ప్రభుత్వ అవార్డు 140 కోట్ల మంది భారతీయులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్టు ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరుదేశాల సంస్కృతి, సోదరభావం, వసుధైవ కుటుంబ భావనకు ప్రతీక అని చెప్పారు. రెండు దేశాల మధ్య క్రియాశీల భాగస్వామ్యం కొత్త శిఖరాలకు చేరుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌లో భారత ప్రధాని ఒకరు పర్యటించడం ఇదే ప్రథమం.అవార్డు ప్రదానానికి సంబంధించిన వీడియోను ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సైప్రస్ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఇరుదేశాల మధ్య స్నేహానికి ఈ అవార్డును అంకితం చేస్తున్నామని చెప్పారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం సైప్రస్ చేరుకున్న ప్రధానికి నికోస్ క్రిస్టోడౌలిడెస్ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. సైప్రస్ పర్యటన అనంతరం కెనడాకు మోదీ పయనమవుతారు. అక్కడ జరుగనున్న జీ-7 సదస్సులో పాల్గొంటారు. చివరిగా క్రొయేషియాలో అధికారిక పర్యటన జరుపుతారు.

## అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం

## రమేశ్ బయటపడ్డ ఘటనపై మరో వీడియో..

**న్యూఢిల్లీ, జూన్ 16 :** ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన అహ్మదాబాద్ ఎయిరిండియా ప్రమాదం ఘటనలో మరో కొత్త వీడియో బయటకొచ్చింది. జూన్ 12న జరిగిన ఈ విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ ఏకైక వ్యక్తి విశ్వస్ కుమార్ రమేష్ క్రాష్ సైట్ నుంచి బయటకు నడుస్తున్నట్లు మరో కొత్త వీడియో వెలుగులోకి వచ్చింది. మెడికల్ కాలేజీ హాస్టల్ ఆవరణ నుంచి బయటకు వెళుతుండగా అతని వెనుక ఉన్న క్రాష్ సైట్ నుంచి దట్టమైన పొగలు ఎగిసిపడుతున్నాయి. రమేష్ వైట్ టీ షర్టులో నడుస్తూ ఎడమ చేతిలో ఫోన్ పట్టుకుని ఉన్నట్లు ఈ వీడియోలో కనిపిస్తోంది. అతడి వెనకాల అగ్ని పర్వతంలా మండుతోన్న విమాన ప్రమాద దృశ్యాలు కనిపిస్తున్నాయి. దట్టమైన నల్లటి పొగ కమ్ముకోవడంతో పాటు చాలా మంది గందరగోళంతో పరుగెడుతూ కనిపిస్తున్నారు. ఇంతకు ముందు విమాన ప్రమాదం జరిగిన 33 సెకన్లకే ఓ వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ వీడియోలో రమేష్ గాయాలతో రక్తం కారుతూ నడుస్తూ కనిపించాడు. జూన్ 12న అహ్మదాబాద్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ సమిపంలోని మేఘాని ప్రాంతంలో చెట్టును ఢీకొని ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన సంగతి తెలిసిందే. విమానంలోని 11ఎ సీటులో కూర్చున్న రమేష్ ఒక్కడే ప్రాణాలతో బయటపడ్డాడు. తాజాగా ఆయనకు సంబంధించి మరో వీడియో బయటికొచ్చింది. అందులో ఆయన ప్రమాద స్థలం నుంచి నడుచుకుంటూ వస్తోన్న దృశ్యాలు ఉన్నాయి.

## 30 లక్షల మంది తల్లులకు తల్లికి వందనం ఎగవేత!

**విజయవాడ, జూన్ 16 (నినాదం) :** చంద్రబాబు అధికారం కోసం వైఎస్ జగన్ సంక్షేమ పథకాల పేర్లు మార్చారని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ విచ్ఛిన్నం అయిపోయింది. 30 లక్షల మందికి తల్లులకు తల్లికి వందనం ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచారని ఘాటు విమర్శలు చేశారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి, వైఎస్సార్ కార్పొరేటర్ విజయవాడలో జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. ఏపీలో కూటమి ప్రభుత్వం చేస్తున్న విధ్వంసాలనుఈ పుస్తకంలో వివరించాము. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచారు. చంద్రబాబు అధికారం కోసం వైఎస్ జగన్ సంక్షేమ పథకాల పేర్లు మార్చారు. 30 లక్షల మందికి తల్లులకు తల్లికి వందనం ఎగ్గొట్టారు. వైజాగ్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్స్ లేరని విద్యార్థులు ధర్నా చేసిన సందర్భాలు ఉన్నాయి. చంద్రబాబు 17 వందల కోట్లు పెట్టిన బకాయిలను వైఎస్ జగన్ తీర్చారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం దారుణం. జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని అందరు చదవాలి. కరెంటు చార్జీల పేరుతో చంద్రబాబు రూ.15వేల కోట్లు వసూలు చేస్తున్నారు. బుడమేరుతో ముంపు గురైన ప్రజలకు న్యాయం చేసిన పరిస్థితి లేదు. శాతవాహన కళాశాలను కబ్జాకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సంవత్సరం కాలంలోనే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకత వచ్చింది. లోకేష్ మాటలు పట్టించు కోవాల్సిన అవసరం లేదు. తల్లికి వందనంలో 87 లక్షల మంది తల్లులకు ఇవ్వాలని లెక్కలు ఉన్నాయి. లోకేష్ తనకు తానే సవాల్ విసురుకుంటున్నాడు' అని అన్నారు. డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో వైఎస్ జగన్ బటన్ నొక్కితే హేళనగా మాట్లాడారు. మీరెందుకు బటన్ నొక్కి ప్రజల ఖాతాల్లో నగలు జమ చేయడం లేదు. చంద్రబాబు ఎవరికీ మంచి చేసిన విధానం లేదు. చంద్రబాబు మద్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. వైఎస్ జగన్ స్కూల్ డెవలప్మెంట్ కోసం డబ్బులు కేటాయిస్తే హేళన చేశారు. మీరు.. 13 వేలు తల్లులు ఖాతాలో వేసి మోసం చేశారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టండి. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని రాష్ట్ర ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. చదువుకునే విద్యార్థులు, రైతులు, మహిళలను చంద్రబాబు మోసం చేశాడు' అని తెలిపారు.

## ఎన్నిసార్లైనా విచారణకు వస్తా..!

**హైదరాబాద్ జూన్ 16 (నినాదం):** అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యల కంటే.. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో శ్రద్ధ చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి మీకు ధైర్యం ఉంటే లైవ్‌డికెక్టర్ పరీక్షకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి చెప్పుకోవడానికి చేసిందేమీ లేదని, విచారణలు.. కమిషన్లు అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. తమకు చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని.. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వస్తానని చెప్పారు. తెలంగాణ కోసం ఇప్పటికే జైలుకు వెళ్లొచ్చానని, మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చినా భయపడేది లేదని తేల్చిచెప్పారు. ఏసీబీ విచారణకు హాజరయ్యేందుకు తెలంగాణ భవన్ నుంచి బయల్దేరే ముందు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'నిజం నిలకడ మీద తెలుస్తుందని, చట్టాలు, న్యాయస్థానాలపై గౌరవం ఉందని తెలిపారు. కాబట్టే ఏసీబీ విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తామని చెప్పారు. విచారణకు పిలవడం ఇది మూడోసారని.. మూడుసార్లు కాదు.. 30 సార్లు అయినా విచారణకు వస్తానని అన్నారు. మా మీద కేసులు బనాయించి మమ్మల్ని ఇబ్బంది పెట్టి, కమిషన్లు వేసి మమ్మల్ని వేధించినంత మాత్రాన ప్రజల తరఫున ప్రశ్నించకుండా బంద్ చేస్తామనుకుంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ అవివేకం అజ్ఞానం అవుతుంది తప్పా ఇంకొకటి కానేకాదని ధ్వజమెత్తారు. కేసీఆర్, హరీశ్‌రావును కాళేశ్వరం కమిషన్ల ముందు కూర్చోబెట్టారు. వారిని కమిషన్ ముందు కూర్చోబెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నన్ను మళ్లీ ఏసీబీ విచారణకు పిలిచి రాక్షస ఆనందం పొందుతున్నారని, అవసరమైతే నన్ను అరెస్టు కూడా చేస్తారు కావచ్చు అని అనుమానం వ్యక్తంచేశారు.

## కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

kotak

రిజిస్టర్డ్ కార్యాలయము: నెం. 27-బికెసి, సి-27, జి-బ్లాక్, బాంద్రా కుర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబయి-400051. బ్రాంచ్ కార్యాలయం : 4వ అంతస్తు, అడ్మాస్ ప్లాజా, 166/16, సిఎస్‌టి రోడ్, కొలివేరి గ్రామం, కుంచి కుర్వే నగర్, కలినా శాంత క్రజ్ (ఈ), ముంబయి- 400098.

### డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడు విధంగా సెక్షన్ 13(2) క్రింద నోటీసు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) క్రింద **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ (కెఎంబిఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ అధికృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేసి, సంబంధిత డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తాలను తిరిగి చెల్లించవల్సింది దిగువ రుణగ్రహీతలను (సదరు రుణగ్రహీతలు) కోరడమైనది. అవికూడా దిగువ తెలుపబడినవి. పైన తెలిపిన వాటికి సంబంధించి ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా దిగువ తెలిపిన మొత్తాలను సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన ఏవేని డాక్యుమెంట్లు/ రైటింగ్స్‌తో చదువబడుతూ రుణ ఒప్పందం క్రింద దిగువ తెలిపిన తేదీల నుండి చెల్లింపు/ వసూలైన తేది వరకు డిమాండ్ నోటీసులలో వివరించిన విధంగా తదుపరి వడ్డీతో కెఎంబిఎల్‌కు చెల్లించవలసిందిగా సదరు రుణగ్రహీతలకు మరోసారి ఈ నోటీసు తెలియజేయడమైనది. రుణము తిరిగి చెల్లింపునకు సెక్యూరిటీగా వరుసగా సదరు రుణగ్రహీతలచే కెఎంబిఎల్ వారికి దిగువ తెలిపిన ఆస్తులు తనఖా కలిపించబడింది.

| (రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)) పేరు మరియు రుణ ఖాతా నెం.లతో పాటు | డిమాండ్ నోటీసు ప్రకారం రావల్సిన బకాయి మొత్తం | తనఖా ఆస్తి వివరణ |
|---|---|---|
| **Loan A/c No. HF39716160 & HF39716448** 1) శ్రీ రణధీర్ మారసు (రుణగ్రహీత/ తనఖాదారు), 2) శ్రీమతి మౌనిక మారసు (సహ-రుణగ్రహీత) చిరునామా : అపార్ట్‌మెంట్ 07, బిల్డింగ్ 1820, షేక్ హందాన్ స్ట్రీట్, లాలు హైపర్ మార్కెట్ దగ్గర, కరమ, దుబాయి పోస్ట్ బాక్స్ నెం.6009 **మరియు** ఇం.నెం.10 71, ఇటిక్యాల్ రాయికల్ జగిత్యాల్, తెలంగాణ, హైదరాబాద్- 505460. ఆంధ్రప్రదేశ్ **మరియు** ఫ్లాట్ నెం.804, 8వ అంతస్తు, బిల్డింగ్ నెం.103, "సృష్టి రాజ్ టవర్" బి వింగ్, చెంభూర్, ముంబయి, మహారాష్ట్ర- 400089. | డిమాండ్ నోటీసు తేది : 09 జూన్, 2025 తేది : 09.06.2025 నాటికి రూ.1,00,13,148.16 (రూపాయలు ఒక కోటి పదమూడు వేల ఒక వంద నలభై ఎనిమిది మరియు పైసలు పదహారు మాత్రమే) & ఎన్‌పిఎ తేది : 10.04.2025. | ముంబయి- 400089, చెంభూర్, తిలక్‌నగర్ వద్ద మౌజ్‌కిరోల్ గ్రామం వద్ద సిటిఎస్ నెం.507/పిటి, సర్వే నం.14, "సృష్టి రాజ్ టవర్"గా పిలువబడే భవనము, బిల్డింగ్ నెం.103, బి-వింగ్‌లో 8వ అంతస్తు, నివాస ఫ్లాట్ నెం.804 యావత్తు. విస్తీర్ణం సుమారుగా 519 చ.అ.లు (కార్పెట్) ఒక స్టిల్ట్ కారు పార్కింగ్ స్థలంతో సహా. |

పైన తెలిపిన విధముగా కెఎంబిఎల్‌కు చెల్లింపులు చేయుటలో సదరు రుణగ్రహీతలు విఫలమైనచో, సదరు రుణగ్రహీతల పూర్తి నష్టపూచీ, పర్యావసానాల మేరకు సదరు చట్టములోని సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద పై సెక్యూర్డ్ ఆస్తుల పై కెఎంబిఎల్ వారు ముందుకు సాగెదరు. కెఎంబిఎల్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన ఆస్తులను బదిలీ చేయుట నుండి సదరు రుణగ్రహీతలను చట్టం క్రింద నిషేధించబడినారు. సదరు చట్టము లేదా అందులో ఏర్పడిన రూల్స్‌ను ఎవరైనా వ్యక్తి అతిక్రమించిననూ లేదా ఉల్లంఘించిననూ చట్టము క్రింద ఏర్పాటు చేసిన విధముగా శిక్షార్హులు మరియు/లేదా జరిమానా విధించబడును.

సం/-
అధీకృత అధికారి,
కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తరపున

ప్రదేశం: ముంబయి,
తేది: 17.06.2025



## కెనరా బ్యాంక్

భారత ప్రభుత్వ రంగ సంస్థ

Syndicate

స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్,
డి.నెం. 1-7-1, టిఎస్ఆర్ కాంప్లెక్స్, ఎస్‌పి రోడ్,
సికింద్రాబాద్, తెలంగాణ-500003.
ఇ-మెయిల్: cb7619@canarabank.com

Ref: 7619-GJS-BANAJRAHILLS-REDEMPTION NOTICE-2025 Date:13.06.2025

### విమోచన ప్రకటన

రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారు: మెస్సర్స్ జిజెఎస్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్ & రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం **852 & 853**, అయ్యప్ప సొసైటీ రోడ్ నెం **45**, హైటెక్ సిటీ, మాదాపూర్ హైదరాబాద్-**500081**, శ్రీ జంగం గోపి తండ్రి పోశన్న, ఫ్లాట్ నెం **51008**, బ్లాక్ **5**, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్, 7వ ఫేజ్ కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-**500072**, (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ జంగం విశ్వనాథ్ తండ్రి జంగం కాంతయ్య, ఇం.నెం. 2-26, జంకం పేట్, బిసి వాడ, వేల్పుర మండలం, నిజామాబాద్-**504001**. (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ కన్నపు రాజమ్మ వేణుగోపాలరావు తండ్రి కన్నపు బీసయ్య, ఇం.నెం. **8-2-674/బి/2/6/ఎ**, మూంట్ బంజారా, బంజారా హిల్స్, హైదరాబాద్ **500034** (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ అభినవ్ రావు కూచిపుడి తండ్రి కూచిపుడి బాబురావు, విల్లా నెం. **14**, అపర్ణా కౌంటీ, మాతృశ్రీ నగర్, మియాపూర్, హైదరాబాద్-**500050** (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ బొబ్బిలి చిన్న గంగారామ్ తండ్రి రావులు, ఇం.నం.**1-19/26/సి**, చేపూర్, ఆర్మూర్ (మం) నిజామాబాద్ **504001** (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ చుక్కపల్లి రామ్ మోహన్ రావు తండ్రి చుక్కపల్లి శ్రీనివాస్ రావు, ఇం.నెం.**8-3-191/583**, ఫ్లాట్ నెం **24/సి**, వెంగళ రావు నగర్, హైదరాబాద్-**500038**. (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ కల్లెడ రాజన్న తండ్రి శ్రీ కల్లెడ పోషయ్య యొక్క చట్టబద్ధ వారసులు, ఇ.నెం. **6-27**, పడ్గల్ (గ్రా॥), వేల్పుర (మం॥), నిజామాబాద్-**504001** (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీమతి ఎలిజబెత్ జి భర్త శ్రీ వర ప్రసాద్ రాజు జి యొక్క చట్టబద్ధ వారసురాలు, నివాసం **4-7-146,17**, రాఘవేంద్ర నగర్ కాలనీ, హయత్‌నగర్, రంగారెడ్డి-**501505** (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీ కేంసారం సత్తయ్య తండ్రి లేట్ కేంసారం పోచయ్య, ఇం.నెం. **8-1-137**, షేక్‌పేట్, గోల్కొండ, హైదరాబాద్ **500008** (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు) శ్రీమతి కె ప్రణీత భర్త కేంసారం సత్తయ్య యొక్క చట్టబద్ధ వారసురాలు, ఇం.నెం. **8-1-137**, షేక్‌పేట్, గోల్కొండ, హైదరాబాద్ **500008** (వ్యక్తిగత హామీదారు/తనఖాదారు).

సర్/మేడమ్

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ **2002** (ఇక ముందు "చట్టము"గా వ్యవహరించబడును) లోని సెక్షన్ **13(8)** క్రింద విడిపించుకొను హక్కులను వినియోగించుకొనుటకు నోటీసు. **SARFAESI** రూల్స్‌లోని రూల్ **8(6)**తో చదవుబడే చట్టంలోని సెక్షన్ **13(8)** క్రింద సదరు నోటీసు జారీచేసి చట్టము క్రింద కెనరా బ్యాంక్, ఎస్ఎఎం బ్రాంచ్, సికింద్రాబాద్ (ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్‌గా రెఫర్ చేయబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారును నియమించినారని మీకు తెలియజేయడమైనది.

కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్, సికింద్రాబాద్ వారి అధీకృత అధికారి రూ. **125,33,51,736.85/-** (రూపాయలు నూట ఇరవై ఐదు కోట్ల ముప్పై మూడు లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఆరు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే) మరియు వడ్డీతో నోటీసు స్వీకరణ తేది నుండి **60** రోజులలోగా చెల్లించమని డిమాండ్ చేస్తూ రుణగ్రహీత/సంస్థ అయిన మెస్సర్స్ జిజెఎస్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, తనఖాదారు మరియు హామీదారులకు (పైన తెలిపిన పేర్లు) తేది: **06.10.2022**న చట్టంలోని సెక్షన్ **13(2)** క్రింద డిమాండ్ నోటీసును జారీచేసిన విషయము మీకు విదితమే.

కానీ డిమాండ్ నోటీసులలో తెలిపిన పైన తెలిపిన మొత్తము తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు/సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున అధీకృత అధికారి స్వాధీనతా నోటీసు తేది: **15.04.2023, 17.04.2023 & 19.04.2023** నాటి స్వాధీనతా నోటీసులో తెలిపిన సెక్యూర్డు ఆస్తులను హైదరాబాద్ వద్ద గల ఆస్తులను సదరు చట్టంలోని సెక్షన్ **13(4)** క్రింద లాంఛనముగా/ భౌతికముగా స్వాధీనము చేసుకుని, మైసూర్ వద్ద గల ఫ్లాట్లను తేది: **18.05.2023**న స్వాధీనం చేసుకున్నారు. తదుపరి లాంఛనముగా/భౌతికముగా స్వాధీనం చేసుకున్నట్లు స్వాధీనతా నోటీసును క్రింద తెలిపిన దినపత్రికలలో ప్రచురించినారు.

1. తేది: **21.04.2023**న బిజినెస్ స్టాండర్డ్, హైదరాబాద్ ఎడిషన్. 2. తేది: **21.05.2023**న ద న్యూ సండే ఎక్స్‌ప్రెస్, మైసూర్ ఎడిషన్‌లో. 3. తేది: **21.05.2023**న మైసూర్ సంయుక్తలో. 4. తేది: **21.04.2023**న నవ తెలంగాణలో ప్రచురించినారు.

**SARFAESI** రూల్స్‌లోని రూల్ **8(6)**తో చదువబడుతూ **SARFAESI** యాక్టు, **2002**లోని నిబంధనలు అనుసరించి తేది: **04.10.2022** నాటికి రూ. **125,33,51,736.85/-** (రూపాయలు నూట ఇరవై ఐదు కోట్ల ముప్పై మూడు లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల ముప్పై ఆరు మరియు పైసలు ఎనభై ఐదు మాత్రమే) + తదుపరి వడ్డీ, ధరలు మరియు వ్యయములతో పూర్తిగా ఈ నోటీసు స్వీకరణ తేది **30** రోజులలోగా చెల్లించి, సెక్యూర్డ్ క్రెడిటార్ స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు మరియు రీ క్లయిమ్ చేసుకొనుటకు ఆఖరి మరియు తుది అవకాశముగా మీ అందరికి తెలియజేయడమైనది, విఫలమైనచో సదరు చట్టం క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అమ్ముటకు దిగువ తెలిపిన విధానములలో ఒకదానిని ఎంచుకొనెదరని ఈ దిన పత్రికలో ప్రచురించబడును.

1) సెక్యూర్డు ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లను పొందుట ద్వారా లేదా ఆస్తుల కొనుగోలులో ఇతర విధములైన ఆసక్తులతో లేదా 2) ప్రజానీకము నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా 3) ఇ-వేలం విధానము ద్వారా కలుపుకొని బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా 4) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.

స్థిరాస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్-**500034**, బంజారా హిల్స్ వద్ద రోడ్ నెం. **13**లో ఇం.నెం. **8-2-674/బి/2/6/ఎ** ఆవరణములో **500** చ.గ.ల విస్తీర్ణంలో గల భూమి మరియు భవనం యావదాస్తి. శ్రీ కె.ఆర్. వేణుగోపాల్ రావు పేరున కలిగివున్నది. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: రోడ్డు, తూర్పు: వ్యాలీ వ్యూ అపార్ట్‌మెంట్, పడమర: రోడ్డు.

సదరు చట్టంలోని సెక్షన్ **13(8)** ప్రకారం ఈ దిన పత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణ తేది కంటే ముందుగా ఏ సమయంలోనైనా సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు మీకు హక్కు కలదు. విఫలమైనచో సెక్షన్ **13(8)** ప్రకారం తనఖాపెట్టిన ఆస్తులను విడిపించుకొను హక్కు కోల్పోవుదురు. సదరు చట్టము/ లేదా ఏదైనా అమలులో ఉన్న ఇతర చట్టము క్రింద బ్యాంకు వారు హక్కులకు భంగం కలుగకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: **13.06.2025**, ప్రదేశము: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: MALKAJGIRI**

O.S.No. 186 Of 2022

**Between:**
Dr. T. Jeevan Rao **...Plaintiff**

**AND**
B.Srinivas and others **...Defendants**

To,
Defendant No.3
The Nava Bharath co-operative Housing Society Ltd., Represented by its secretory Sri J.Sudhakar,S/o. Mallaiah, aged 62 years,office at H.No.2-157, Uppal, Hyderabad


Please take notice that, the above named plaintiff filed the above suit before the Hon'ble Principal Senior Civil Judge, Medhcal-Malkajgiri District at Malkajgiri against you and others for declaration and other reliefs, the suit is posted for your appearance on 02-07-2025.

You are hereby summoned to appear before the above said court in person or through a pleader duly instructed to answer all material questions relating to the above suit or who shall be accompanied by some person able to answer all such questions on 02-07-2025 at 10:30 A.M to answer the claim or any defense. If you fail to appear on the day mentioned above the matter will be heard and determined in your absence.

**(BY ORDER OF THE COURT)**
**B.M.Krishna Reddy**
**Advocate**
Plot No.31, Hi-Tech Towers, Swarnadhamanagar colony, Old Bowenpally, Secunderabad
Counsel for plaintiff


# రైతు వేదికల్లో అన్నదాతలకు భరోసా

**రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, స్థానిక నాయకులు**





**చేవెళ్ల జూన్ 16( నినాదం న్యూస్):** రైతు వేదికే వేదికగా, రైతులకు భరోసాగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను నేరుగా రైతు బ్యాంకు ఖాతాల్లోకి మటన్ నొక్కి రైతు భరోసా డబ్బులను జమచేశారు. రైతు నేస్తం ప్రారంభోత్సవంలో భాగంగా (3rd ఫేజ్) వానాకాలం 2025 సీజను రైతు భరోసాను 1031 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా ప్రారంభం చారు. ఈ నేపథ్యంలో చేవెళ్ల పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి వీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను 9 రోజుల్లో 9 వేల కోట్లకు పైగా 7011984 రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తామని ప్రకటించారు. అన్ని రకాల భూములకు రైతు భరోసా డబ్బులు అందుతాయని, పరిమితి లేకుండా అర్హులైన ప్రతి ఒక్క రైతుకు సహాయం అందుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ రైతు నేస్తం, రైతు భరోసా ద్వారా రైతులకు సహాయం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా డబ్బులు అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు. రైతులకు ఎలాంటి సహకారం కావాలన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, పిసి ఎస్ చైర్మన్ దేవర వెంకట రెడ్డి, గోనె ప్రతాపరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఆగి రెడ్డి, జనార్ధన్ రెడ్డి సీనియర్ నాయకులు మద్దెల కృష్ణారెడ్డి, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మంగలి యాదగిరి గుడిమ ల్యాపూ ర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, ప్రజా ప్రతి నిధులు, అధికారులు, మాజీప్రజా ప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచి లక్ష్యాలను ఎంచుకోవాలి

**ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**చేవెళ్ల జూన్ 16 (నినాదం న్యూస్):** విద్యార్థి దశ నుంచి లక్ష్యాలను ఎంచుకోవాలని శాసనసభ్యులు కాలే యాదయ్య పేర్కొన్నారు. సోమవారం చేవెళ్ల నియోజ కవర్గం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ (కెజీబీవీ)బాలికల విద్యాలయాన్ని స్థానిక శాసన సభ్యులు కాలే యాదయ్య సందర్శించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్స్ టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి లక్ష్యాలను ఎంచుకొని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి సహాయం కావాలన్నా నన్ను సంప్రదించాలని కోరారు. అనంతరం అదనంగా



నిర్మిస్తున్న తరగతి గదులను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల వెల్లువ

**జాతరను తలపించిన వంగర రెవెన్యూ సదస్సు**

**భీమదేవరపల్లి జూన్ 16 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ధరణి స్థానంలో తీసుకువచ్చిన భూ మాత, ఆర్ ఓ ఆర్ 2025 చట్టం తెలంగాణ అవిర్భావ దినోత్సవం జూన్ 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. జూన్ 3 నుండి భీమదేవరపల్లి మండలంలో అన్ని రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు భీమదేవరపల్లి తహసీల్దార్ రాజేష్ షెడ్యూల్ విడుదల చేశారు. షెడ్యూల్లో భాగంగా సోమవారం రోజు వంగర గ్రామపంచాయతీ లో భీమదేవరపల్లి తహసీల్దార్ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై దరఖాస్తులు ఇచ్చేందుకు ప్రజలు అధికంగా తరలివచ్చారు. ఈ రెవెన్యూ సదస్సు జాతరను తలపించింది. దరఖాస్తులు ఇచ్చేందుకు ప్రజలు అత్యధికంగా రావడంతో పోలీసులు వారిని నియంత్రించారు. వంగర శివారు గ్రామాలైన రామ్ నగర్, మంగళపల్లి, రంగయ్యపల్లి గ్రామాల నుండి అత్యధికంగా ప్రజలు వ



చ్చి తమ సమస్యలపై దరఖాస్తులు ఇచ్చారు. రెవెన్యూ రికార్డులలో అర్జీదారుల పేర్లు గాని వారి సంబంధీకుల పేర్లు రికార్డులో ఉంటేనే దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. వచ్చిన మొత్తం దరఖాస్తులు 291 కాగా, వాటిలో మిస్సింగ్ నంబర్ 13, అసైన్డ్ ల్యాండ్ కు సంబంధించి 86, వారసత్వ పట్టాలకు సంబంధించి 31, పిఓటి 7, సాదా బైనామా 117, ఇతరాలు 126 దరఖాస్తు వచ్చినట్టు తహసీల్దార్ రాజేష్ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసీల్దార్ ధరావత్ సూర్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రాజు, శ్రీధర్, కంప్యూటర్ ఆపరేటర్లు, సాయి, తిరుపతి, అనిల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **13.06.2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) కప్పల నాగమణి భర్త కప్పల శామ్యూల్ రాజు @అలియాస్ కె సరోజ్ శామ్యూల్ రాజు,** వయస్సు: 52 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 1-7-163, ఫ్లాట్ నెం. 80, 132 బి, రోడ్ నెం. 14, చైతన్యపురి, కొత్తపేట, విటిసి సరూర్‌నగర్, పిఓ: పి & టి కాలనీ, హైదరాబాద్-500060, బి/ఓ: మెస్సర్స్ మహాలక్ష్మి కంపెనీ హోల్ సేల్ మిర్చి, ఆనియన్ & టామరిండ్ సప్లైయర్ యొక్క యజమాని, షాప్ నెం: 122, శ్రీ కృపా మార్కెట్, మలక్‌పేట్ సర్కిల్-15, హైదరాబాద్, 7386141651. **2) కప్పల సరోజ్ శామ్యూల్ రాజు @అలియాస్ కె ఎస్ ఎస్ రాజు, తండ్రి సుందర్ రావ్ కప్పల,** వయస్సు: 53 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 1-7-163, ఫ్లాట్ నెం. 80, 132 బి, రోడ్ నెం. 14, చైతన్యపురి, కొత్తపేట్, విటిసి సరూర్‌నగర్, పిఓ: పి & టి కాలనీ, హైదరాబాద్-500060, బి/ఓ: "శ్రీ రామ్ కన్‌స్ట్రక్షన్ (బిల్డర్) యొక్క యజమాని, నెం. 13-2-124/ఎ44 (లేదా) 13-2-124/ఎ, జి-4, సాయి నగర్, చైతన్యపురి, హైదరాబాద్, 7386141651. **3) ప్రభాకర్ కమ్మరి తండ్రి వెంకటేశం కమ్మరి,** వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 1-7-142, రోడ్ నెం. 18, చైతన్యపురి కాలనీ, కొత్తపేట, సరూర్‌నగర్, పి & టి కాలనీ, రంగారెడ్డి-500060, బి/ఓ: "శ్రీ కన్‌స్ట్రక్షన్" యొక్క యజమాని, నెం. 1/7/142, రోడ్ నెం. 18, 132 బి, గ్రౌండ్ ఫ్లోర్, కొత్తపేట్, హైదరాబాద్-500060, 9603282510. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | **రూ. 32,37,382/-** (రూపాయలు ముప్పై రెండు లక్షల ముప్పై ఏడు వేల మూడు వందల ఎనభై రెండు మాత్రమే) |

**LBNGRTF2211300003 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు **శ్రీ కప్పల నాగమణి,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 03.12.2022,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **4370/2022, ఆచంట** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట మం॥, ఆచంట ఎస్ఆర్ఓ, ఆచంట గ్రా॥ వద్ద ఆర్.ఎస్ నెం. 724/1ఎలో 301.6.00 చ॥గ॥ల విస్తీర్ణము గల గృహము ఇం.నెం. 19-113 (పన్ను రశీదు ప్రకారం) 19-107 (19-112) (కూల్చివేసిన ఇల్లు) గల యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** మెయిన్ రోడ్ (వాస్తవంగా: రాజ వీధి 45'.0"), **పడమర వైపు:** మెయిన్ రోడ్ (వాస్తవంగా: రాజ వీధి 45'.0"), **ఉత్తరం వైపు:** పొన్నపల్లి ముత్యాల రావ్ యొక్క ఇంటి గోడ (వాస్తవంగా: పొన్నపల్లి ముత్యాల రావ్ 60'.3"), **దక్షిణం వైపు:** మెడిది నారాయుడు మరియు ఇతరుల యొక్క ఇల్లు (వాస్తవంగా: మెడిది నారాయుడు & ముత్యాలు 60'.3")

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: పశ్చిమ గోదావరి సం/- అధీకృత అధికారి
తేది: 13.06.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India

నార్కెట్‌పల్లి బ్రాంచ్-(SOL ID: 11922) -
మహబూబ్‌నగర్ రీజియన్, ఫోన్: 9959198004.
ఇ-మెయిల్: ubin0911925@unionbankofindia.Bank

REF: 11922/SARFAESIA/DEMAND NOTICE/39375933/2025-26 Date: 10.06.2025

### సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

**దిగువవారికి: దరఖాస్తుదారు/రుణగ్రహీత: శ్రీ రాజవరపు వెంకట సుబ్బా రావ్ తండ్రి రాజవరపు వీరయ్య, చిరునామా-1:** ఇం.నెం. 6-2-430/2, శ్రీ నగర్ కాని, ఎన్‌జి కాలేజ్, హైదరాబాద్ రోడ్, నల్గొండ జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 6-120-6-293, శ్రీ నగర్ కాలనీ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508001, మొబైల్ నెం. 9949981524. **సహ-దరఖాస్తుదారు: శ్రీమతి రాజవరపు భూలక్ష్మి భర్త రాజవరపు వెంకట సుబ్బా రావ్, చిరునామా-1:** ఇం.నెం. 6-2-430/2, శ్రీ నగర్ కాని, ఎన్‌జి కాలేజ్, హైదరాబాద్ రోడ్, నల్గొండ జిల్లా, తెలంగాణ-508001, **చిరునామా-2:** ఇం.నెం. 6-120-6-293, శ్రీ నగర్ కాలనీ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508001, మొబైల్ నెం. 7013595788.

**సర్/మేడమ్,**

**విషయము:** ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చర్య ప్రకటన- మాచే మీరు వినియోగించుకున్న క్రెడిట్ సదుపాయాలకు సంబంధించి-**08.06.2025**న ఎన్‌పిఎగా వర్గీకరించడమైనది.

శ్రీ రాజవరపు వెంకట సుబ్బా రావ్ (రుణగ్రహీత/దరఖాస్తుదారు) తండ్రి రాజవరపు వీరయ్య & శ్రీమతి రాజవరపు భూలక్ష్మి (సహ-దరఖాస్తుదారు) భర్త రాజవరపు వెంకట సుబ్బా రావ్ పేరున నార్కెట్‌పల్లి బ్రాంచ్ **(SOL ID: 11922)** క్రింద మీ ఖాతాలోని బకాయిలు/వాయిదాలు/వడ్డీ తిరిగి చెల్లించడములో విఫలమైనందున **08.06.2025**న ఎన్‌పిఎ ఖాతాగా వర్గీకరించడమైనది. ఈ తేది నాటికి రూ. **28,41,177.34** (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల నూట డెబ్బై ఏడు మరియు పైసలు ముప్పై నాలుగు మాత్రమే) + వడ్డీ + ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు మీ ఖాతాలో రావలసిన బకాయిలుగా దిగువ చూపిన విధముగా చూపించడమైనది.

| సదుపాయ స్వభావం | పరిమితి మొత్తం రూ.లలో | వర్తించే వడ్డీ రేటు (% సంవత్సరానికి) | మొత్తం బకాయిలు (రూ. లలో) |
|---|---|---|---|
| HL001 119226650000083 | 35,00,000 | 9.50 | రూ. 28,41,177.34 + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలు |

మేము పలుమార్లు డిమాండ్ చేసినప్పటికీ మీ ఖాతాలో బకాయిగా ఉన్న దాని నిమిత్తం ఎటువంటి మొత్తాన్ని మీరు చెల్లించలేదు/మీ రుణ బాధ్యతలను తీర్చలేదు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం రూ. **28,41,177.34** (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల నూట డెబ్బై ఏడు మరియు పైసలు ముప్పై నాలుగు మాత్రమే) + వడ్డీ మరియు ఈ తేదీ వరకు ఇతర ఛార్జీలతో **10.06.2025** నుండి నెలవారి వాయిదాలతో వడ్డీతో పాటు పూర్తి రుణ బకాయిని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** అమలు పరిచిన రుణ పత్రములలోని అంగీకరించిన వడ్డీ రేటు ప్రకారం మరియు నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏవైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై తగు చర్యలు అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.

**సెక్యూరిటీ: ప్రైమరీ సెక్యూరిటీ: ఆస్తి వివరణ:** శ్రీ రాజవరపు వెంకట సుబ్బా రావ్ తండ్రి రాజవరపు వీరయ్య కి చెందియుండి తెలంగాణ రాష్ట్రం-508001, నల్గొండ టౌన్ మరియు జిల్లా, అర్జలబాయి ఏరియా, ఇండస్ట్రియల్ ఆర్‌టిఎ ఆఫీస్ ఏరియా, బ్లాక్ నెం. 3, వార్డు నెం. 10 వద్ద నివాస ప్రాంతాల లోపల సర్వే నెం. 1554లో 112.50 చ॥గ॥లు = 94.06 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 2 (ఉత్తర భాగము)లో గల నివాస భూమి మరియు భవనము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల యొక్క భూమి, **పడమర:** 25'-0" వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 1, **దక్షిణం:** ప్లాట్ నెం. 2లోని భాగము.

**కొలెటరల్ సెక్యూరిటీ:** ఏమీలేవు.

[illegible]

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
నార్కెట్‌పల్లి బ్రాంచ్ (SOL ID: 11922)
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# త్వరలో కళాశాల అదనపు తరగతి గదుల ప్రారంభం

- **ఏడు కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో కళాశాలలో అభివృద్ధి పనులు**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**జిన్నారం/ పటాన్ చెరు జూన్ 16 (నినాదం న్యూస్):** పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దడంలో భాగంగా.. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవనంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 15 అదనపు తరగతి గదులు పూర్తయ్యాయని.. అతి త్వరలో వాటిని ప్రారంభించనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల పటాన్ చెరుకు మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలకు శాశ్వత ప్రాతిపదికన తోషిబా కంపెనీ సహకారంతో 14 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో భవనం నిర్మించేందుకు ప్రతిపాదన సిద్ధం చేశామని ఆయన తెలిపారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకీ పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించాలన్న లక్ష్యంతో.. గత సంవత్సరం గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే ప్రతి తరగతి గదికి ఫర్నిచర్ అందించనున్నట్లు తెలిపారు. అతి త్వరలో వీటిని ప్రారంభించి.. విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఇటీవల మంజూరైన పాలిటెక్నిక్ కళాశాల తరగతుల కోసం డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని కొన్ని గదులను కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే శాశ్వత ప్రాతిపదికన భవనం నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. తోషిబా పరిశ్రమ సహకారంతో 14 కోట్ల రూపాయలతో ఆధునిక వసతులతో నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భూమిని సైతం కేటాయించడం జరిగిందని తెలిపారు. వీటితోపాటు మండల పరిషత్, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోనూ కోటి రూపాయలతో అదనపు తరగతి గదులు నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

**ఫస్టియర్‌లో 67..సెకండియర్‌లో 50శాతం పాస్**

**హైదరాబాద్ :** ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఈసారి ఫస్టియర్ 67.4శాతం, సెకండియర్‌లో 50.82శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఫస్టియర్‌లో బాలికలు 73.88 శాతం, బాలురు 61.75శాతం మంది పాసయ్యారు. ఇక సెకండియర్‌లో బాలికలు 54.47 శాతం, బాలురు 48.54 శాతం మంది పాసయ్యారు.

# నెలాఖరులోగా స్థానిక ఎన్నికలు

- ముందుగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు
- ఆ తర్వాతే సర్పంచ్, మున్సిపల్ పోరు
- సిద్ధం కావాలని కార్యకర్తలకు మంత్రుల సూచన
- గ్రామాల్లో ఎన్నికల సందడి

**కోదాడ,జూన్ 16 (నినాదం న్యూస్):** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్థానిక పోరు ఈ నెలాఖరులోగా నిర్వహించే అవకాశం ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆది వారం ఖమ్మంలో ప్రకటించారు. ఎన్నికలు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దీంతో ఈ నెలలోనే నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ, పూర్తి అయ్యే అవకాశం ఉందని, జులై మొదటి వారంలో పార్టీ గుర్తులపై జరిగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించి ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. మొత్తంగా ఆగస్టు 15 నాటికి స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. జులై 15లోగా స్థానిక, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు పూర్తి చేసినందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. త్వరలోనే ఎన్నికలు రానున్నడంతో గ్రామాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ఆశావహులు పోటీ పడుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 73 మండలాలు, 1,740 జీపీలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 73 మండలాల్లో 1740 గ్రామపంచాయతీలకు పాలకవర్గం ముగిసి 17నెలలు, 19 మున్సిపా లిటీలలో పాలకవర్గం ముగిసి నాలుగు నెలలు పూర్తయింది. మున్సిపల్ పాలకవర్గం ఈ జనవరి 27కు ముగిసింది. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు వచ్చే కేంద్ర ప్రభుత్వ నిధులు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో గ్రామాల్లో, పట్టణాల్లో అభివృద్ధి కుంటుపడిపోయింది. కేవలం శానిటేషన్ పనులు తప్పా మిగతా ఏ పనులు కూడా సాగడం లేదు. ఇలాగే కొనసాగితే ప్రభుత్వంపై ప్రజల్లో మరింత వ్యతిరేకత పెరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రభుత్వానికి నివేదిం చడంతో ఎన్నికలు నిర్వహణపై దృష్టి కేంద్రీకరించినట్లు సమాచారం,

**త్వరలో రిజర్వేషన్ల ప్రకటనే...**

స్థానిక ఎన్నికల కోసం గతంలోనే ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. గ్రామాల్లోని వార్డుల వారీగా ఓటరు జాబితాను సిద్ధం చేసింది. ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు సిద్ధమైంది. కుల గణన ఆధారంగా మండలాల వారిగా జెడ్పీటీసీ, ఎంపిటిసి రిజర్వేషన్ త్వరలో ప్రకటించనున్నట్లు సమాచారం. ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల వారీగా ఫైనల్ ఓటరు జాబితాను తయారు చేయడం, పోలింగ్ బూత్లను గుర్తించడం, అందులో మౌలిక సదుపాయాలు కల్పించడం పూర్తి చేశారు. రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయడమే మిగిలింది. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు తప్పా అన్ని మున్సిపాలిటీలలో పాత వార్డులు, అదే రిజర్వేషన్లతో ఎన్నికల జరుపనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆగస్టు 15లోగా స్థానిక ఎన్నికలు పూర్తి చేయనున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన కార్పొరేషను, మున్సిపాలిటీలలో వార్డుల పునర్విభజన ప్రక్రియను చేపట్టాలని ఇప్పటికే స్పెషల్ అధికారులను కూడా నియమించారు. దీంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి స్థానిక ఎన్నికలునిర్వహించేందుకు ప్రభుత్వం కూడా సిద్ధమైనట్లు సమాచారం.




**గ్రామాల్లో ఎన్నికల సందడి....**

ఈ నెలాఖరులోగా ఎన్నికలు వస్తాయని మంత్రులు ప్రకటించడం, గతంలో ఎన్నికలకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. పోటీ చేసే ఆశావాహులతో క్యాంప్ కార్యాలయలలో హడావుడి మొదలైంది. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం, ఇటీవల కాలంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం, పేదలకు సన్నబియ్యం ఇవ్వడం, త్వరలోనే కొత్త పెన్షన్లతో పాటు, పెన్షన్ పెంచి ఇవ్వాలని, ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న డిఏలో ఒకటి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు సమాచారం. అదేవిధంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలను పరిష్కరిస్తున్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పట్ల మరింత విశ్వాసం పెరుగుతుందని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తుంది. ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తేనే పార్టీకి ఉపయోగ ఉంటుందని భావించి ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయిం చుకున్నట్లు సమాచారం. దీంతో ఆ పార్టీ నుంచి పోటీ చేయాలని ఎక్కువ మంది పోటీ పడుతున్నట్లు సమాచారం. అదేవిధంగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి పోటీ తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా వామపక్ష పార్టీలు, బీజేపీ, ఇతర పార్టీలు కూడా ఎన్నికలకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామాల్లో, పట్టణాలలో ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ఆశావాహులు సంవత్సర కాలం నుంచి పెద్ద ఎత్తున ఖర్చులు పెడుతున్నారు. యువకులను, మహిళలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు.స్తోమతకు మించి ఆర్థిక ఖర్చులను కూడా భరిస్తున్నారు.ఎమ్మెల్యేలతో సమావేశం జరిపి జూలైలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. ఇవ్వడంతో ఎన్నికలు వస్తాయని క్యాడర్ ఉత్సాహంలో ఉన్నారు.

# ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం




సంపాదకీయం

ఇజ్రాయెల్– ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హార్మూజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం–ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి. ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హార్మూజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే పక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్‌జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్‌జీ ధర సైతం పెరుగుతుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6–7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022–25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హార్మూజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హార్మూజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హార్మూజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవు తోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటు న్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమ తి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హార్మూజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతో పాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్ఎన్‌జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హార్మూజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80 శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హార్మూజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్–ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమ దేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయ మైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980–88 వరకు జరిగిన ఇరాన్–ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు. ఆ సమయంలో వివిధ దేశాల పతాకాలపై ప్రయాణించిన దాదాపు 450కు పైగా నౌకలపై ఇరు దేశాలు దాడులు చేశాయి. తాజా యుద్ధం వల్ల ఈ జలసంధి మూసేస్తే పరిస్థితి దారుణంగా ఉండనుంది. ప్రధానంగా భారత్‌పై తీవ్ర ప్రభావం పడనుంది.

# ట్రంప్‌ను అంతమొందించే కుట్ర

### ఇరాన్‌పై నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు

**జెరూసలెం, జూన్ 16 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఇరాన్ చంపాలని చూస్తున్నదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ సంచలన వ్యాఖ్యలు చేశారు. టెహ్రాన్ టార్గెట్ ట్రంపేనని, ఆ దేశానికి ప్రథమ శత్రువు అమెరికా అధ్యక్షుడేనని చెప్పారు. అణు ఒప్పందాన్ని రద్దు చేసినందుకే ట్రంప్‌ను లేకుండా చేయాలని ఇరాన్ భావిస్తున్నదని ఆరోపించారు. 2024లో రెండుసార్లు ఆయనను అంతమొందించడానికి ఇరాన్ ప్రయత్నించిందన్నారు. ఇజ్రాయెల్–ఇరాన్ పరస్పర దాడుల నేపథ్యంలో నెతన్యాహూ మాట్లాడుతూ.. ట్రంప్‌ను చంపాలని ఇరాన్ చూస్తున్నది. ఆయనే ఇరాన్‌కు నంబర్‌వన్ శత్రువు. ట్రంప్ నిర్ణయాత్మక నాయకుడు. బలహీనమైన రీతిలో బేరసారాలు చేయడానికి ఆయన ఎప్పుడూ ఇష్టపడరు. ప్రత్యర్థికి లొంగిపోరు. గతంలో జరిగిన నకిలీ అణుఒప్పందాన్ని రద్దుచేసి.. ఖాసిమ్ సులేమానీని మట్టుబెట్టారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధం ఉండకూడదని చాలా స్పష్టంగా చెప్పారు. అంటే వారు యురేనియంను శుద్ధి చేయకూడదు. ఈ నేపథ్యంలో ట్రంప్ కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ ప్రధాన శత్రువుగా మారారు. అందుకే ఆయనను చంపాలని చూస్తున్నదని చెప్పారు. ఇజ్రాయెల్‌ను నాశనం చేయాలనే ఉద్దేశంతోనే ఇరాన్ అణు కార్యక్రమాలు చేపడుతున్నదని నెతన్యాహూ అన్నారు. తమ



దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని చాలావరకు వెనక్కి నెట్టాయని చెప్పారు. ప్రపంచ దేశాలన్నింటికీ ఇరాన్ పెనుముప్పుగా మారుతున్నదని వెల్లడించారు. అందుకే, దాడులు చేయడం తప్ప తమకు మరో అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. ముప్పును సమూలంగా తొలగించేంత వరకు తమ పోరాటం ఆగదని, ఇజ్రాయెల్ తనను తానే కాకుండా ప్రపంచాన్ని కూడా రక్షిస్తున్నదని చెప్పారు. కాగా, తమ దాడుల్లో ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ కజేమీ, ఆయన డిప్యూటీ జనరల్ హసన్ మహాకిక్ చనిపోయారని నెతన్యాహూ వెల్లడించారు. ఐఆర్‌జీసీ నిఘా విభాగానికి చెందిన మరో కీలక అధికారిని కూడా మట్టుబెట్టినట్లు తెలిపారు. ఐడీఎఫ్ వైమానిక దాడుల్లో ఇప్పటికే రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అధిపతి కూడా మరణించిన విషయం తెలిసిందే.

## కస్తూర్బా విద్యాలయాల విద్యార్థునుల...

# పౌష్టికాహారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### ఆరోగ్యమే మహా భాగ్యం

కస్తూర్బా విద్యాలయాల్లో(కేజీబీవీ) చదివే బాలికలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు కస్తూర్బా విద్యాలయాలను దేశవ్యాప్తంగా కేంద్రం నిర్వహిస్తున్నవి వీటి నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుంది. అయితే ఇటీవల కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో చదివే బాలికల ఆరోగ్యంపై ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో బాలికలు పౌష్టికాహారలోపంతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తేలింది. దీంతో ప్రభుత్వం బాలికలకు చదువుతో పాటు మంచి పోషకాహారం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు గురుకుల విద్యాలయాల్లో మాదిరిగానే కేజీబీవీల్లో కూడా మెస్ చార్జీలను పెంచి విద్యార్థుల ఆహార మెనూలో మార్పులు చేసింది. గతంలో కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో చదివే ఒక్కో విద్యార్థికి మెస్ చార్జీల కింద 1,225 రూపాయలు అందించగా, ఇప్పుడు దీన్ని 1,740రూపాయలకు పెంచారు. అంటే గతంలో కంటే 515 రూపాయలు మెస్ చార్జీలు పెంచారు. పాఠశాలలు ప్రారంభమైన గురువారం నుంచే కొత్త మెనూ అమల్లోకి తీసుకువచ్చింది. దీని ప్రకారం కేజీబీవీ బాలికలు ఈ ఏడాది నుంచి కొత్త వంటలు రుచి చూస్తున్నారు. కొత్త మెనూ ప్రకారం నెలలో రెండుసార్లు మాంసాహారం, వారంలో ఐదుసార్లు గుడ్లు, ప్రతిరోజూ నెయ్యి వడ్డిస్తారు. కొత్త ఆహార మెనూ రూపొందించిన ప్రభుత్వం దీన్ని అమలు చేసే బాధ్యతను విద్యాశాఖకు అప్పగించింది. ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ అధికారులు కొత్త మెనూ అమలు పరుస్తున్నారు. సమర్థవంతంగా అమలు చేయడానికి కొత్త వంటకాల తయారీపై సిబ్బందికి




ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అక్కడ శిక్షణ పొందిన వారితో జిల్లాలోని మిగితా వారందరికీ ప్రాంతాల వారీగా వంటకాల తయారీపై శిక్షణ ఇచ్చారు.

### మారిన మెనూ..

ఈ పథకాన్ని అమలు చేసేందుకు స్కూళ్ల ప్రారంభం నుంచే పర్యవేక్షించాలని ఉన్నతాధికారులకు ప్రభుత్వం ఆదేశించింది. మారిన మెనూ పాఠశాలల పునఃప్రారంభమైన గురువారం నుంచే అమల్లోకి వచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రతి రోజు మారే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఉదాహరణకు ఉదయం అల్పాహారం కింద సోమవారం ఉప్మా పెడితే మరుసటి రోజు ఇతర వంటకాల్లో ఏదైనా ఒకదాన్ని వడ్డిస్తారు. ఇలా రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి వివిధ రకాల రుచులతో వంటకాలు అందిస్తారు. కొత్తగా రూపొందించిన ఆహార పట్టిక విద్యాలయాల్లో నోటీసు బోర్డుపై పెట్టి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే బాలికల తల్లిదండ్రులకు కూడా దీనిపై శిక్షణ ఇచ్చారు జిల్లాల విభజన తర్వాత కొత్తగా ఏర్పాటైన మండలాల్లోనూ కేజీబీవీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సుమారు లక్షలాది కి పైగా విద్యార్థులు వివితిధ పాఠశాలల్లో చదువుతున్నారు. ప్రస్తుతం కొత్త విద్యార్థుల ప్రవేశాలు కొనసాగుతున్నందున ప్రవేశాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. కస్తూర్బా విద్యాలయాల్లో ప్రతి ఏటా ప్రవేశాల సంఖ్య పెరుగుతూ వస్తుంది.

### మెనూ ఇలా....

**ఉదయం:** ఉప్మా, జీరా రైస్, పులిహోరా, టమాట కిచిడీ, రాగి జావ, సాంబారు. బూస్టు, పూరి, బోండా, వడ, చపాతి, అరటి పండు

**మధ్యాహ్నం:** టమాట పప్పుతో అన్నం, నెయ్యి, రసం, పెరుగు, ఉడకబెట్టిన గుడ్డు, చికెన్

**సాయంత్రం:** పకోడి, ఉడకబెట్టిన శనగలు, ఎగ్‌బజ్జీ, బెల్లంపట్టీలు, అల్లం చాయ్, మిల్లెట్ బిస్కెట్లు

**రాత్రివేళ:** వివిధ రకాల కూరలతో అన్నం, మజ్జిగ, సాంబారు

రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా పాఠశాలల్లో కొత్త మెనూ అమలు చేయడం వరకు బాగానే ఉన్నా ఆయా పాఠశాలల్లో వంట చేస్తున్న వారికి వేతనాల పెంపుపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదని వంట కార్మికులు వాపోతున్నారు. ఒక్కో పాఠశాలలో సుమారు నాలుగు, నుంచి ఐదుగురు వంట మనుషులు పని చేస్తున్నారు. వారికి ఒక్కొక్కరికి నెలకు రూ.9,500లు చెల్లిస్తున్నారు. ఈ వేతనం తమ కుటుంబ పోషణకు ఏ మాత్రం సరిపోవడం లేదని వాపోతున్నారు. దీనికితోడు కేజీబీవీల్లో కొత్త మెనూ అమలుతో తమకు మరింత భారం పెరిగిందని వాపోతున్నారు. ఇప్పటికే ఉదయం నుంచి రాత్రి వరకు పాఠశాలల్లో పని చేస్తున్నామని కొత్తగా అమల్లోకి తెచ్చిన మెనూతో మరింత భారంగా మారనుందని వంట మనుషులు వాపోతున్నారు. పనికి తగ్గ వేతనం కింద తమకు నెలకు 20 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా విద్యాలయాల్లో కొత్త మెనూ అమలుకు చర్యలు తీసుకుంది. బాలికలకు పౌష్టికాహారం అందించేందుకు రూపొందించిన మెనూ అన్ని పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు విద్యార్థుల చదువుతో పాటు మెరుగైన భోజనం అందించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పాఠశాలలు పునఃప్రారంభమైన గురువారం నుంచే కొత్త మెనూ అమలు చేస్తున్నారు ఏ ఒక్కరూ పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యంగా ఉండేందుకు చదువులో ముందు ఉండేందుకు ప్రభుత్వం కే జి బి వి ల బలో పేతముకు కృషి చేస్తుంది

– కామిడి సతీష్‌రెడ్డి, భూపాల్‌పల్లి జిల్లా, 9848445134

## విడిపోయే అవకాశం ఉన్నప్పుడు..

# హత్యలు ఎందుకు?



మేఘాలయ 'హనీమూన్ మర్డర్' కేసు ఇటీవల సంచలనం సృష్టించింది. ఇండోర్‌కు చెందిన సోనమ్, రఘువంశీల వివాహం జరగ్గా.. ఆ పెండ్లి ఇష్టం లేకపోవడంతో ప్రియుడితో కలిసి సోనమ్ భర్తను హత్య చేసేందుకు సుపారీ ఇచ్చినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మీరట్‌లో సౌరభ్ రాజ్‌పుత్ అనే వ్యక్తిని అతని భార్య ముస్కాన్ రాస్తోగి, ఆమె ప్రియుడు సహిల్ శుక్లా హత్య చేసి, శవాన్ని సిమెంట్ డ్రమ్‌లో దాచారు. కర్ణాటకలో ఒక మాజీ డీజీపీని ఆమె భార్య కత్తితో పొడిచి హత్య చేసింది. యూపీ, ఢిల్లీ, బిహార్ ఇలా చాలా రాష్ట్రాల్లోనూ ఇలాంటి ఘటనలు తరచూ వినిపిస్తూనే ఉన్నాయి. భార్యలను హత్య చేస్తున్న ఘటనలు దేశంలో నిత్యకృత్యంగానే మారుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో జీవితభాగస్వాముల మధ్య హత్యలు తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. అయితే ఇందులో 95శాతానికి పైగా కేసుల్లో ఎవరికీ క్రిమినల్ రికార్డులు లేవు. 'పెళ్లి–విడాకులు' అనే రెండు అంశాలపై సామాజికంగా వస్తున్న ఒత్తిళ్లు సామాన్య పౌరులను సైతం నేరస్తులుగా మారుస్తున్నాయి. చిన్న సొల్యూషన్‌తో పరిష్కారమయ్యే సమస్యలు కూడా హత్యల వరకు దారితీస్తున్నాయి.

**ఆందోళనకరంగా జీవితభాగస్వాముల హత్యలు**

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా ప్రకారం.. 2022లో భారతదేశంలో మొత్తం 28,522 హత్య కేసులు నమోదయ్యాయి, ఇందులో దాదాపు పది శాతానికి పైగా అంటే 2,821 కేసులు జీవిత భాగస్వామి లేదా భాగస్వామి ప్రోత్సాహంతోనే జరిగినట్లు రికార్డులు చెబుతున్నాయి. 2022లో భార్యలు భర్తలను హత్య చేసిన, చేయించిన కేసులు 220కి పైగా నమోదయ్యాయి. అంటే ప్రతి 32 గంటలకు ఒక భర్త హత్యకు గురయ్యాడు. అదే సమయంలో భర్తలు భార్యలను హత్య చేసిన, చేయించిన కేసులు 270కి పైగా నమోదయ్యాయి. ఇందులో అదనపు కట్నం, వివాహేతర సంబంధాలు, ఇలా చాలా అంశాలు ఉన్నాయి. 2023, 2024 సంవత్సరాలకు సంబంధించిన డేటాను ఇప్పటికీ ఎన్సీఆర్బీ విడుదల చేయలేదు. అయితే 2023, 2024లో కూడా జీవితభాగస్వాముల హత్యలకు సంబంధించి కేసులు వేల సంఖ్యలోనే నమోదై ఉంటాయని ఒక అంచనా.

**ఇష్టం లేకున్నా వివాహబంధంలోకి..**

భారతదేశంలో 85 నుంచి 90శాతం ఆరెంజ్డ్ మ్యారేజెస్ జరుగుతున్నాయి. అందులో అబ్బాయి, అమ్మాయిల సమ్మతి తీసుకోకుండానే ఒత్తిడితో చేసిన వివాహాలే అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నది. భారత సమాజంలో వివాహ బంధం అనేది ఇద్దరు వ్యక్తుల మధ్య కంటే.. కుటుంబాల మధ్య ఒప్పందంగా భావిస్తారు. కులం, మతం, ఆర్థికస్థితి, సామాజికస్థాయిని బట్టి జీవిత భాగస్వాములను ఎంపిక చేస్తారు. అయితే ఎక్కువ శాతం పెళ్లిళ్లలో జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే స్వేచ్ఛ సంబంధిత వ్యక్తికి ఇవ్వరు. ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా కుటుంబంపై ఆధారపడి ఉండడంతో వారికి నిర్ణయం తీసుకునే ఫ్రీడమ్ తక్కువగా ఉంటున్నది. చాలా మంది తమ అభిప్రాయాన్ని చెప్పలేక.. కుటుంబ సభ్యుల ఒత్తిడికి లొంగి పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. ఆ తర్వాత అందులో ఇమడలేక నిరాశ, ఒత్తిడి, ఒంటరితనానికి గురవుతున్నారు. తమ జీవితంపై నియంత్రణ కోల్పోయి ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతున్నారు. ముఖ్యంగా మహిళలు గృహ హింసకు గురవుతున్న సందర్భాలు అనేకం. విడాకులు తీసుకోవడం కష్టతరం కావడం, సమాజం ఏముంటుందోననే భావించి.. ఆ వివాహ బంధం నుంచి బయటపడలేక ఆందోళనకు గురవుతున్నారు. ఆ వివాహబంధం నుంచి ఎలాగైనా బయటపడాలనే ఆతృతతో కొన్ని సార్లు కఠిన నిర్ణయాలు తీసుకొని నేరస్తులుగా మిగిలిపోతున్నారు.

**విడాకుల ప్రక్రియలో సంక్లిష్టతలు**

భారతదేశంలో విడాకుల ప్రక్రియలో అనేక సంక్లిష్టతలు ఉన్నాయి. పెండ్లి లాగే విడాకులు కూడా ఒక సుదీర్ఘమైన, సంక్లిష్టమైన, ఖర్చుతో కూడుకున్న ప్రక్రియగా మారింది. ఇది విడిపోవాలనుకునే వారికి తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నది. అంతేకాకుండా విడాకులు తీసుకున్న మహిళలను సమాజం ఇప్పటికీ చిన్నచూపు చూస్తున్నది. విడాకుల తర్వాత మహిళలు ఒంటరితం, ఆర్థిక అస్థిరతను ఎదుర్కొంటున్నారు. మహిళలు విడాకులు ఇచ్చిన పురుషులను సైతం చాలా మంది చిన్న చూపు చూస్తున్నారు. అంతేకాకుండా భరణం చెల్లించాల్సి వస్తుందనే కారణంతో భార్యలను పురుషులు హత్యలు చేస్తున్నారని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. 2022 డేటా ప్రకారం భారతదేశంలో విడాకుల రేటు ప్రతి వెయ్యి మందికి 0.01 (వెయ్యి మందికి ఒకరు) మాత్రమే. 2020లో ఇది 0.022 ఉండగా, 2021లో 0.077 మాత్రమే ఉన్నది. అయితే, ఇటీవలి సంవత్సరాల్లో, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో విడాకుల రేటు మెల్లమెల్లగా పెరుగుతున్నది. అయితే ఇతర దేశాలతో పోల్చుకుంటే ఈ శాతం చాలా తక్కువ. అయితే ఒక నివేదిక ప్రకారం 2023 వరకు దేశంలో సుమారు ఏడు లక్షలకు పైగా విడాకుల కేసులు వివిధ కోర్టుల్లో పెండింగులో ఉన్నాయి. విడాకుల ప్రక్రియ సుదీర్ఘమైనది, ఖర్చుతో కూడుకున్నది కావడంతో.. ఈ జాప్యం వివాదాలను తీవ్రతరం చేసి హత్యల వరకు తీసుకెళున్నదనే అభిప్రాయం సైతం వ్యక్తమవుతున్నది.

**ఇలా చేస్తేనే మంచిది..**

దేశంలో జీవిత భాగస్వాముల హత్యలు తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. వీటి నివారణకు కేంద్రంతోపాటు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సిన అవసరమున్నది. సమాజంలో మార్పు వస్తేనే ఈ హత్యల నివారణ సాధ్యమవుతుంది. ఒత్తిడితో కూడిన వివాహాలు భారతదే శంలో చట్టవిరుద్ధం. అయినా ఇది దేశంలో అమలు కావడం లేదు. ఇద్దరి సమ్మతి ఉంటేనే పెళ్లి చేయాలి. అబ్బాయి, అమ్మాయిల నిర్ణయాలను వారి కుటుంబ సభ్యులు గౌరవించాలి. తమ అభిప్రాయాలను చెప్పుకునే స్వేచ్ఛ వారికి ఇవ్వాలి. వైవాహిక సంఘర్షణలు, ఒత్తిడి, లేదా హింసాత్మక ధోరణులను నివారించడానికి జంటలకు మానసిక ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలి. వివాహ బంధం నుంచి బయటకు వెళ్లిపోయినా.. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా పథకాలను అమలు చేయాలి. పెళ్లి చేయడానికి అయ్యే ఖర్చును భారీగా తగ్గించాలి. రిజిస్టర్డ్ మ్యారేజెస్‌ను ప్రోత్సహించాలి. అంతేకాకుండా వివాహ బంధంలో ఇమడలేమని భావిస్తే.. ఆ బంధం నుంచి బయటపడేలా విడాకుల ప్రక్రియను సైతం సులభతరం చేయాలి. ముఖ్యంగా మహిళల కోసం, లీగల్ ఎయిడ్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలి. ఉచిత లేదా తక్కువ ఖర్చుతో కూడిన న్యాయ సహాయం అందించాలి. విడాకులను ఒక వైఫల్యంగా చూడడంకంటే.. వ్యక్తి స్వాతంత్ర్యం, ఆరోగ్యకర జీవితానికి అవసరమైన ఎంపికగా సమాజంలో ప్రచారం చేయాలి.




–ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464

# మానవతావాది చిలకమర్తి లక్ష్మీనరసింహం

**జూన్ 17 : సంఘ సంస్కర్త చిలకమర్తి వర్ధంతి**

సాధారణంగా పుస్తకాలలో చదవడం కన్నా, దృశ్య శ్రవణ రూపంలో చూపిస్తే, వినిపిస్తే, అవలీలగా అందరికీ చేరి, ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఈ విషయాన్ని ఎప్పుడో గ్రహించిన పూర్వీకులు ప్రయోగాత్మకంగా చేసి సఫలీకృతులైనారు. నాటి నాటకాలు, వీధి భాగోతాలు, హరికథలు, బుర్రకథలు, ముఖ్యంగా మన పౌరాణికాలు, ప్రబంధాలు సామాన్య ప్రజలకు అతి సులువుగా అర్థమయ్యేటట్లు చేశారు. అలాంటి ప్రజానాడి తెలిసి తదనుగుణంగా సామెతలు, నుడికారాలు, లోకోక్తులను, జాతీ యాలను తన నాటక రచనలలో చొప్పించి, ఆయా పాత్రల ద్వారా సగటు ప్రేక్షకునికి ఎంతో అనుభూతిని అందచేసిన మహా రచయిత, మానవతావాది, దాదాపు పాతిక వరకు నాటకాలను సృష్టించిన సంఘ సంస్కర్త, జాతీయ, అంతర్జాతీయ సాహితీ పండితుల మన్ననలను పొందిన మహనీయుడు చిలకమర్తి. చిలకమర్తి లక్ష్మీనరసింహం (సెప్టెంబరు 26, 1867 – జూన్ 17, 1946) కవి, రచయిత, నాటక కర్త, పాత్రికేయుడు, సంఘ సంస్కరణ వాది, విద్యావేత్త. 19వ శతాబ్దం చివర, 20వ శతాబ్దం ఆరంభ కాలంలో తెలుగు సాహిత్యం అభివృద్ధికి, తెలుగు నాట ఆధునిక భావాల వికాసానికి పట్టుకొమ్మలైన వారిలో చిలకమర్తి ఒకరు. మహాకవి, కళాప్రపూర్ణ ఆయన బిరుదులు. ఇరవై రెండేళ్ళ వయస్సప్పుడు ఆయన రచించిన "గయోపాఖ్యానం" అనే నాటకం "ప్రతులు లక్ష"కి పైబడి అమ్ముడు పోవటమనేది తెలుగు సాహిత్య చరిత్రలో అరుదైన విషయం. లక్ష్మీ నరసింహం 1867 సెప్టెంబర్ 26న పశ్చిమ గోదావరి జిల్లా, పెరవలి మండలము లోని ఖండవల్లి గ్రామములో ఒక బ్రాహ్మణ కుటుంబములో వెంకయ్య, రత్నమ్మ దంపతులకు జన్మించారు. ఆయన ప్రాథమిక విద్య వీరవాసరం, నరసాపురం పట్టణాలలో సాగింది. 1889లో రాజమండ్రి హైస్కూలులో పట్టం చేత పట్టుకొన్నారు. 1889లో రాజమండ్రి ఆర్య పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా చేరారు. తరువాత ఇన్నీసు పేట స్కూలులోనూ, మునిసిపల్ హైస్కూలు లోనూ విద్యాబోధన సాగించారు. తరువాత ఒక సంవత్సరం "సరస్వతి పత్రిక" సంపాదకునిగా పని చేశారు. ఆపై ఉద్యోగం విరమించి 1899లో హిందూ లోయర్ సెకండరీ స్కూల్ స్థా పించి 9 సంవత్సరాలు నడిపారు. తరువాత ఆ పాఠశాల వీరేశలింగం ఉన్నత పాఠశాలగా మార్చబడింది. పాఠశాలలో ఉన్నపుడే పద్యాలు వ్రాయడం ప్రారంభించి న లక్ష్మీ నరసింహం ఎన్నో రచన లు చేశారు. "కీచక వధ" ఆయన మొదటి నాట కం. తరువాత ద్రౌపదీ పరిణయం, గయోపాఖ్యా నం, శ్రీరామ జననం, సీతా కళ్యా ణం, పారిజాతాపహరణం వంటి నాటికలు రచించారు. గయోపా ఖ్యానం నాటకంలో "టంగుటూరి ప్రకాశం పంతులు అర్జునుడి వేషం" వేసేవారు. ఆయన వ్రాసిన నవలలలో రామచంద్ర విజయం, హేమలత, అహల్యాబాయి, సుధా శరచ్చంద్రము ముఖ్యమైన వి.సరస్వతి పత్రిక సంపాదకునిగా ఉన్నపుడు సౌందర్య తిలక, పార్వతీ పరిణయం వ్రాశారు. ఇంకా అనేక రచనలు చేశాడు. అటు తెనుగు సాహిత్య, నాటక రంగాలకు, ఇటు సంఘ సంస్కరణోద్యమానికి మహోన్నత సేవలను అందించిన అపూర్వ వ్యక్తి కళా ప్రపూర్ణ చిలకమర్తి లక్ష్మీ నరసింహం. వీరు రచించిన "గయోపాఖ్యానం" నాటక పద్యాలు, "వందేళ్ళ" నుండి తెలుగు వారి నోట వినిపిస్తూ ఉన్నాయి. నాటక సమాజం ఉన్న ప్రతీ ఊరులోనూ ఈ నాటకాన్ని ప్రదర్శించారు. 1943 నాటికి లక్ష ప్రతులు (కాపీలు) అమ్ముడు పోయినాయి అంటే అది ఎంత గొప్ప



రచనో చెప్పకనే తెలుస్తోంది. 1908లో ఒక ప్రెస్ స్థాపించారు. 1916లో మనోరమ, పత్రిక అనే పత్రిక స్థాపించారు. దీని ద్వారా గణపతి, రాజరత్నము, రఘుకుల చరిత్ర (కాళిదాసు రచన రఘు వంశానికి అనువాదం), సిద్ధార్థ చరిత్ర వంటివి ప్రచురించారు. 21 అధ్యాయాల్లో రాసిన స్వీయ చరిత్రములో, ఆయన జీవితకృషి మొత్తం వివరించబడింది. బాల్యం, నర్సాపురంలో చదువు, రాజమండ్రిలో విద్యాభ్యాసం, ఉద్యోగం. గ్రంథరచన, నాటక సమాజం, వివాహం, మండల సభల్లో పాల్గొనడం, రామమోహన పాఠశాల ఏర్పాటు, నిర్వహణ, ఉన్నత పాఠశాల ప్రారంభం, కుటుంబ సమస్యలు, కష్టాలు, టంగుటూరి ప్రకాశం ఇంగ్లండ్ యాత్ర, హితకారిణి సమాజ స్థాపన, అచ్చు యంత్రాన్ని నెలకొల్పడం, భారత జాతీయ కాంగ్రెస్ సభకు హాజరవడం, పత్రికా సంపాదకత్వం, నిర్వహణ–యివన్నీ సవివరంగా రాశారు. చిలకమర్తి ఏకసంధాగ్రాహి మాత్రమే కాదు, అద్భుతమైన జ్ఞాపకశక్తి కలిగి, స్వీయ చరిత్రలో, తన జీవిత కాలంలో జరిగిన ఘటనలను, సూక్ష్మాంశాలతో సహా చిత్రించారు. చారిత్రక ఘటనలను సమతూకం తోనూ, వ్యక్తుల గూర్చి రాస్తున్నప్పుడు రాగద్వేషాల కతీతంగా, స్పష్టంగా, క్లుప్తంగా రాశాడు. నిత్యనైమిత్తకాల గూర్చి రాస్తున్నా, వాటినొక అంతర్ దృష్టితో పరికించారు. లక్ష్మీ నరసింహం మొదటితరం సంఘ సంస్కర్త. 1909లో సామాజికంగా వెనుక బడిన వర్గాల కోసం ఒక పాఠశాల (రామమోహన పాఠశాల) స్థాపించారు. నిమ్న జాతుల వారి గురించి ప్రత్యే కంగా ఒక పాఠశాలను స్థాపించిన ఘనత ఆంధ్ర దేశంలో చిలకమర్తి వారికి దక్కుతుంది. ఎందు కంటే అంతకు మునుపు ప్రభుత్వంచే నడుప బడుతున్న ఒకటి రెండు పాఠశాలలు తప్ప దళితుల కోసం ప్రత్యేకమైన పాఠశాలలను ఎవరూ స్థాపించ లేదు. కేవలం తన పుస్తకాల నుండి వచ్చిన రాబడితోనే, తన స్వంత ధనంతో ఆ రామమోహన పాఠశాలను 13 సంవత్సరాలు నడిపి హైయ్యర్ ఎలిమెంటరీ స్కూల్‌గా చేసారు. బ్రహ్మసమాజం, హితకారిణీ సమాజం వంటి సంస్కరణ దృక్పథం గల సంఘాల కార్య కలాపాలలో పాలు పంచుకొన్నారు. దేశమాత అనే వారపత్రిక ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరే కంగా వ్యాసాలు వ్రాశారు. గాంధీజీ భారత రాజకీయ పటంలోకి రాకమునుపే హరిజన బాలులకు చదువు చెప్పేందుకు "రాజారామోహన రాయి పాఠశాలను "నడిపించి తనలో నిక్షిప్తమై ఉన్న సంస్కరణాభిమానాన్ని చాటిచెప్పారు. ఇన్ని సుగుణాల సమాహారం మన చిలకమర్తి లక్ష్మీ నరసింహం. తనకు మార్గదర్శకుడైన వీరేశలింగం పంతులు గారితో కలసి, రాజమహేంద్రవరంలో హితకారిణీ సంస్థ నడిపించారు. కనుచూపు కోల్పోయినా, పరిస్థితులకు ఎదురొడ్డి నిలచి, పోరాడి, జీవితాంతం తెలుగు సాహిత్య నాటక రంగాలకు, సాంఘిక సంస్కరణలకు తన జీవిత కాలం ధార పోశారు. ఓ సుప్రసిద్ధ నాటకకర్తగా, హాస్య రచయితగా, పద్య, గద్య రత్నాకరుడిగా, నవలా రచయితగా తన రచనలతో సామాజిక ప్రయోజనాన్ని ఆశించి సాధించారు. "గురజాడ వారి కన్యాశుల్కం, వేదం వారి ప్రతాప రుద్రీయం, శ్రీపాద గారి బొబ్బిలి యుద్ధం, చిలకమర్తి వారి గయోపాఖ్యానం" తెలుగు నాటక మణిరత్నాలు. అనేక తెలుగు పద్య, గద్య రచనలు కావించారు చిలకమర్తి. వీటిలో అత్యధికాధరణలు పొందినవి 'గయోపాఖ్యానం', 'గణపతి'. 1943లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనను కళాప్రపూర్ణ పురస్కారంతో సత్కరించింది. 1946, జూన్ 17న లక్ష్మీనరసింహం మరణించారు.

– రామకిష్టయ్య సంగనభట్ల, 9440595494

HINDUJA HOUSING FINANCE

# హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015, తమిళనాడు, ఇండియా. www.hindujahousingfinance.com.

**అనుబంధం-4 స్వాధీనత నోటీస్ (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి [illegible] 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని రూల్ 8 తో పాటు సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు [illegible] దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8) నిబంధనలకు రుణగ్రహీత దృష్టి తీసుకెళ్లడమైనది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు [illegible] ఆస్తితో ఎలాంటి లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీ & ఛార్జీలకు లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం | స్వాధీనత తేదీ |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ పి.కుమార్ తండ్రి పి.పోల్ రాజ్ ..రుణగ్రహీత, 2.శ్రీమతి. ఎస్.ప్రేమ భర్త పి.కుమార్ .....సహ రుణగ్రహీత, నివాసం: ఇం.నెం. 4-51, ఎంఎస్ పల్లి, వెదిని: మూర్తినాయనపల్లె, చిత్తూరు జిల్లా - 517419. LAN - AP/NLR/TPTI/A000000170 | 07-02-2025 & రూ.8,08,343/- (రూపాయలు ఎనిమిది లక్షల ఎనిమిది వేల మూడు వందల నలభై మూడు మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - ఆం.ప్ర., చిత్తూరు [illegible] | | |
| 2 | 1. శ్రీ డి. సుందర్ తండ్రి దశరథ ఆచారి ........రుణగ్రహీత, 2. శ్రీమతి. ఎస్. దుర్గా భర్త డి. సుధాకర్ ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇం.నెం. 1-171, మాపాక్షి, చిత్తూరు - 517002. LAN - AP/CTR/CHTR/A000000040 | 26-02-2025 & రూ.15,05,822/- (రూపాయలు పదిహేను లక్షల ఐదు వేల ఎనిమిది వందల ఇరవై రెండు మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - చిత్తూరు జిల్లా, చిత్తూరు [illegible] | | |
| 3 | 1. శ్రీమతి గౌతమి పుల్లూరు, ....రుణగ్రహీత, 2. శ్రీ లక్ష్మీపతి ఎల్ ....సహ రుణగ్రహీత, నివాసం: 5-92 సంక్రాంతిపల్లి, బంగారుపాలెం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 517416. LAN - AP/NLR/TPTI/A000000071 | 07-01-2025 & రూ. 6,25,243/- (రూపాయలు ఆరు లక్షల ఇరవై ఐదు వేల రెండు వందల నలభై మూడు మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం [illegible] | | |
| 4 | 1. శ్రీ కె. నరేష్ తండ్రి కె.గుణశేఖర్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఎన్.ప్రవీణ భర్త కె.నరేష్....సహ-రుణగ్రహీత, నివాసం: ఇం.నెం:5-47, కాణిపాకం (వి), చిత్తూరు జిల్లా, పిన్-517131. LAN - AP/NLR/TPTI/A000000168 | 27-11-2024 & రూ.6,66,545/- (రూపాయలు ఆరు లక్షల అరవై ఆరు వేల ఐదు వందల నలభై ఐదు మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - చిత్తూరు జిల్లా [illegible] | | |
| 5 | 1. శ్రీ ఎస్.సతీష్, .....రుణగ్రహీత, 2. శ్రీమతి దివ్య పాల్యం .....సహ-రుణగ్రహీత, నివాసం: 6-219 బొమ్మై పల్లె, నలగంపల్లి, బంగారుపాళ్యం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. LAN - AP-CTR-CHTR-A000000001 | 07-01-2025 & రూ.5,93,947/- (రూపాయలు ఐదు లక్షల తొంభై మూడు వేల తొమ్మిది వందల నలభై ఏడు మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) యొక్క వివరణ - [illegible] | | |
| 6 | 1. శ్రీమతి పి.అమ్ములు, ....రుణగ్రహీత, 2. శ్రీ. పి.మని శేఖర్ తండ్రి పి.మని రెడ్డి, ...సహ-రుణగ్రహీత, 3. శ్రీ. పి.లక్ష్మి పతి తండ్రి పి.మని రెడ్డి ...సహ-రుణగ్రహీత 2, నివాసం: ఇం.నెం. 31-119, నేతం, పుత్తూరు, చిత్తూరు జిల్లా, పిన్ కోడ్: 517583, నివాసం: ఇం.నెం. 31-119, నేతం, పుత్తూరు, చిత్తూరు జిల్లా, పిన్ కోడ్: 517583, LAN - AP/NLR/TPTI/A000000071 | 15-11-2024 & రూ.8,79,119/- (రూపాయలు ఎనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల నూట పంతొమ్మిది మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - తిరుపతి జిల్లా, పుత్తూరు [illegible] | | |
| 7 | 1. శ్రీ. హేమంత్ కుమార్ తండ్రి పి.సత్య నారాయణ ....రుణగ్రహీత, 2. శ్రీమతి టి.రమ్య భర్త పి.హేమంత్ కుమార్ .. సహ-రుణగ్రహీత, 3. శ్రీ పి.సత్య నారాయణ తండ్రి పి.రమణయ్య .. సహ రుణగ్రహీత 2, అందరి నివాసం: 2-683, కొండమిట్ట, శ్రీకాళహస్తి, చిత్తూరు జిల్లా- 517644. LAN NO: AP/NLR/TPTI/A000000071 | 27-11-2024 & రూ.12,20,000/- (రూపాయలు పన్నెండు లక్షల ఇరవై వేల మాత్రమే) | 10.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ. (స్థిర ఆస్తి) - తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి [illegible] | | |
| 8 | 1. శ్రీమతి మహాలక్ష్మి పి, భర్త భాస్కర్, ....రుణగ్రహీత, 2. శ్రీ భాస్కర్ తండ్రి గణేష్, ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నంబర్: 8-305, ఎంపిపో కాలనీ, మారిరెడ్డిపల్లె గ్రామం, యాదమరి మండలం, చిత్తూరు జిల్లా, పిన్ - 517422. LAN NO: AP/CTR/CHTR/A000000103 | 26-02-2025 & రూ.4,93,370/- (రూపాయలు నాలుగు లక్షల తొంభై మూడు వేల మూడు వందల డెబ్బై మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ. (స్థిర ఆస్తి) - [illegible] | | |
| 9 | 1. శ్రీ రామమూర్తి ఎం. ..రుణగ్రహీత, 2. శ్రీమతి పల్లవి ఎం. ....సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: 15-30, ఒడ్డుపల్లి, విటిసి ఎస్‌ఆర్ పురం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 517167. LAN-AP-NLR-TPTI-A000000185 | 07-01-2025 & రూ.7,31,855/- (రూపాయలు ఏడు లక్షల ముప్పై ఒక వేల ఎనిమిది వందల యాభై ఐదు మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - [illegible] | | |
| 10 | 1. శ్రీమతి కె. రెడ్డెమ్మ ...రుణగ్రహీత, 2. శ్రీ కె. ఢిల్లీ బాబు, నివాసం: 19-287/1, రెడ్డిస్ కాలనీ, మిట్టూరు, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 517001. ...సహ-రుణగ్రహీత. LAN NO: AP-CTR-CHTR-A000000072 | 13-01-2025 & రూ.8,28,928/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - చిత్తూరు జిల్లా [illegible] | | |
| 11 | 1. శ్రీమతి ఎస్ ఎస్ అఖిల తండ్రి ఎస్.ఎ.శ్రీనివాసన్, ...రుణగ్రహీత, నివాసం: ఇం.నెం. 1-164ఎ, పాత బజార్ గుడి వీధి, నగరి, చిత్తూరు జిల్లా -517590., 2. శ్రీ ఎస్.అజయ్ కుమార్ తండ్రి ఎస్.సురేష్ బాబు ...సహ-రుణగ్రహీత, నివాసం: గుండ్రాజు ఇండ్లు, కార్వేటి నగర్ చిత్తూరు జిల్లా - 517582. LAN NO: AP/NLR/TPTI/A000000110 | 07-02-2025 & రూ.7,35,913/- (రూపాయలు ఏడు లక్షల ముప్పై ఐదు వేల తొమ్మిది వందల పదమూడు మాత్రమే) | 10.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - [illegible] | | |
| 12 | 1. శ్రీ ఎస్.చరణ్ రాజ్ తండ్రి ఎస్.మునస్వామి, ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఎస్.మునస్వామి భర్త ఎస్.మునిరత్నం ... సహ-రుణగ్రహీత, నివాసం: చిన్నసింగమల, తొట్టంబేడు తిరుపతి జిల్లా, పిన్- 517642. LAN - AP/NLR/TPTI/A000000152 | 27-11-2024 & రూ.8,17,708/- (రూపాయలు ఎనిమిది లక్షల పదిహేడు వేల ఏడు వందల ఎనిమిది మాత్రమే) | 10.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ. (స్థిర ఆస్తి) - తిరుపతి జిల్లా [illegible] | | |
| 13 | 1. శ్రీ. ఎస్. లక్ష్మీపతి తండ్రి బాలయ్య నాయుడు, ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఎస్.దుర్గ, భర్త లక్ష్మీపతి, .....సహ-రుణగ్రహీత, నివాసం: ఇం.నెం. 2-34, దేవలంపల్లె గ్రామం, బంగారుపాళ్యం మండలం బోడబండ, చిత్తూరు జిల్లా, పిన్-517416.. LAN - AP/NLR/TPTI/A000000077 | 26-02-2025 & రూ.6,55,062/- (రూపాయలు ఆరు లక్షల యాభై ఐదు వేల అరవై రెండు మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - ఎస్‌ఆర్‌ఓ [illegible] | | |
| 14 | 1. శ్రీ వెంకటయ్య వెంకటగిరి, తండ్రి వెంకటయ్య .....రుణగ్రహీత, 2. శ్రీమతి. వాణి వెంకటగిరి, భర్త వెంకటయ్య .....సహ-రుణగ్రహీత, నివాసం: ఇం.నెం. 2-7, ఎస్‌ఆర్ కాలనీ, కోవనూరు (గ్రామం & పోస్ట్), [illegible] దగ్గర, కెవిబి పురం మండలం, చిత్తూరు జిల్లా, పిన్-517643. LAN - AP/NLR/TPTI/A000000085 | 26-02-2025 & రూ.5,77,859/- (రూపాయలు ఐదు లక్షల డెబ్బై ఏడు వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది మాత్రమే) | 10.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - ఎస్‌ఆర్‌ఓ తొట్టంబేడు పరిధిలోని భారతదేశం- 517643, ఆంధ్ర ప్రదేశ్, తిరుపతి జిల్లా, కెవిబి పురం మండలం, అస్సెస్‌మెంట్ నెం. 102, కొవనూరు వద్ద ఉన్న సర్వే నెం. 65/1లోని 130.55 చ.గ.ల విస్తీర్ణము గల డోర్ నెం. 2-7 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వీధి, దక్షిణం: కె.గంగయ్య ఇల్లు, తూర్పు: కె.ధనమ్మ ఇల్లు, పశ్చిమం: వి.తుమ్మలమ్మ ఇల్లు. | | |
| 15 | 1. శ్రీ కె.వెంకట శివ సాయి రంజిత్ కుమార్ తండ్రి కె.రామ లింగయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి పాముల కామాక్షి భర్త కె.వెంకట శివ సాయి రంజిత్ కుమార్ .సహ-రుణగ్రహీత, నివాసం: ఇం.నెం. 26-16-342, ఫ్లాట్ నెం.202, శ్రీ పార్క్ వ్యూ, గోమతి నగర్, నెల్లూరు పిన్-524004. LAN - AP/NLR/NLOR/A000000447 AND CO/CPC/CPOF/A000002397 | 27-11-2024 & రూ.29,00,700/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షలు ఏడు వందలు మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు నగరం, నెల్లూరు బిట్-1 ప్రాంతం, పట్టా నెం:37, సర్వే నెం. 674/2, ఎ. 1.96 సెంట్లు, సర్వే నెం. 674/3, ఎ.2.20 సెంట్లు, సర్వే నెం. 675/2, ఎ. 0.18 సెంట్లు, మొత్తం 4.34 సెంట్లు, దానిలో ఎ. 1.00 సెంట్ల విస్తీర్ణం. భూమిని లేఅవుట్ ప్లాన్ హౌస్ ప్లాట్లుగా విభజించారు, కొండాయపాలెం, డోర్ నెం: 26-1-1920 సమీపంలో, దానిలో ఫ్లాట్ నెం: 2 ఉత్తర వైపు 43.33 అంకనామాలు, ఫ్లాట్ నెం: 4 43.33 అంకనామాలు, మొత్తం 172.24 అంకనామాలు, దానిలో ఉత్తరం వైపు 76.9 అంకనామాలు లేదా 514.450 చదరపు మీటర్ల విస్తీర్ణం, స్థలం సరిహద్దులు:- (కొండాయపాలెం ప్రాంతం, డోర్ నెం: 26-1-1920, అసెస్‌మెంట్ నెం: 1031092245, డోర్ నెం: 26-16-342) తూర్పు: 30-0 వెడల్పు లేఅవుట్ రోడ్డు, దిశలో కొలతలు ఉత్తరం: ఎల్‌పి నం:76/88 లేఅవుట్ ప్లాన్ సైట్, దిశలో కొలతలు-78'-0", దక్షిణం: కామినేని సుబ్బారావు సైట్, దిశలో కొలతలు-78'-0". ఈ సరిహద్దుల్లో 76.91 అంకనామాలు లేదా 514.450 చదరపు మీటర్ల స్థలం, దీనిలో 61.33 చదరపు గజాల అవిభక్త విస్తీర్ణంలో అన్ని అనుభోగ హక్కులతో కూడిన సైట్ ఉంది. బి-షెడ్యూల్ - పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ ఆస్తిలో, ఫ్లాట్ నెం: 202 మొదటి అంతస్తులో సాధారణ యుటిలిటీ ప్రాంతాలను కలిగి ఉంది, 1455 చ.అ.ల విస్తీర్ణంలో, శ్రీ పార్క్ వ్యూ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో సరిహద్దులు:- తూర్పు: ఖాళీ ప్రదేశం, పశ్చిమం: కొంత విస్తీర్ణంలో మెట్ల కేసు, కొంత విస్తీర్ణంలో సాధారణ కారిడార్, ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం. ఈ సరిహద్దుల్లో 1455 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి స్లాబ్ ఫ్లాట్ ఉంది. ఈ ఇంటికి స్థిర తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ స్థలంతో సహా కరెంట్ సర్వీస్, కరెంట్ ఫిట్టింగ్‌లు మరియు కామన్ సౌకర్యాలు మరియు సౌకర్యాలతో సహా అన్ని సౌలభ్య హక్కులతో. | | |
| 16 | 1. శ్రీమతి చింతల శ్యామల, భర్త శివకుమార్, .....రుణగ్రహీత, 2. శ్రీ చింతల శివకుమార్, తండ్రి రఘు రామయ్య, నివాసం: కట్టువపల్లి (గ్రా), మనుబోలు మండలం, గూడూరు (మం), నెల్లూరు జిల్లా, - 524405 ...సహ-రుణగ్రహీత. LAN - AP/NLR/VERN/A000000334 | 26-02-2025 & రూ.7,74,185/- (రూపాయలు ఏడు లక్షల డెబ్బై నాలుగు వేల నూట ఎనభై ఐదు మాత్రమే) | 12.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - గూడూరు ఎస్‌ఆర్‌ఓ పరిధిలోని భారతదేశం- 524405, ఆంధ్ర ప్రదేశ్, నెల్లూరు జిల్లా, గూడురు, మనుబోలు మండలం, కట్టువాపల్లి గ్రామం, అస్సెస్‌మెంట్ నెం. 196, సర్వే నెం.12లోని గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎకొల్లు రాజగోపాలయ్య & పెద్ద గోపాలయ్య కాంపౌండ్ వాల్, దక్షిణం: ఆత్మకూర్ ముత్యాలయ్య ఖాళీ భూమి. తూర్పు: పంచాయతీ సిమెంట్ రోడ్, పశ్చిమం: ఆత్మకూర్ ముత్యాలయ్య & అంకయ్య ఇళ్ళు. | | |
| 17 | 1. శ్రీ గున్నం ఉదయ్ కుమార్ తండ్రి జి.నరసయ్య .....రుణగ్రహీత, 2. శ్రీమతి. గున్నం కామేశ్వరి భర్త గున్నం ఉదయ్ కుమార్ - సహ-రుణగ్రహీత. నివాసం: పాత హరిజనవాడ, వేగూరు, కోవూరు, నెల్లూరు జిల్లా - 524137. LAN - AP/NLR/NLOR/A000000410 | 07-02-2025 & రూ.16,02,673/- (రూపాయలు పదహారు లక్షలు రెండు వేల ఆరు వందల డెబ్బై మూడు మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కోవూరు మండలం, పోతిరెడ్డిపాలెం గ్రామపంచాయత్, పోతిరెడ్డిపాలెం గ్రామం, సర్వే నెం. 253/2, 1వ వార్డ్. పశ్చిమ వీధి, దగ్గరి డోర్ నెం: 1-35, అస్సెస్‌మెంట్ నెం: 1475, దానిలో స్లాబ్ హౌస్, స్థలం యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: నూకలపాటి నాగయ్య ఇల్లు, దక్షిణం: మర్రి మస్తానయ్య ఇల్లు, పడమర: సిమెంట్ రోడ్డు (రాజా వీధి), ఉత్తరం: గుండుబోయిన సురేంద్ర స్థలం. ఈ సరిహద్దుల్లో 18 అంకనామాలు లేదా 144 చదరపు గజాల స్థలం, దానిలో 576 చదరపు అడుగులు స్లాబ్ హౌస్ ఉంది, ఈ ఇంటికి స్థిర తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం: 3321305002867, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, బాత్రూమ్, లాట్రిన్, నాలుగు వైపుల కాంపౌండ్ గోడలు, హ్యాండ్ పంప్ మొదలైనవి, అన్ని అనుభోగ హక్కులు మరియు సౌకర్యాలతో కూడి ఉన్నది. | | |
| 18 | 1. శ్రీ కిలారి సుబ్రమణ్యం నాయుడు తండ్రి కె. రామా నాయుడు, .....రుణగ్రహీత, 2. శ్రీమతి కిలారి లత, భర్త కె. సుబ్రమణ్యం నాయుడు .....సహ-రుణగ్రహీత, నివాసం: అతిమిట్ట, నాయుడుపేట పూడూరు, నెల్లూరు జిల్లా - 524126., 3. శ్రీ కిలారి రాకేష్ తండ్రి కె.సుబ్రమణ్యం నాయుడు, ... సహ-రుణగ్రహీత. నివాసం: అతిమిట్ట, నాయుడుపేట పూడూరు, నెల్లూరు జిల్లా - 524126. LAN - AP/NLR/NLOR/A000000617 | 07-02-2025 & రూ.10,06,606/- (రూపాయలు పది లక్షల ఆరు వేల ఆరు వందల ఆరు మాత్రమే) | 12.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, నాయుడుపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, నాయుడుపేట మండలం, పూడూరు గ్రామపంచాయత్, పూడూరు గ్రామం మాగర, అత్తిమిట్ట గ్రామం, సర్వే నెం. 105/1బి3, అస్సెస్‌మెంట్ నెం. 841, ఆర్‌సిసి రూఫ్ హౌస్ స్థలం యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: రోడ్డు - ఈ దిశలో పరిమాణం 42 1/4 అడుగులు, దక్షిణం: అమలుదారు స్థలం - ఈ దిశలో పరిమాణం 61 1/2 అడుగులు, పశ్చిమం: అమలుదారు స్థలం - ఈ దిశలో పరిమాణం 42 1/4 అడుగులు, ఉత్తరం: నలబాయి వరలక్ష్మి స్థలం - ఈ దిశలో పరిమాణం 61 1/2 అడుగులు. ఈ సరిహద్దుల్లో 36 అంకనామాలు లేదా 288.66 చదరపు గజాల స్థలం, దానిలో 07 చదరపు అడుగులు, దానిలో 1580 చదరపు అడుగులు, ఆర్‌సిసి రూఫ్ హౌస్ ఉంది. ఈ ఇంటికి స్థిర తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, ప్రస్తుత సర్వీస్ నెం: 3611137001678, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, బాత్రూమ్, లాట్రిన్, నాలుగు వైపుల కాంపౌండ్ గోడలు, హ్యాండ్ పంప్ మొదలైనవి, వాటికి అనుబంధంగా ఉన్న అన్ని అనుభోగ హక్కులతో సహా. | | |
| 19 | 1. శ్రీ ములుమూడి వెంకటేశ్వర్లు తండ్రి ఎం.శ్రీనివాసులు .....రుణగ్రహీత, 2.శ్రీమతి. ములుమూడి లక్ష్మి ప్రసన్న భర్త ములుమూడి వెంకటేశ్వర్లు ...సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి ములుముడి బుజ్జమ్మ భర్త ములుముడి శ్రీనివాసులు, అందరి నివాసం: శ్రీవాణి కాలనీ, అంబేద్కర్ విగ్రహం దగ్గర, పోతిరెడ్డిపాలెం, కోవూరు, నెల్లూరు జిల్లా - 524137. ...సహ-రుణగ్రహీత. LAN - APNLR- NLOR-A000000725 | 09-02-2025 & రూ.10,45,145/- (రూపాయలు పది లక్షల నలభై ఐదు వేల నూట నలభై ఐదు మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కోవూరు మండలం, పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ, పోతిరెడ్డిపాలెం గ్రామం, సర్వే నెం: 259-6, పాత హరిజనవాడ ప్రాంతం, 18 అంకనామాలు లేదా 144 చదరపు గజాల స్థలం, డోర్ నెం: 1-946, అసెస్‌మెంట్ నెం: 946, ఆర్‌సిసి సిమెంట్ స్లాబ్ ఇంటి మరియు ఎసిసి షీట్డ్ ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎస్.కె. జహంగీర్ స్థలం, దక్షిణం: ఎస్.కె. నన్నే సాహెబ్ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: ఇల్లు చక్కా బాల సురేష్. ఈ సరిహద్దుల్లో 18 అంకనామాలు లేదా 144 చదరపు గజాల స్థలం, దానిలో, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి స్లాబ్ నిర్మాణం, 6 1/2 అంకనామాలు లేదా 468 చదరపు అడుగుల విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్‌లో 02 అంకనామాలు లేదా 144 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఎసిసి షీటెడ్ నిర్మాణం, మొదటి అంతస్తులో 03 అంకనామాలు లేదా 216 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఎసిసి షీటెడ్ నిర్మాణం, దానితో పాటు అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు ఉన్నాయి. | | |
| 20 | 1. శ్రీమతి షేక్ మొబీనా, భర్త షేక్ బాబు .....రుణగ్రహీత, 2. శ్రీ షేక్ బాబు, ఇరువురి నివాసం: డోర్ నెం: 26-1-232, బి.వి.నగర్, శ్రీ తేజస్వి ఎమ్ స్కూల్ దగ్గర, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పిన్ - 524004. ..సహ రుణగ్రహీత. LAN - AP-NLR-NLOR-A000000111 | 20-01-2025 & రూ.12,82,655/- (రూపాయలు పన్నెండు లక్షల ఎనభై రెండు వేల ఆరు వందల యాభై ఐదు మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ. (స్థిర ఆస్తి) - ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్- నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్- నెల్లూరు నగరం- కొండాయపాలెం- వనంతోపు ప్రాంతం, సర్వే నెం. 347/క్యూ, డినెం. 26/1/1783, ప్లాట్ నెం: 94 కి ఎదురుగా ఉన్న ఇంటి ప్లాట్లకు కేటాయించిన భూమి. 10 అంకనామాల స్థలం మరియు దానిలో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనం 6 1/2 అంకనామాల విస్తీర్ణంలో మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి భవనం 6 1/2 అంకనామాల విస్తీర్ణంలో అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో డి.నెం. 26/1/1707/50, (ఆస్తి పన్ను రసీదుల ప్రకారం) యావదాస్తి. సరిహద్దులు: - తూర్పు: పొట్టే నాగయ్య ఇల్లు, పశ్చిమం: ప్రస్తుతం ఉన్న సుబ్బరామయ్య ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: కృష్ణారెడ్డి ఇల్లు. ఈ సరిహద్దుల్లో 10 అంకనామాల స్థలం మరియు దానిలో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనం 6 1/2 అంకనామాల విస్తీర్ణం మరియు మొదటి అంతస్తు ఆర్‌సిసి భవనం 6 1/2 అంకనామాల విస్తీర్ణంలో అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో డి.నెం. 26/1/1707/50, (ఆస్తి పన్ను రసీదుల ప్రకారం) మరియు దానికి సంబంధించిన అన్ని సౌలభ్య హక్కులతో. | | |
| 21 | 1. శ్రీ తిరువీధి సురేష్ తండ్రి టి.బుజ్జయ్య. 2.శ్రీమతి టి.పద్మమ్మ భర్త టి.బుజ్జయ్య ...సహ రుణగ్రహీత, 3. శ్రీమతి టి.బుజ్జయ్య తండ్రి టి.వెంకయ్య ...సహ రుణగ్రహీత, అందరి నివాసం: ఇం.నెం. 6-134-1, చంద్రమౌళి నగర్, పెద్ద పడుగుపాడు, కోవూరు నెల్లూరు జిల్లా - 524137. LAN - AP-NLR-NLOR-A000000313 | 07-02-2025 & రూ.6,33,133/- (రూపాయలు ఆరు లక్షల ముప్పై మూడు వేల నూట ముప్పై మూడు మాత్రమే) | 11.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కోవూరు సబ్-రిజిస్ట్రేషన్, కోవూరు మండలం, పడుగుపాడు పంచాయితీ, పడుగుపాడు గ్రామం, సర్వే నెం. 133, 6వ వార్డు, (చంద్రమౌళి నగర్) డోర్ నెం:13, ఇంటి నెం. 14-134 సైట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: యేకసిరి వైదేవమ్మ ఇల్లు, దక్షిణం: రాజా వీధి, పడమర: దుర్గమ్మ ఆలయం, ఉత్తరం: మొద్దురు సుబ్బరత్నమ్మ ఇల్లు. ఈ సరిహద్దుల్లో 15 అంకనామాలు లేదా 120 చదరపు గజాలు లేదా 100.35 చదరపు మీటర్ల స్థలం ఉంది, దానిలో 432 చదరపు అడుగుల 6 అంకనామాలు ఉన్నాయి, ఈ ఇంటికి స్థిర తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ మొదలైనవి ఉన్నాయి మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 22 | 1. శ్రీమతి యేలిమేటి వీణమ్మ భర్త వై.ఆదిశేషయ్య .....రుణగ్రహీత , 2. శ్రీ వై.ఆదిశేషయ్య .....సహ రుణగ్రహీత, ఇరువురి నివాసం: కొలనాకోదూరు (గ్రా), మనుబోలు (మం) ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పిన్ - 524405. LAN - AP-NLR-GDUR-A000000022 | 20-01-2025 & రూ.9,41,788/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభై ఒక వేల ఏడు వందల ఎనభై ఎనిమిది మాత్రమే) | 12.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - ఎస్‌ఆర్‌ఓ గూడూర్ పరిధిలోని గూడూర్ నెల్లూరు జిల్లా, మనుబోలు మండలం, కొలనుకుదురు గ్రామం, గ్రామ పంచాయతీ వద్ద ఉన్న సర్వే నెం. 351లోని అస్సెస్‌మెంట్ నెం. 21 ప్రకారం 368 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్ 720 చదరపు అడుగులు ఆర్‌సిసి భవనం మరియు మొదటి అంతస్తు 720 చదరపు అడుగులు ఆర్‌సిసి భవనం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: వెలుగు వీరస్వామికి చెందిన ఇల్లు, పశ్చిమ: బత్తల శివ కుమార్ రెడ్డి ఇంటికి మార్గం, ఉత్తరం: రాజవీధి, దక్షిణం: బత్తల శివ కుమార్ రెడ్డికి చెందిన ఇల్లు. | | |
| 23 | 1. శ్రీమతి షేక్ సైలబీ భర్త షేక్ కలేషా, నివాసం: బి.కె.అగ్రహారం, జలదంకి (మం) నెల్లూరు జిల్లా - 524223. .....రుణగ్రహీత, 2. శ్రీ షేక్ కాలేషా తండ్రి ఎస్.మీరా సాహెబ్, నివాసం: బి.కె. అగ్రహారం, జలదంకి (మం) నెల్లూరు జిల్లా - 524223. .....సహ-రుణగ్రహీత LAN - AP-NLR-NLOR-A000000275 | 29-01-2025 & రూ.6,98,281/- (రూపాయలు ఆరు లక్షల తొంభై ఎనిమిది వేల రెండు వందల ఎనభై ఒకటి మాత్రమే) | 14.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కావలి సబ్-రిజిస్ట్రేషన్ , జలదంకి మండలం, బ్రాహ్మణకాక గ్రామపంచాయతీ ప్రాంతం, బ్రాహ్మణకాక అగ్రహారం (గ్రా), సర్వే నెం: 2311, ఇంటి అసెస్‌మెంట్ నెం: 1144, సైటు యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: షేక్ ఇమ్ము సాహెబ్ స్థలం, పశ్చిమం: రోడ్డు ఉత్తరం: షేక్ రాజుపాలెం మీరయ్య ఇంటి స్థలం, దక్షిణం: గూడూరు ఇమ్ము సాహెబ్ ఇంటి స్థలం. ఈ సరిహద్దుల్లో 24 అంకనామాలు లేదా 192 చదరపు గజాల స్థలం, దానిలో 576 చదరపు అడుగులు ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, బాత్రూమ్ ఉన్నాయి, ఈ ఇంటికి స్థిరమైన తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, ప్రస్తుత సేవ, హెచ్.ఎస్.సి. నెం.3231303002949 మొదలైనవి, అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 24 | 1. శ్రీ నాగిచెట్టి సుబ్బరాయులు, తండ్రి నాగిచెట్టి సుబ్బయ్య, .....రుణగ్రహీత, 2. శ్రీమతి. నాగిచెట్టి శారద, భర్త నాగిచెట్టి సుబ్బరాయులు, ...సహ రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఓడూరు గ్రామం, చిల్లకూరు మండలం, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524410, 3. శ్రీ అనపల్లి సుధీర్, తండ్రి అనపల్లి వెంకయ్య, .....సహ-రుణగ్రహీత నివాసం: 15/337-4, నెహ్రూ నగర్, గూడూర్, నెల్లూరు- 524101. LAN - AP/NLR/VERN/A000000216 | 14-10-2021 & రూ.12,18,548/- (రూపాయలు పన్నెండు లక్షల పద్దెనిమిది వేల ఐదు వందల నలభై ఎనిమిది మాత్రమే) | 12.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్-రిజిస్ట్రేషన్, చిల్లకూరు మండలం, ఓడూరు గ్రామ పంచాయతీ, ఓడూరు గ్రామం, సర్వే నం. 180, 70 అంకణం లేదా 560 చదరపు గజాల విస్తీర్ణము గల స్థలము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు :- వీధి, పశ్చిమం :- వీధి, ఉత్తరం:- దాసరి రామన్నయ్య ఖాళీ స్థలం, దక్షిణం :- వీధి. ఈ సరిహద్దులలో 70 అంకణం లేదా 560 చదరపు గజాల స్థలం, దానిలోని అన్ని సౌలభ్య హక్కులతో సహా. | | |
| 25 | 1. శ్రీ కారి రవి కుమార్ తండ్రి కె.రామ స్వామి, .....రుణగ్రహీత, 2. శ్రీమతి కరి శాంతి లక్ష్మి తండ్రి టి. హనుమంత రావు, .....సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: విద్యా నగర్, చందోడు (గ్రా), కోట (మం), నెల్లూరు జిల్లా, పిన్ - 524413. LAN - AP-NLR-NLOR-A000000212 | 20-01-2025 & రూ.36,01,235/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల ఒక వెయ్యి రెండు వందల ముప్పై ఐదు మాత్రమే) | 10.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు జిల్లా రిజిస్ట్రేషన్, కోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, కోట మండలం, చెండోడు గ్రామం మరియు గ్రామపంచాయత్, వద్దిపాలెం, సర్వే నెం. 127/3 దానిలో ఖాళీ స్థలం ఆర్‌సిసి భవనంతో డోర్ నెం: 4-89, అస్సెస్‌మెంట్ నెం: 689 ప్రకారం యావదాస్తి. లేన్ కొలతలు సరిహద్దులు: - తూర్పు: కాళి బాట- ఈ దిశలో కొలతలు 61 అడుగులు, పశ్చిమం: వీధి - ఈ దిశలో కొలతలు 61 అడుగులు, ఉత్తరం: వీధి - ఈ దిశలో కొలతలు 63 అడుగులు, దక్షిణం: ఇల్లు పిల్లిమిట్ల అంగయ్యకు చెందినది ఈ దిశలో కొలతలు 63 అడుగులు. ఈ సరిహద్దుల్లో 53 అంకనామాలు 424 చదరపు గజాల స్థలం ఉంది. పంచాయతీ అసెస్‌మెంట్ నెం: 314 సిమెంట్ స్లాబ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 2668 చదరపు అడుగులు సిమెంట్ స్లాబ్ మరియు మొదటి అంతస్తులో 2784 చదరపు అడుగులు సిమెంట్ స్లాబ్, 84 చదరపు అడుగులు సిమెంట్ షీట్లు ఈ ఇంటికి బాత్ రూమ్ ఉంది. ప్రస్తుత సర్వీస్ నెం: 116,1053, మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా దానికి అనుబంధంగా ఉన్నవి. | | |
| 26 | 1. శ్రీ బెల్లపు ముజిముల్లా తండ్రి బి.కరీముల్లా ..రుణగ్రహీత, 2. శ్రీమతి బెల్లపు జకియా భర్త బెల్లపు ముజిముల్లా, .....సహ రుణగ్రహీత, నివాసం: 5/88, పెద్ద మజిద్ స్ట్రీట్, తూర్పు గూడూరు, నెల్లూరు జిల్లా - 524101. LAN - AP-NLR-NLOR-A000000216 | 29-01-2025 & రూ.20,85,212/- (రూపాయలు ఇరవై లక్షల ఎనభై ఐదు వేల రెండు వందల పన్నెండు మాత్రమే) | 10.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, గూడూరు మండలం, తూర్పు గూడూరు గ్రామం, ముజీద్ వీధి, సర్వే నెం. 801, గూడూరు మునిసిపాలిటీ ప్రాంతంలో, వార్డ్ నెం: 5, డోర్ నెం: 56-57, అసెస్‌మెంట్ నెం: 1029007313 ఇంటి స్థలం యావదాస్తి. సరిహద్దులు: - తూర్పు: ప్రధాన రహదారికి కొంతవరకు దారితీసే పాసేజ్ స్థలం మరియు ఎండీ. హసీనా బేగం కాంపౌండ్ వాల్ కొంతవరకు, పశ్చిమం: ఈ ఆస్తి కాంపౌండ్ గోడ ఎండి. షాహుల్ పక్కన ఉన్న ఇల్లు కొంతవరకు మరియు హరి ఇంటి కాంపౌండ్ వాల్, ఉత్తరం: ఎస్‌కె. సిద్దిక్ కాంపౌండ్ వాల్, దక్షిణం: పి. రాజరత్నం ఆస్తి పక్కన ఉన్న ఈ ఆస్తి కాంపౌండ్ వాల్. | | |
| 27 | 1. శ్రీ మల్లి పవన్ కళ్యాణ్ తండ్రి మల్లి చిన్నయ్య, ....రుణగ్రహీత, 2, శ్రీమతి మల్లి సుబ్బమ్మ భర్త మల్లి చిన్నయ్య, ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: 9-10, మొగల్లగుంట, వెంకటగిరి (మం) నెల్లూరు జిల్లా - 524132. LAN - AP-NLR-NLOR-A000000300 | 29-01-2025 & రూ.35,54,363/- (రూపాయలు ముప్పై ఐదు లక్షలు యాభై నాలుగు వేల మూడు వందల అరవై మూడు మాత్రమే) | 10.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - తిరుపతి జిల్లా, వెంకటగిరి సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, వెంకటగిరి మండలం, మొగల్లగుంట గ్రామపంచాయతీ, మొగల్లగుంట గ్రామ రెవెన్యూ, సర్వే నెం. 171/4, డోర్ నెం: 1-55, అసెస్‌మెంట్ నెం: 1-55, ఆర్‌సిసి డ్యూప్లెక్స్ యొక్క అసెస్‌మెంట్ నెం: 230: నారాసింహా యొక్క రూఫ్ హౌస్ వగైరా కలిగి ఉన్న యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కల్లిరెడ్డి నరసింహా రెడ్డి, పశ్చిమం: వీధి, ఉత్తరం: అలిమిలి నాగేశ్వరరావు స్థలం, దక్షిణం: బండి సుబ్బారెడ్డి స్థలం. ఈ సరిహద్దుల్లో 33.15 అంకనామాలు లేదా 265.22 చదరపు గజాల స్థలం, లేదా గ్రౌండ్ ఫ్లోర్‌లో 858 చదరపు అడుగుల ఆర్‌సిసి రూఫ్ హౌస్ మరియు మొదటి అంతస్తులో 858 చదరపు అడుగుల ఆర్‌సిసి రూఫ్ హౌస్ ఉన్నాయి, ఈ ఇంటికి స్థిర తలుపులు, తలుపు ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, కరెంట్ సర్వీస్ నెం: 209, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, లాట్రిన్, బాత్రూమ్, నాలుగు వైపుల కాంపౌండ్ గోడలు, హ్యాండ్ పంప్ మొదలైనవి ఉన్నాయి మరియు అన్ని సౌలభ్య హక్కులతో అనుబంధంగా ఉన్నాయి. | | |
| 28 | 1. శ్రీ నలబాయి రాజా తండ్రి ఎన్.రాజయ్య, ...రుణగ్రహీత, 2. శ్రీమతి నలబాయి దేవి భర్త ఎన్.రాజా, నివాసం: గంగనపాలెం, వాకాడు బలిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా - 524415. ...సహ రుణగ్రహీత. LAN - : AP-NLR-NLOR-A000000499 | 09-02-2025 & రూ.6,63,456/- (రూపాయలు ఆరు లక్షల అరవై మూడు వేల నాలుగు వందల యాభై ఆరు మాత్రమే) | 10.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, కోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, వాకాడు మండలం, జమీన్ కోతపాలెం గ్రామ పంచాయతీ, గంగనపాలెం రెవెన్యూ గ్రామం, సర్వే నం: 5-2, 30 అంకనామాలు లేదా 240 చదరపు గజాల స్థలం, అసెస్‌మెంట్ నం: 162, ఇంటి సరిహద్దు: తూర్పు: వీధి - ఈ దిశలో పరిమాణం- 51'-08", దక్షిణం: పేరం గున్నయ్య ఇల్లు - ఈ దిశలో పరిమాణం- 42'-00", పశ్చిమం: బదనపురి సుబ్బయ్య ఖాళీ స్థలం- ఈ దిశలో పరిమాణం- 51'-08", ఉత్తరం: ర & భ రోడ్డు - ఈ దిశలో పరిమాణం- 42'-00" ఈ సరిహద్దులలో 30 అంకనామాలు లేదా 240 చదరపు గజాల స్థలం, దానిలో 547.2 చదరపు అడుగులు సిమెంట్ స్లాబ్ ఇల్లు మరియు అన్ని ఈజ్‌మెంట్స్ హక్కులు మరియు అనుబంధంతో సహా. | | |
| 29 | 1. శ్రీ పేరం వెంకటయ్య తండ్రి పి.రామయ్య ...రుణగ్రహీత, 2. శ్రీమతి పేరం శంకరమ్మ భర్త పేరం వెంకటయ్య ...సహ రుణగ్రహీత, నివాసం: గిరిజనకాలనీ, వాకాడు, గంగనపాలెం, బలిరెడ్డిపాలెం నెల్లూరు జిల్లా - 514415. LAN - AP/NLR/NLOR/A000000684 | 07-02-2025 & రూ.3,12,346/- (రూపాయలు మూడు లక్షల పన్నెండు వేల మూడు వందల నలభై ఆరు మాత్రమే) | 10.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, కోట సబ్-రిజిస్ట్రార్, వాకాడు మండలం, గంగనపాలెం పంచాయతీ, గంగనపాలెం రెవెన్యూ గ్రామం, సర్వే నెం. 5-2, దానిలో 30 అంకనామాలు లేదా 240 చదరపు గజాల స్థలం, దానిలో అసెస్‌మెంట్ నెం:770, స్లాబ్ హౌస్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఆదిపూడి రాములమ్మ ఇల్లు- ఈ దిశలో 45'-0" పరిమాణం, దక్షిణం: వీధి రోడ్డు- ఈ దిశలో 48'-0" అడుగులు, పశ్చిమం: వీధి రోడ్డు- ఈ దిశలో 45'-0" అడుగులు, ఉత్తరం సూరెడ్డి రామయ్య ఇల్లు- ఈ దిశలో 48'-0" పరిమాణం. | | |
| 30 | 1. శ్రీ షేక్ షంషుద్దీన్ తండ్రి షేక్ వీనస్ బాషా, నివాసం: ...రుణగ్రహీత, 2. శ్రీమతి షేక్ నజ్మా భర్త షేక్ షంషుద్దీన్ ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇం.నెం.2/245ఎ, ముస్లిం స్ట్రీట్, కోట, నెల్లూరు జిల్లా -524411. LAN - AP-NLR-NLOR-A000000278 | 29-01-2025 & రూ.46,50,366/- (రూపాయలు నలభై ఆరు లక్షలు యాభై వేల మూడు వందల అరవై ఆరు మాత్రమే) | 10.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - నెల్లూరు జిల్లా కోట ఉప- రిజిస్ట్రేషన్ జిల్లా, కోట మండలం, కోట గ్రామపంచాయత్ కోట (గ్రా), మండల సర్వేయర్ జారీ చేసిన సర్వేయర్ సర్టిఫికేట్ ప్రకారం, కోట మండలం, సర్వే నెం. 1471/1ఎ2ఎ, బజార్ వీధి నుండి గాంధీ బొమ్మ నుండి ఆసుపత్రి వరకు ఆర్‌సిసి భవనం గల డోర్ నంబర్: 4-118, అసెస్‌మెంట్ నంబర్: 726 ప్రకారం యావదాస్తి. సరిహద్దులు: ఉంది:- తూర్పు: రాజా వీధి, పశ్చిమం: పూర్ణ జ్ఞానంబ ఖాళీ స్థలం కొంత విస్తీర్ణం. ఉత్తరం: ఆసం బాల రామయ్య కాంపౌండ్ వాల్, దక్షిణం: కొంత విస్తీర్ణంలో 2 1/2 పాసేజ్ స్థలం, కార్యనిర్వాహకుడి నుండి కార్యనిర్వాహకుడి ఖాళీ స్థలం. ఈ సరిహద్దుల్లో 14 3/4 అంకనామాలు లేదా 118 చదరపు గజాలు లేదా 98.67 చదరపు మీటర్ల స్థలం, 1062 చదరపు అడుగుల విస్తీర్ణంలో, అన్ని సౌలభ్య హక్కులతో సహా ఆర్‌సిసి భవనం యొక్క ప్లింత్ ఏరియా. | | |
| 31 | 1. శ్రీ బండిల సుధాకర్ తండ్రి బి.శ్రీనివాసులు, .....రుణగ్రహీత, 2. శ్రీమతి బండిల శ్రీదేవి భర్త బి.సుధాకర్, ...సహ-రుణగ్రహీత. ఇరువురి నివాసం: కాశీపురం నెల్లూరు జిల్లా - 524415. LAN - AP-NLR-NLOR-A000000614 | 09-02-2025 & రూ.9,42,762/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభై రెండు వేల ఏడు వందల అరవై రెండు మాత్రమే) | 10.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - తిరుపతి జిల్లా, తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా, కోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, వాకాడు మండలం, కాశిపురం పంచాయతీ, కాశిపురం రెవెన్యూ గ్రామం, సర్వే నెం: 7-1, 32 అంకనామాలు లేదా 256 చదరపు గజాల స్థలం, అసెస్‌మెంట్ నెం: 124, ఇంటి సిమెంట్ స్లాబ్‌తో కూడిన యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు- ఈ దిశలో పరిమాణం- 75'-00", దక్షిణం: గద్దం మరియమ్మ ఇల్లు - ఈ దిశలో పరిమాణం- 32'-00", పశ్చిమం: పంచాయతీ రోడ్డు- ఈ దిశలో పరిమాణం- 68'-00", ఉత్తరం: బండిల శ్యామ్ సుందర్ స్థలం - ఈ దిశలో పరిమాణం- 32'-00". ఈ సరిహద్దుల్లో 32 అంకనామాలు లేదా 256 చదరపు గజాల స్థలం, దానిలో 887.76 చదరపు అడుగులు, సిమెంట్ స్లాబ్ ఇల్లు మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులు మరియు అనుబంధంతో సహా. | | |
| 32 | 1. శ్రీ తలుపుల రమేష్ తండ్రి టి.పెంచలయ్య .....రుణగ్రహీత, 2. శ్రీ తలుపుల కుమారి భర్త టి.రమేష్ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇం.నెం.1-1, మొగల్లగుంట, వెంకటగిరి (మం), పెరియవరం, నెల్లూరు జిల్లా - 524132. LAN - AP/NLR/NLOR/A000000060 | 26-02-2025 & రూ.9,42,535/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభై రెండు వేల ఐదు వందల ముప్పై ఐదు మాత్రమే) | 10.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రెవెన్యూ డివిజన్, వెంకటగిరి సబ్ రిజిస్టర్ ఆఫీస్, వెంకటగిరి మండలం, మొగల్లగుంట, ఎస్.నెం. 99, గ్రామకాంతం, అసెస్‌మెంట్ నెం. 38, డి.నెం. 1-1, 19.44 అంకనామాలు లేదా 155.55 చదరపు గజాల విస్తీర్ణంలో 918 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న భవనం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మల్లి సుబ్బమ్మ ఇల్లు మరియు స్థలం, దక్షిణం: మెటల్ రోడ్డు, తూర్పు: సిమెంట్ రోడ్డు, పశ్చిమం: సిమెంట్ రోడ్డు. | | |
| 33 | 1. శ్రీ పాముల రెజేష్, తండ్రి నాగేశ్వర రావు, .....రుణగ్రహీత, 2. శ్రీమతి పాముల సుకన్య, భర్త రాజేష్, ...సహ-రుణగ్రహీత ఇరువురి నివాసం: ఆనెమడుగు గ్రామం, కావలి మండలం, నెల్లూరు జిల్లా, పిన్- 524201. LAN - AP/NLR/NLOR/A000000667 | 26/02/2025 & రూ.5,24,928/- (రూపాయలు ఐదు లక్షలు ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల ఇరవై ఎనిమిది మాత్రమే) | 14.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - కావలి ఎస్‌ఆర్‌ఓ పరిధిలోని భారతదేశం- 524201, ఆంధ్ర ప్రదేశ్, నెల్లూరు జిల్లా, కావలి మండలం, అనేమడుగు గ్రామం వద్ద ఉన్న 128 చ.గ.ల విస్తీర్ణము, సర్వే నెం. 177-2లోని అస్సెస్‌మెంట్ నెం. 291లోని ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మద్దెల శ్రీదేవి ఖాళీ స్థలం, తూర్పు: మద్దెల కలగమ్మ ఖాళీ స్థలం, పశ్చిమం: రోడ్డు. | | |
| 34 | 1. శ్రీ పత్రి రవి కుమార్ ....రుణగ్రహీత, 2. శ్రీ పత్రి వసంత కుమారి, భర్త రవి కుమార్, ...సహ రుణగ్రహీత. నివాసం: డి.నెం. 57, కదనుతల గ్రామం, అల్లిమడుగు పంచాయతీ, బోగోలే మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా - 524142. LAN - AP/NLR/NLOR/A000000285 | 26/02/2025 & రూ.7,42,713/- (రూపాయలు ఏడు లక్షలు నలభై రెండు వేల ఏడు వందల పదమూడు మాత్రమే) | 14.06.2025 |
| | ఆస్తుల వివరణ - ఎస్‌ఆర్‌ఓ కావలి పరిధిలోని భారతదేశం- 524142, ఆంధ్ర ప్రదేశ్, ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ సమీపాన, నెల్లూరు జిల్లా, బోగోల్ మండలం, అల్లిమడుగు, కదనుతల గ్రామం, అల్లిమడుగు గ్రామ పంచాయతీ ఏరియా, 216 చ.గ.లు (27 అంకనాలు) విస్తీర్ణము, సర్వే నెం. 789-2బిలో ఉన్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: నల్లమల ధనమ్మ ఇంటి స్థలం, తూర్పు: బండి దేవదాసు ఇంటి స్థలం, పశ్చిమం: పోతగాని సంతోషమ్మ ఇంటి స్థలం. | | |
| 35 | 1. శ్రీ పొంతగాని నాగార్జున, తండ్రి నాగయ్య, ...రుణగ్రహీత, 2. శ్రీమతి పొంతగాని అయ్యమ్మ ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఆనెమడుగు గ్రామం & పోస్ట్, కావలి మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, పిన్- 524201. LAN - AP/NLR/NLOR/A000000336 | 26.02.2025 & రూ.6,71,805/- (రూపాయలు ఆరు లక్షలు డెబ్బై ఒక వేల ఎనిమిది వందల ఐదు మాత్రమే) | 14.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిర ఆస్తి) - ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 524201 ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, కావలి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, కావలి మండలం, అనేమడుగు గ్రామ పంచాయతీ, అనేమడుగు సర్వే నంబర్ 177-2, వద్ద ఉన్న 192 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇంటి అసెస్‌మెంట్ నెం.267తో కూడిన యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మద్దెల నరసింహారావు ఇల్లు, దక్షిణం: ఖాళీ భూమి పోతగాని ఆదిశేష, తూర్పు: రోడ్డు, పడమర: దోనెంపూడి శ్రీను ఇల్లు. | | |
| 36 | 1. శ్రీమతి సనమ్ రూపా, ...రుణగ్రహీత, 2. శ్రీ సనం నర్సింహులు, ...సహ రుణగ్రహీత ఇరువురి నివాసం: 5-286, కాలేజ్ మిట్టా, వెంకటగిరి, నెల్లూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్- 524132 LAN :- AP-NLR-VERN-A000000310. | 13.01.2025 & రూ.5,42,593/- (రూపాయలు ఐదు లక్షలు నలభై రెండు వేల ఐదు వందల తొంభై మూడు మాత్రమే) | 10.06.2025 |
| | ఎస్‌ఆర్‌ఓ వెంకటగిరి పరిధిలోని నెల్లూరు జిల్లా, వెంకటగిరి మున్సిపాలిటీ, అమ్మవారిపేట వద్ద ఉన్న ఆర్.ఎస్.నెం. 199/1లోని అస్సెస్‌మెంట్ నెం. 1127002223తో డోర్ నెం. 5-286 గల 85.33 చ.గ.ల విస్తీర్ణము గల స్థలములో నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్‌తో ఆర్‌సిసి భవనం యావదాస్తి. సరిహద్దులు: ఆర్‌సిసి : 378 చదరపు అడుగులు, ఎసిసి : 144 చదరపు అడుగులు, హెచ్‌ఎస్‌సి నెం. : 0632, తూర్పు : భనాల్ వెంకటయ్యకు చెందిన ఇల్లు, దక్షిణం : సిహెచ్. సంజీవయ్యకు చెందిన ఇల్లు, పశ్చిమం : వీధి, ఉత్తరం : భనాల్ వెంకటయ్యకు చెందిన ఇల్లు. | | |

తేదీ : 17.06.2025, ప్రదేశం: కర్నూలు

సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# యోగా ప్రతిఒక్కరి జీవితంలో భాగం కావాలి

- విశాఖ యోగా దినోత్సవంతో గిన్నీస్ రికార్డు
- విశాక బీచ్‌లో యోగా ఏర్పాట్లు పరిశీలన
- అధికారులకు పలు సూచనలు చేసిన సీఎం బాబు




**విశాఖపట్నం, జూన్16(నినాదం న్యూస్):** యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాఖలో ఈ నెల 21న నిర్వహించబోతున్న యోగా దినోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. భద్రత ఏర్పాట్లపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమం చేపడుతున్నాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులకు ఎక్కేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి. సెక్రటేరియట్ యూనిట్ సిబ్బంది పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలి. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని ఏర్పాటు చేస్తే జవాబుదారీతనం ఉండదు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పని చేయాలి. యోగా నిర్వహణలో కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మందికి ఒకే ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నాం' అని చంద్రబాబు అన్నారు. అంతకుముందు యోగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. ఆర్కే బీచ్ వద్దకు వెళ్లి జిల్లా అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. వీఐపీల భద్రత తదితర అంశాలపై అధికారులు సీఎంకు వివరించారు. విశాఖపట్నం నగరంలో నిర్వహించే యోగా కార్యక్రమంతో సరికొత్త రికార్డ్ సృష్టించ బోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకూ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సీఎంకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్, ఐపీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో మంత్రుల కమిటీ, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ యూనిట్‌గా సిబ్బంది పర్యవేక్షణపై ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీ ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లోకి యోగా కార్యక్రమం ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. దాదాపు 3.4 లక్షల మంది ఒకే చోట యోగా చేయడానికి ఏర్పాట్లు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖలో ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక్కచోటే మూడు లక్షల మందితో యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఏపీవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని చెప్పారు. యోగా డేలో నేవీ 11 యుద్ధ నౌకలను ప్రదర్శిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒక చారిత్రక కార్యక్రమానికి విశాఖపట్నం వేదిక అవుతోందని అన్నారు. 11ఏళ్ల యోగా డేకు విశాఖ అనువైన ప్రదేశమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'ప్రశాంతతకు, పాజిటివ్ యాటిట్యూడ్‌కు నిలయం విశాఖపట్నం. ఇక్కడి ప్రజలకు ఒక పిలుపునిస్తే దాన్ని పాటిస్తారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు. విశాఖపట్నం యోగాకు అనువైన ప్రదేశం. యోగ అందరి జీవితాల్లో భాగం కావాలి. ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు యోగా ద్వారా తగ్గుతాయి. యోగా అనేది వారసత్వ సంపద.. ప్రజల భవిష్యత్తు కోసం చేస్తున్న పెద్ద ఈవెంట్ ఇది. అందరూ అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాం. యోగా ప్రివెంటివ్ హెల్త్‌కి బాగా ఉపయోగపడుతుంది. యోగా ద్వారా మన కోసం మనం సమయం కేటాయించాలి. యోగాకి చదువు అక్కరలేదు కామన్‌సెన్స్ ఉంటే సరిపోతుంది. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ కోసం పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగా ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ మా లక్ష్యం' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. 'విశాఖపట్నం ఒక ప్రాంతంలోని 3.5 లక్షల మంది.. విశాఖ అంతట కలిపి 5 లక్షల మంది పాల్గొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది పాల్గొంటున్నారు. యోగా ద్వారా గిన్నిస్ రికార్డుతో పాటుగా సుమారుగా 22 రికార్డులు నమోదు చేయబోతున్నాం. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేశాం. ప్రస్తుతం వర్షం వచ్చేందుకు ఆస్కారం లేదు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా చేయాలని ఆలోచన చేస్తున్నాం. సమర్థవంతంగా, నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రజలు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమం తదనంతరం కూడా యోగాని కొనసాగిస్తాం' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అంతకుముందు విశాఖ చేరుకున్న సీఎం చంద్రబాబుకు పలువురు రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, డోలా బాలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.


**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** BAJAJ FINSERV

రిజిస్టర్డ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, కేరాఫ్ బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబై పూణే రోడ్ అకుర్ది పూణే 411035
కార్పొరేట్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, పూణే-అహ్మద్ నగర్ రోడ్ ఆఫ్, విమన్ నగర్, పూణే 411014, బ్రాంచ్ ఆఫీస్: బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఈశ్వర టవర్స్ 22 11 11 1వ అంతస్తు మావుళమ్మ టెంపుల్ సెంటర్ దగ్గర యాక్సిస్ బ్యాంక్ భీమవరం 534201 అధీకృత అధికారి వివరాలు: పేరు: యెందురి కుమార్ ఇమెయిల్ ఐడి: yenduri.kumar@bajajfinserv.in మొబైల్ నెం. +91 7799468198.

అనుబంధం-4-ఎ (రూల్ 8 (6)లోని నిబంధనలను చూడండి)
SARFAESI చట్టం 2002 కింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("యాక్ట్") క్రింద స్థిరాస్తుల అమ్మకం

ఈ నోటీస్ ద్వారా సాధారణ ప్రజానీకానికి మరియు రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ తనఖాదారు(లు)కు తెలియజేయునది ఏమనగా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("BFL") వద్ద తనఖా పెట్టబడిన దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి, చట్టంలోని నిబంధనల క్రింద దిగువ సంతకందారు అయిన అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని, దిగువ తెలిపిన మొత్తము మరియు వర్తించు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు వ్యయాలు వగైరా రాబట్టు కొనుటకు వేలం ద్వారా విక్రయించబడును. క్రింద వివరించిన సెక్యూర్డ్ ఆస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ ("ది రూల్స్") యొక్క రూల్ 8 & 9 ప్రకారం క్రింద వివరించిన బకాయిల రాబట్టుకొనుటకు "ఎలా ఉన్నది అలానే, ఏది ఎలా ఉన్నదో అది అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన విక్రయించబడును.

ఇ-వేలం యొక్క వివరాలు

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు & చిరునామా | 1. మెస్సర్స్ లక్ష్మి ఆక్వా ఫీడ్స్ అండ్ ట్రేడర్స్ ప్రతినిధిగా ప్రొప్రైటర్ శ్రీనివాసులు సత్తివాడ నివాసం: డి.నెం. 1-133/1 గణపవరం రోడ్, ఉండి, ఉండి గ్రామం ఉండి మండలం, పశ్చిమ గోదావరి 534199. మరియు ఆర్.ఎస్.నెం. 699/3ఎ1 పాత డోర్ నం. 5-104 (కొత్త డి.నం. 5-133) అస్సెస్‌మెంట్ నం. 886, ఉండి గ్రామం, ఉండి మండలం, గునుపూడి సబ్ రిజిస్ట్రీ, పశ్చిమ గోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ 534199. 2. సత్తివాడ శ్రీనివాసు తండ్రి వెంకటేశ్వరరావు సత్తివాడ నివాసం: డి.నెం. 5-133 సాయిబాబా టెంపుల్ దగ్గర కొత్తపేట, ఉండి, భీమవరం పశ్చిమ గోదావరి ఆంధ్ర ప్రదేశ్ 534199 3. సత్తివాడ లక్ష్మిశిరీష నివాసం: డి.నెం.5-133 సాయిబాబా గుడి దగ్గర కొత్తపేట, ఉండి, భీమవరం, పశ్చిమ గోదావరి ఆంధ్రప్రదేశ్ 534199 4. సత్తివాడ అర్జునమ్మ నివాసం: డి.నెం.5-133 కొత్తపేట, ఉండి, భీమవరం పశ్చిమ గోదావరి ఆంధ్రప్రదేశ్ 534199. సంప్రదించండి-8897930333, ఇ-మెయిల్: svasu1980@gmail.com. |
| రుణ ఖాతా నెంబర్ | 519BLS0100988978 |
| సెక్షన్ 13(2) క్రింద చట్టబద్ధమైన డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | నోటీసు తేదీ 18.11.2024 డిమాండ్ మొత్తం రూ. 2085512/- |
| 26.04.2025 నాటికి బకాయి మొత్తం | 16.06.2025 నాటికి రూ.24,41,125.57/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల నలభై ఒక్క వేల నూట ఇరవై ఐదు మరియు పైసలు యాభై ఏడు మాత్రమే) |
| స్థిరాస్తి వివరణ | ఆంధ్ర ప్రదేశ్- 534199, పశ్చిమ గోదావరి జిల్లా, గునుపూడి సబ్ రిజిస్ట్రీ, ఉండి మండలం, ఉండి గ్రామం, అస్సెస్‌మెంట్ నెం. 886, ఆర్ ఎస్ నెం.699/3ఎ1 పాత డోర్ నం. 5-104 (కొత్త డి.నం. 5-133) అస్సెస్‌మెంట్ నం. 886 మరియు కామన్ ఏరియాలో దామాషా వాటా (ఏరియా విస్తీర్ణము 144 చ.గ.లు)తో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ సిమెంట్ రోడ్, పశ్చిమం: బలగం రాములు ఇల్లు, ఉత్తరం: చొక్కాకుల వీరమ్మ ఇల్లు, దక్షిణం: పెద్దింటి కృష్ణ ఇల్లు |
| రిజర్వ్ ధర రూ.లలో | రూ.14,72,342.13/- (రూపాయలు పద్నాలుగు లక్షల డెబ్బై రెండు వేల మూడు వందల నలభై రెండు మరియు పైసలు పదమూడు మాత్రమే) |
| బయానా | రూ.147234/- (రూపాయలు ఒక లక్ష నలభై ఏడు వేల రెండు వందల ముప్పై నాలుగు మాత్రమే) |
| ఇ-వేలం తేదీ & సమయం | 18/07/2025న ఉ. 11:00 గం.ల నుండి మ. 1:00 గం.ల వరకు |
| ఇ-వేలం పోర్టల్ | https://bankauctions.in |
| బయానా దాఖలుకు ఆఖరి తేదీ | 17/07/2025 |
| బిడ్ పెరుగుదల మొత్తం రూ.లలో | రూ.25000/- |
| సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు | తెలియదు |
| ఆస్తి తనిఖీ తేదీ | 18/06/25 నుండి 17/07/25 వరకు పని దినాలలో ఉ. 9.30 గం.ల నుండి సా. 5 గం.ల మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో. |

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా దిగువ షెడ్యూల్ చేసిన తేదిన వేలం ఏదేని కారణముచేత విఫలమైనచో, అప్పుడు సెక్యూర్డ్ క్రెడిటార్ విచక్షణ మేరకు ప్రైవేట్ ఒప్పందం ద్వారా అమ్మకం రూపములో సెక్యూరిటీ ఇంటరెస్ట్ అమలు చేసుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ ముందుకు సాగెదరు. అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://bankauctions.in మరియు https://www.bajajfinserv.in/sar-faesi-auction-notices లింక్‌ను రెఫర్ చేయగలరు.

తేదీ: 16.06.2025 అధీకృత అధికారి
ప్రదేశం:- పూణే బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# మోడీపై నమ్మకంతోనే మూడుసార్లు విజయం

- భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి




**రాజమహేంద్రవరం, జూన్16(నినాదం న్యూస్):** ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో మూడుసార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మోదీ అంటే ఓ నమ్మకమని అన్నారు. అవినీతి రహిత పాలన అందించిన ఘనత మోదీదేనని అన్నారు. ప్రభుత్వ సుపరిపాలన, పేదల సంక్షేమంపై రాజమహేంద్రవరంలో ఆమె సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. '2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రధాని మోదీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు. గతంలో కేవలం పది కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారు. ప్రస్తుతం 52 కోట్ల మందికి సేవలు అందుతున్నాయి. దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ కింద మంచినీటి సరఫరా జరుగుతోంది. 12 కోట్ల మందికి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాం' అని పురందేశ్వరి తెలిపారు. ఎప్పటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తోందని అన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించే కృషి జరుగుతోందని అన్నారు.

# అరకొర ఫీజు రియంబర్స్‌మెంట్

- విద్యార్థుల జీవితాలతో చెలగాటం
- మండిపడ్డ వైకాపా విద్యార్థి నేత రవిచంద్ర



**అమరావతి, జూన్16(నినాదం న్యూస్):** గత ఏడాది పూర్తిగా ఎగ్గొట్టి, ఈ ఏడాది కూడా అరకొర నిధులు ప్రకటించిన టీడీపీ కూటమి ప్రభుత్వం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయకుండా, వారి జీవితాలతో ఆడుకుంటోందని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవిచంద్ర ఆక్షేపించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని, పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎ.రవిచంద్ర హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆటలు: విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుకుంటోంది. ఈ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయినా ఇంతవరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు జమ చేయలేదు. ఫీజు చెల్లించకపోవడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను టీసీ ఇవ్వకుండా వేధిస్తున్నాయి. మరోవైపు దీనిపై ఇప్పటికే సమావేశమైన ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు, ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశాయి. ఇందులో అధికార పార్టీ నాయకులకు చెందిన కాలేజీలు కూడా ఉన్నాయి. విద్యార్థుల తరఫున చెల్లించాల్సిన ఫీజుకు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి నారా లోకేష్, ఆ మాట నిలబెట్టుకోకుండా.. ఏడాది పాలన ఘనతలంటూ డప్పుకొట్టుకోవడం దారుణం. వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల కాలంలో అమలు చేసిన విద్యా సంస్కరణలను ఏడాదిలోనే నాశనం చేశారు. విద్యార్థులకు విద్యాదీవెన కిట్లు కూడా సకాలంలో అందని పరిస్థితి నెలకొంది. పరీక్షలు కూడా విజయవంతంగా నిర్వహించలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. ప్రైవేట్ ఎయిడెడ్ కాలేజీల భూములపై కన్నేసి కాజేయడానికి టీడీపీ నాయకులు పోటీ పడుతున్నారు. పిల్లల చదువులను ఈ ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవడం లేదు. విద్యార్థుల బకాయిలు రూ.6,400 కోట్లు: 2024 ఏప్రిల్ నుంచి 2025 జూన్ 16 నాటికి ఆరు త్రైమాసికాలకు సంబంధించి విద్యార్థులకు ప్రభుత్వం రూ.6,400 కోట్లు బకాయి పడిరది. అందులో రూ.4,200 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కాగా, రూ.2,200 కోట్లు స్కాలర్‌షిప్ బకాయిలు ఉన్నాయి. ఈ మొత్తం ఎప్పటిలోపు చెల్లిస్తారో ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదు. ఫీజు బకాయిలు ఎప్పటికప్పుడు విడుదల చేయని కారణంగా పేద విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేయాల్సిన దుస్థితి నెలకొంది. కొందరు విద్యార్థులు ఫీజులు కట్టుకోవడం కోసం కూలీ పనులకు వెళ్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక క్వార్టర్ల ఫీజు చెల్లింపు విధానాన్ని రద్దు చేసి హాఫ్ ఇయర్లీ విధానం తీసుకొచ్చారు. తల్లుల ఖాతాల్లో కాకుండా నేరుగా కాలేజీ ఖాతాల్లోనే విద్యార్థుల ఫీజులు జమ చేస్తామని చెప్పారు. రెండుసార్లు గడువు పూర్తయినా విద్యార్థుల తరఫున ప్రభుత్వం ఫీజులు జమ చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నాయి. పరీక్షలప్పుడు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టాయి. విద్యార్థుల తల్లిదండ్రులతో అంగీకార పత్రాలు రాయించుకుని వారిని పరీక్షలకు పంపించిన దుస్థితి రాష్ట్ర విద్యావ్యవస్థను తీసుకెళ్లారు. అబద్ధాలు చెబుతున్న ప్రభుత్వం: రెండు క్వార్టర్ల ఫీజు చెల్లించామని ఈ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోంది. వాస్తవానికి ఏడాది కాలంలో కేవలం ఒకటిన్నర క్వార్టర్ ఫీజును మాత్రమే జమ చేసింది. ఒక క్వార్టర్ పూర్తిగా ఇచ్చి ఇంకో క్వార్టర్ సగం మాత్రమే చెల్లించి రూ.300 కోట్లు పెండింగ్ పెట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఏటా రూ.2,800 కోట్లు, స్కాలర్‌షిప్ కింద మరో రూ.1,100 కోట్లు.. అలా ఏటా మొత్తం రూ.3,900 కోట్ల చొప్పున రెండేళ్లకు కలిపి రూ.7800 కోట్లు చెల్లించాలి. కానీ కూటమి ప్రభుత్వం ఒకటిన్నర క్వార్టర్ ఫీజు మాత్రమే చెల్లించి రూ.6400 కోట్లు పెండిరగ్ పెట్టింది. ఈ ఏడాది బ్జడెట్‌లో అరకొరగా రూ.2,600 కోట్ల కేటాయింపు చూపినా, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా విద్యార్థుల చదువులను గాలికొదిలేసింది.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా. www.hindujahousingfinanace.com.

అనుబంధం-4 స్వాధీనత నోటీస్ (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ కె హోనల్లె మురళీధర్. (రుణగ్రహీత), 2. శ్రీ కె.హోనల్లె మంజుల (సహ-రుణగ్రహీత) నివాసం: 1-59 కళమ్మ స్ట్రీట్ డి.హిరేహల్ అనంతపురం, ఆంధ్ర ప్రదేశ్- 515872. Loan No. KA/BLR/BLRY/A000000005 | 03.03.2025 & రూ.2200826 (ఇరవై రెండు లక్షల ఎనిమిది వందల ఇరవై ఆరు రూపాయలు) | 12.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) యొక్క వివరణ- భారతదేశం - 515872, ఆంధ్రప్రదేశ్, అనంతపూర్, రూరల్, నివాస ఏరియా, కలమ్మ స్ట్రీట్, 1-59, డి.హిరేహల్ మండలం డి.హిరేహల్ గ్రామ పంచాయతీ, రాయదుర్గం, అనంతపురం వద్ద ఉన్న సర్వే నెం. 401/2బి గల భూమి, అస్సెస్‌మెంట్ నెం. 1110, ఖాళీ ప్లాట్ నెం. 73 మరియు 74 యావదాస్తి. పొజిషన్: నివాస ప్లాట్. సరిహద్దులు: ప్లాట్ నెం. 73, తూర్పు-పడమర: 30 అడుగులు లేదా 9.14 మీటర్లు, ఉత్తరం-దక్షిణం -30 అడుగులు లేదా 9.14 మీటర్లు. సరిహద్దులు కలిగిన నివాస ప్లాట్: ప్లాట్ నెం. 74 ఉత్తరం: ప్లాట్ నెం. 72, దక్షిణం: రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 74, పశ్చిమం: రోడ్డు. | | |
| 2 | 1. శ్రీ బోగల రవి వర్మ (రుణగ్రహీత), 2. శ్రీమతి బోగల మహాలక్ష్మి (సహ-రుణగ్రహీత) ఇరువురి నివాసం: 3/109-ఎ, కొట్టాలపల్లి , కొట్టాలపల్లి, విడపనకల్, రూరల్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్, భారతదేశం-515870. Loan No. KA/BLR/BLRY/A000000075. | 03.03.2025 & రూ.739106 (ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల నూట ఆరు రూపాయలు) | 12.06.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) యొక్క వివరణ- రిజిస్ట్రేషన్ జిల్లా అనంతపురం మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా ఉరవకొండ పరిధిలోని అనంతపురం జిల్లా, విడపనకల్ మండలం, కొట్టాలపల్లి గ్రామపంచాయత్ పరిధిలో, కొట్టాలపల్లి గ్రామం, వెల్పుమడుగు, ప్రజాపరిషత్ ఏరియా వద్ద ఉన్న సర్వే నెం. 325 గల భూమిలో ఏర్పడిన అస్సెస్‌మెంట్ నెం. 497, తూర్పు వైపు ఫేసింగ్‌తో డోర్ నెం. 3-109 గల ఖాళీ స్థలముతో ఇల్లు యావదాస్తి. ఈ క్రింది కొలతలు మరియు సరిహద్దులతో: కొలతలు: తూర్పు - పడమర: 36.2 అడుగులు లేదా 10.86 మీటర్లు మరియు ఉత్తరం - దక్షిణం: 36.2 అడుగులు లేదా 10.86 మీటర్లు. తూర్పు - పడమర: 29.2 అడుగులు మరియు ఉత్తరం - దక్షిణం: 16.4 అడుగులు. ఇందులో నిర్మించిన ప్రాంతం, మొత్తం 478.88 చదరపు అడుగులు. సరిహద్దులు:-తూర్పు: రోడ్డు, పశ్చిమం: బోగల సుంకన్న ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: బోగల సుంకన్న ఖాళీ స్థలము. | | |

తేదీ: 17.06.2025, ప్రదేశం: అనంతపురం సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# విజయవాడలో 72 అడుగుల మట్టి మహాగణపతి

- పూజా కార్యక్రమంలో పాల్గొన్న నటుడు సుమన్



**విజయవాడ, జూన్16(నినాదం న్యూస్):** విజయవాడలో 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటుకు పూనుకున్నారు. విజయవాడ లేబరు కాలనీ మైదానంలో డూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి మహాగణపతి విగ్రహ ఏర్పాటు కోసం సోమవారం శంకుస్థాపన చేశారు. ఇంతపెద్ద విగ్రహం మట్టితో చేయడం అభినందనీయమని సీనియర్ నటుడు సుమన్ అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నటుడు సుమన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మట్టితో మహాగణపతిని తయారు చేయడం స్ఫూర్తినీయమన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఎటువంటి విఘ్నాలు తలెత్తకుండా గణేశుని ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఎంపీ కేశినేని శివనాథ్ తనయుడు వెంకట్ మాట్లాడుతూ వినాయక చవితికి అందరూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి ప్రతిమలకు పూజ చేయాలన్న స్ఫూర్తిని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో డూండీ గణేష్ సేవా సమితి కలిగించిందన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటు చేసి భక్తుల మన్నను పొందామన్నారు. ఈ కార్యక్రమంలో డూండీ గణేష్ సేవా సమితి కమిటీ సభ్యులు గద్దం రవి, ముక్తేశ్వరరావు, సుబ్బారావు, కూటమి నాయకులు శివశర్మ లక్ష్మణరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాకాణి బెయిల్ పిటిషన్ వాయిదా



**నెల్లూరు, జూన్16(నినాదం న్యూస్):** క్వార్ట్జ్ అక్రమ తరలింపు వ్యవహారం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత కాకాణి బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడిరది. నెల్లూరు ఎస్సీ, ఎస్టీ మెజిస్ట్రేట్ కోర్టు విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి, అక్రమంగా క్వార్ట్జ్ ఖనిజాన్ని తవ్వి తరలించారంటూ మైనింగ్ అధికారి బాలాజీ నాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఫిబ్రవరి 16న పొదలకూరు పోలీసులు గోవర్ధన్‌రెడ్డిపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఎస్సీ, ఎస్టీ చట్టం సెక్షన్లను కూడా కేసులో జోడిరచారు. ఈ కేసులో కాకాణి నాలుగో నిందితుడి (ఏ4)గా ఉన్నారు.

# టీటీడీ ప్రతిష్ట మరింత పెంచేలా ఢిల్లీ ఎస్వీ కళాశాల


- టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు



**తిరుమల, జూన్16(నినాదం న్యూస్):** టీటీడీ ప్రతిష్టను మరింత పెంచేలా ఢిల్లీ వేంకటేశ్వర కళాశాలను రూపొందించాలని అధికారులను టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహంలో టీటీడీ ఈవో జె. శ్యామలరావు, గవర్నింగ్ బాడీ సభ్యులతో సోమవారం 155 వ గవర్నింగ్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్వీ కళాశాల గవర్నింగ్ బాడీ చైర్మన్ గా బీఆర్ నాయుడు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గవర్నింగ్ బాడీ చైర్మన్ గా ఎంపికైన టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడును అభినందించారు. ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా టీటీడీ నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర కళాశాలలో అవసరమైన మౌలిక సదుపాయాల పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని బీఆర్ నాయుడు సూచించారు. ఎస్వీ కళాశాలలో తెలుగు విద్యార్థులకు అడ్మిషన్ల కోటాలో ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తరాది వైపున ఉన్న టిటిడి ఆలయాలలో, ఢిల్లీలోని ఎస్వీ కళాశాలకు ఇంజనీరింగ్ పనులు చేపట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా ఇంజనీరింగ్ ఈఈ విభాగాన్ని ఏర్పాటు చేయాలని టిటిడి ఈవో జె. శ్యామలరావుకు టీటీడీ చైర్మన్ సూచించారు. ఎస్వీ కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగ పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేలా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు ఉపాధికి అవకాశం ఉన్న వృత్తిపరమైన కోర్సులను ప్రవేశ పెట్టాలని సూచించారు. కళాశాలలో పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, ఇంజనీరింగ్ మరమ్మతులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కాలం చెల్లిన భవనాల స్థానంలో భవనాల పునర్నిర్మాణం, ఆడిటోరియం మరమ్మతులు, ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా నూతన టెక్నాలజీతో కళాశాల ప్రవేశంలో మరింత ఆకర్షణీయంగా ఉండేలా మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు. కళాశాలకు సంబంధించిన పలు అంశాలను ప్రిన్సిపాల్ డా. వఝుల రవి టిటిడి చైర్మన్, ఈవోల దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో ఢిల్లీలో నిర్వహించనున్న గవర్నింగ్ బాడీ సమావేశం నాటికి కళాశాల అభివృద్ధి పనులపై పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని అధికారులను చైర్మన్ కోరారు.

# జగన్‌కు బిగ్ షాక్..

- సత్తెనపల్లి పర్యటనకు నో పర్మిషన్



**అమరావతి, జూన్16(నినాదం న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి సత్తెనపల్లి పర్యటనకు ముందు బిగ్ షాక్ తగిలింది. శాంతి భద్రతల దృష్ట్యా పల్నాడు జిల్లా పోలీసులు కీలకనిర్ణయం తీసుకున్నారు. జగన్ సత్తెనపల్లి పర్యటనకు అనుమతి నిరాకరించారు. తాము అడిగిన విధంగా పత్రాలు సమర్పిస్తే సత్తెనపల్లి పర్యటనకు అనుమతిచ్చే అంశంపై ఆలోచిస్తామని పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. కాగా ఈ నెల 18న సత్తెనపల్లిలో పర్యటించేందుకు జగన్ మోహన్ రెడ్డి షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈ మేరకు స్థానిక వైసీపీ నాయకులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధినేత పర్యటనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో వైసీపీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ అధినేతకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందనే అక్కసుతో టీడీపీ నాయకులే పోలీసులతో ఇలా చేయిస్తున్నారంటూ ఆరోపణలు చేస్తున్నారు. అయితే అన్ని పత్రాలు పోలీసులకు ఇచ్చి అనుమతి తీసుకోవాలని టీడీపీ నేతలు సూచిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం జగన్ బుధవారం పర్యటన ప్రకటించారు. మరి మంగళవారం వైసీపీ నేతలు అన్ని పత్రాలు సమర్పిస్తారేమో చూడాలి.

# గుంతలోకి దిగి ఇద్దరు బాలల మృతి

**పార్వతీపురం, జూన్16(నినాదం న్యూస్):** చేపలు పట్టేందుకు గుంతలోకి దిగి ఇద్దరు బాలికలు మృతి చెందిన దుర్ఘటన పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. కురుపాం మండలం ఉరిడి పంచాయతీ బొడ్డమానుగూడ గ్రామ సమీపంలో ఇటుకలు తయారీ కోసం తవ్విన ఓ భారీ గుంత ఉంది. చేపలు పట్టడం కోసం మండంగి జెస్సిక(8), బిడ్డిక సునంద (10) అందులోకి దిగారు. గుంతలోని బురదలో చిక్కుకొని ఊపిరాడక ఇద్దరూ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఇరువురు కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకొని బోరున విలపించారు. లంకాజోడు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో జెస్సిక 5వ తరగతి, బిడ్డిక సునంద 7వ తరగతి చదువుతున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు.

# ఎమ్మెస్‌లో అమలాపురం అమ్మాయి టాపర్

**అమలాపురం, జూన్16(నినాదం న్యూస్):** అమెరికా వాషింగ్టన్ విశ్వ విద్యాలయానికి చెందిన ఫాస్టర్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి అమలాపురం అమ్మాయి చావలి శ్రీకావ్య ఎమ్మెస్ డిగ్రీలో టాపర్‌గా నిలిచింది. ఆమె కోనసీమ సైన్స్ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ సీవీ సర్వేశ్వరశర్మ మనమరాలు. అమెరికాలోని ఆ స్కూల్‌లో శనివారం జరిగిన కాన్వకేషన్‌లో శ్రీకావ్యకు ఎమ్మెస్ డిగ్రీతోపాటు మాస్టర్ ఆఫ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ డిగ్రీ ప్రదానం చేశారు. శ్రీకావ్య ఇప్పటికే వివిధ దేశాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్స్ చేసింది. హైదరాబాద్ జేఎన్టీయూ నుంచి ఎంటెక్, స్వీడన్ లబెకింజ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి టెలీ కమ్యూనికేషన్స్ సిస్టమ్‌లో ఎమ్మెస్ డిగ్రీ చేసింది. కోచ్ కోడ్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ నుంచి ఎంబీఏ చేసింది. ఈ ఇనిస్టిట్యూట్‌లో శ్రీకావ్య ఆటోమేషన్ ఆఫ్ క్లౌడ్ హోస్టెడ్ అప్లికేషన్స్ అనే పరిశోధనా పత్రాన్ని సమర్పించింది. ఈమె స్పోర్ట్స్‌లో కూడా విజేత. జాతీయ స్థాయి ఎయిర్ రైఫిల్ షూటర్‌గా, తెలంగాణ రాష్ట్రం నుంచి అఖిల భారత పది వీరీటర్ల మహిళా షూటింగ్ చాంపియన్ షిప్ గెలుచుకుంది.

# జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు చిత్రవిచిత్రమైన ఆంక్షలు

**గుంటూరు, జూన్16(నినాదం న్యూస్):** జగన్ పల్నాడు జిల్లా పర్యటనకు పోలీసులు చిత్రవిచిత్రమైన ఆంక్షలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు అని వైసీపీ మాజీమంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. పోలీసుల వేధింపులకు ఆత్మహత్యకు పాల్పడ్డ వైసీపీ కార్యకర్త నాగ మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించ నున్నారు. ఆయన పర్యటనకు అనుమతి తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు.. జగన్ ఇంట్లో నుంచి బయటకు వస్తే ఊరుకోం అనేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పొదిలి పర్యటనలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళ్లారు.. అక్కడ నలుగురు మహిళల్ని పెట్టి నల్ల బెలూన్లతో జగన్ కి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు.. వాళ్ళే రాళ్ళు వేసి మావాళ్ళ వీరీద కేసులు పెట్టారు అని అంబటి రాంబాబు ÷ర్ అయ్యారు.అయితే,పోలీసుల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పేందుకు జగన్ వస్తున్నారని మాజీమంత్రి అంబటి రాంబాబు తెలిపారు. జగన్ వెళ్తున్నారంటే అనేక మంది అనుసరిస్తారు.. వైఎస్సార్ బిడ్డగా జగన్ కోసం జనం వస్తారు.. పార్టీ కార్యకర్త మృతి చెందారు.. కాబట్టే వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శకు వెళ్తున్నారు.. ఇక, జగన్ బయటకు వస్తున్నాడంటే చంద్రబాబు, లోకేష్ భయపడుతున్నారు అని ఎద్దేవా చేశారు. మేం ఇన్ని పర్యటనలకు వెళ్ళాం.. ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ సమస్య వచ్చిందా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలు భగ్నం చేయాలనే కుట్రలు చేస్తున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. మిస్టర్ లోకేష్, మిస్టర్ చంద్రబాబు అధికారం ఉంది కదా అని వీరీ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు అని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఓ పక్క కేసులు పెడతారు.. మాపైనే దాడులు చేస్తారు.. ప్రజాస్వామ్యంలో ఎన్నాళ్లు సాగుతుందో మేము చూస్తామని అన్నారు. వీరీరు చేసిన వాగ్దాన భంగాలు ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాం.. వీరీరు ఎన్నాళ్లు అనిచి వేస్తారో మేము చూస్తామని తెలిపారు. జగన్ కు ప్రజల్లో జనాదరణ పెరుగుతుంది.. ఇప్పటి వరకు చంద్రబాబు వెన్నుపోటు మంచితనాలు చాలా చూశాం.. భయపడితే రాజకీయాలు చేయలేం అని మాజీ మంత్రి అంబటి రాంబాబు చెప్పుకొచ్చారు.

# ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో జాప్యం వద్దు

- పజావాణి దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



.నల్లగొండ ప్రతినిధి, నినాదం న్యూస్: ప్రాధాన్యత పథకాల అమలులో జాప్యం చేయవద్దు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరిం చారు. ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ మాత్రమే కాకుండా ,గ్రామాలలో అంగన్వాడి, ఆయా, ఆశ వర్కర్ల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహార పంపిణీ, గర్భిణీ స్త్రీలకు నిరంతర పరీక్షలు, చికిత్స , తదితర అంశాలను చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అనారోగ్యంతో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి కి వచ్చేవారు అనారోగ్యం ముదిరి చివరి నిమిషంలో రాకుండా ముందే వచ్చే విధంగా అవగాహన కల్పించాలని డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ మాతృ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్ చంద్రశేఖర్ లకు సూచించారు. త్వరలోనే రాష్ట్ర రవాణా,బి సి శాఖ మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష నిర్వహించనున్నందున సంబంధిత అధికారులు సమాచారంతో సమీక్షకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు . టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాల పనులపై సమీక్షించారు. భవిత కేంద్రాల ఆధునీకరణలో భాగంగా చేపట్టిన మరమ్మతు పనులు, రైలింగ్ ,ర్యాంపు , ఆక్టివిటీ రూమ్ ఇతర సివిల్ పనులనువెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. భవిత కేంద్రాలకు సరఫరా చేసిన మెటీరియల్ ను భవిత కేంద్రాల ఇన్చార్జి అధికారులు జాగ్రత్తగా అన్ని ఉన్నాయో లేదో తనిఖీ చేసుకొని తీసుకోవాలని, అన్ని సక్రమంగా ఉన్నట్లు సంతకం చేయాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఇన్చార్జి డి ఆర్ ఓ వై. అశోక్ రెడ్డి, డీఆర్డిఓ శేఖర్ రెడ్డి, గృహనిర్మాణ పిడి రాజ్ కుమార్ ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

### ఇందిరమ్మ ఇండ్లకు

# ముగ్గులు పోసిన ఎమ్మెల్యే దొంతి



.నర్సంపేట, జూన్ 16(నినాదం న్యూస్): నర్సంపేట నియోజకవర్గం లోని దుగ్గొండి, మండ లం తిమ్మంపేట,మహ్మదాపురం, నల్లబెల్లి మండలం లోని గ్రామాలలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇందిరమ్మ ఇండ్లకు సోమవారం భూమి పూజ చేసి ముగ్గులు పోయడం జరిగింది. లబ్ధిదారులు ఎమ్మెల్యే మాదవరెడ్డికి శాలువా సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,తోకల శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల తిరుపతి రెడ్డి, ఇస్తారి శేఖర్ గౌడ్, జిల్లా మునిందర్,బత్తిని మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాకయ్య ఆకస్మిక మరణం పేదలకు తీరని లోటు



.నర్సంపేట, జూన్ 16(నినాదం న్యూస్): ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ సభ్యుడు కుక్కల యాకయ్య ఆకస్మిక మరణం పేద ప్రజల ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని జ్యోతిబసు నగర్లో కుక్కల యాకయ్య అనారోగ్యంతో ఆకస్మికంగా ఆయన స్వగృహంలో చనిపోవడం జరిగింది. ఆయన మృతదేహాన్ని సందర్శించి పార్టీ ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కుక్కల యాకయ్య పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడిగా,నర్సంపేట పట్టణ నాయకుడిగా పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎర్ర జెండా పట్టి నిరంతరం పరితపించి పోరాటం చేశాడాన్నారు. యాకయ్య నిస్వార్థ జీవి అని ఆయన లేని లోటు పార్టీకి ప్రజా ఉద్యమాలకు ఎనలేని లోటన్నారు. ఆయన ఆశయ సాధనకు,కష్టజీవుల సమస్యల పరిష్కారానికి సమ సమాజ స్థాపనకు,ప్రతి కార్యకర్త సభ్యుడు కృషి చేయాలని రమేష్ పిలుపు నిచ్చారు.

ఈ సందర్భంగా కుక్కల యాకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన మృతి సంతాపంగా మౌనం పాటించి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు, వంగల రాగసుధ యుపిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న,డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి,జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు ఎండి మాశూక్, డివిజన్ కమిటీ సభ్యులు మోటం సురేష్, బండారి మల్లేశం, జ్యోతిబస్ నగర్ కాలనీవాసులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాత సుఖీభవ అవార్డు అందుకున్న స్విమ్మర్ రాజు



.వరంగల్ జూన్ 16(నినాదం న్యూస్ ) : వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)రక్తదాత సుఖీభవ అవార్డు- 2025 అందుకున్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా 15 జూన్, 2025 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా టౌన్ హాల్ నందు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ - నెల్లూరు వ్యవస్థాపక అధ్యక్షులు కె. మురళి మోహన్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో అత్యధికంగా రక్తదానం చేసిన వారికి, రక్తదానం పై అవగాహన కల్పిస్తూ, అత్యధికంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన రక్తదాతలకు " రక్తదాత సుఖీభవ అవార్డు - 2025 పేరుతో అవార్డులు అందజేశారు. కాగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో, వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వు ఏ.ఆర్ 2009 బ్యాచ్ (వరంగల్ సిటీ గార్డ్)లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)రక్తదాత సుఖీభవ అవార్డు 2025 అందుకున్నారు. ఈసందర్భంగా అవార్డు గ్రహిత రాజు మాట్లాడుతూ 2005వ సంవత్సరం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖానాపురం లో ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ చదువుకుంటున్న రోజులలో తేదీ. ఆగష్టు 28 2005 రోజున ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ లో మొట్ట మొదటి సారి రక్తదానం చేయడం జరిగిందన్నారు. రక్తం దొరకకుండా ఎవరు ఇబ్బంది పడొద్దు. ఎవరు కూడా రక్తం దొరకకుండా చనిపోకూడదు అనే ముఖ్య ఉద్దేశంతో " రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ" నేను ఈ రక్తదాన చైతన్య కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. 2005 సంవత్సరం నుండి నేను ఇప్పటి వరకు 37సార్లు (ఓ పాజిటివ్) రక్తదానం చేయడం జరిగింది. 2005 సంవత్సరం నుండి యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా నేను 5 రాష్ట్రాలు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, హర్యానా) రాష్ట్రాలలో (వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా) 1,00,000 మందికి పైగా యువత కు రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా వివిధ అత్యవసర సమయంలో ఉన్నవారికి 18,154 మందికి, రక్తదాతల సహకారంతో ఉచితంగా రక్తాన్ని అందించడం జరిగింది. అత్యవసర సమయంలో ఉన్న వారికోసం మరియు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకు 71 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కరోన (కోవిడ్ - 19) అత్యవసర సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి 235 మందికి ప్లాస్మా అందించడం జరిగింది. .ఇందులో భాగంగా రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ గత 20 సంవత్సరాలుగా రక్తదానం పై యువతకు అవగాహన కల్పిస్తున్న వరంగల్ పోలీస్ కానిస్టేబుల్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) అవార్డుకి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇచ్చిన అందే శ్రీనివాసులు, షేక్ రియాజ్ భాష, కరెస్పాండెంట్ చిల్లర శశిధర్, లయన్ డాక్టర్ ఎస్.రామచంద్రరావు, డాక్టర్ నటరాజన్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె. మురళి మోహన్ రాజు చేతుల మీదుగా "రక్తదాత సుఖీభవ అవార్డు - 2025" శాలువా, పూలమాల, మొమెంటో, కిరీటదారణతో ఘనంగా సత్కరించారు. ఈ అవార్డును రక్తదాతలకు అంకితం అందిస్తూ, అదేవిధంగా ఈ సందర్భంగా నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ నన్ను ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, వరంగల్ పోలీస్ శాఖకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు, రక్తదాతలకు నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గంజాయి సేవించి విక్రయిస్తున్న యువకులు అరెస్ట్

- నిందితుల వద్ద నుండి 1.900 కిలోల విలువగల గంజాయి, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం



.కోదాడ,జూన్ 16(నినాదం న్యూస్): గంజాయి విక్రయిస్తూ సేవిస్తున్న నలుగురు యువకులను అనంతగిరి పోలీసులు అరెస్టు చేశారు. కోదాడ రూరల్ సీఐ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి వివరాలను వెల్లడించారు... సోమవారం అనంతగిరి గ్రామ శివారులో గల చాకలి గట్టు వద్ద నలుగురు వ్యక్తులు గంజా తీసుకుంటున్నారు అనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై వారి సిబ్బంది వెళ్లి తనిఖీలు చేశారు. అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కనగాల సతీష్ నుండి ఒక కేజీ, అనంతగిరి గ్రామానికి చెందిన షేక్ సైదాబాబు నుండి 300 గ్రాముల, నడిగూడెం మండలం (ప్రస్తుతం అనంతగిరి) చెందిన బడేటి వెంకటేష్ నుండి 300 గ్రాములు, అనంతగిరి గ్రామానికి చెందిన చెవుల శ్రీకాంత్ వద్ద నుండి 300 గ్రాముల గంజా దొరికినది.. వీరు ఈ గంజాయిని కొంతమేర సేవించి మిగిలినది విక్రయిస్తున్నట్లుగా తెలిపారు.. వీరి వద్దనుండి మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు.నలుగురు ఒకరికొకరు స్నేహితులు కావడం గత కొంతకాలముగా వీరు రహస్యంగా గంజాయి కొనుగోలు చేసి, సేవించడం అవసరం నిమిత్తం లాభం చూస్కొని అమ్మడం చేస్తున్నారు. ఈ క్రమంలో వీరికి ఒకరి ద్వారా మరోకరికి గంజాయి కి సంబందించి పాత నేరస్థుడైన మిర్యాలగూడెం గ్రా మానికి చెందిన బాను ప్రకాష్ అను వ్యక్తి పరిచయం అయి. అతని ద్వారా గంజాయిని వీరు నలుగురు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 8వ తారీఖున ఖానాపురం గ్రామా నికి చెందిన కనగాల సతీష్ కు, భాను ప్రకాష్ ఫోన్ చేసి తాను గంజాయి కొనుగోలు నిమిత్తం మల్కా నగిరి లో ఉన్నానని, తిరుగు ప్రయాణంలో కలుస్తాన ని చెప్పడం జరిగింది. ఈ నెల 11వ తారీఖున వారు ఎప్పుడూ కలుసుకొనే అనంతగిరి గ్రామ శివారులో గల చాకలి గట్టు కలుసుకొని, బాను ప్రకాష్ వద్ద నుండి మొదటి వ్యక్తి కేజీ గంజాయిని రూ. పదివేలకు కు, మిగిలిన ముగ్గురు తలా 300 గ్రాముల గంజాయిని తలా రూ. 3 వేలకు కు కొనుగోలు చేసి, అక్కడే గట్టు వద్ద గల రాళ్ళ మధ్యలో దాచి పెట్టినారు. మిగిలిన గంజాయిని తీసుకొని అదే రోజు భాను ప్రకాష్ మోటార్ సైకల్ పై తిరిగి వెళ్ళి పోవడం జరిగింది. ఈ క్రమంలోనే సోమవారం మధ్యాహ్నం పై తెలిపిన నలుగురు, వారు దాచి పెట్టిన గంజాయిని తీసుకోనీ త్రాగడానికి వెళ్లుచున్నారని నమ్మదగిన సమాచారంపై పట్టుబడి చేసి వారిపై కేసు నమోదు చేయనైనది. ప్రస్తుతం భానుప్రకాశ్ పరారీలో ఉన్నాడు. గంజాయి విలువ 47,500 రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ స్పెషల్ టాస్క్ లో కోదాడ రూరల్ సీఐ జి. రజితా రెడ్డి సారధ్యంలో ఎస్సై నవీన్ కుమార్, కానిస్టేబుల్ నిరంజన్, సతీష్, శ్రీను నరసింహ లు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





### -కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

.కోదాడ,రూరల్,జూన్ 16(నినాదం న్యూస్): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ మండలం దొరకుంట, చిమిరియాల గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. మొదటగా దొరకుంట గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే గ్రామ కాంగ్రెస్ నాయకులు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ పాలకి అర్జున్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్జున్ గ్రామానికి పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసి కొనియాడారు. నిరంతరం గ్రామ ప్రజల అభివృద్ధికి పాటుపడ్డ వ్యక్తి అర్జునుని తప్పనిసరిగా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం చిమిరియాల గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పంచాయతీ భవనాలను తొలగించి నూతన భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ఎక్కడ వెనకడుగు వేయడం లేదని గ్రామాలలో నాయకులు అభివృద్ధి కోసం నిధులు అడిగిన వెంటనే మంజూరు చేస్తున్నామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ పూర్తిస్థాయిలో స్థానాలను కైవసం చేసుకుంటుందని కార్యకర్తలు నాయకులు సంసిద్ధంగా ఉండాలని ఆమె సూచించారు. అనంతరం అదే గ్రామంలో నిర్వహిస్తున్న భూభారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. భూభారతి నూతన చట్టంతోటే గ్రామాలలో గత కొన్ని ఏండ్లుగా పెండింగ్లో ఉన్నటువంటి భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, జిల్లా గ్రంధాలయ అధ్యక్షుడు వంగవీటి రామారావు, తాసిల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో రామచంద్రరావు, చిమిర్యాలపిఎసిఎస్ చైర్మన్ కొత్త రఘుపతి మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, కొత్త గురవయ్య, పాలకి సురేష్, కొండాపూర్ణ, గద్దెల వెంకటేశ్వర్లు,హనుమంతరావు, గద్దె నరేందర్, మాజీ సర్పంచ్ కొండా శైలజ, ఎర్రమల బెంజిమెన్, శరబ య్య, ముంద్ర రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## పూరి గుడిసెలో ఉన్న నిరుపేదరాలికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి



.వనపర్తి ప్రతినిధి, జూన్ 16 (నినాదం న్యూస్) వనపర్తి పట్టణంలోని 6వ వార్డులో చాటలు, బుట్టలు, పోరకలు అల్లుతూ జీవనం కొనసాగిస్తున్న నిరుపేద ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన బాలమ్మ కు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సామాజిక కార్యకర్త, 6వ వార్డు యువ నాయకుడు గౌనికాడి యాదయ్య విజ్ఞప్తి చేశారు. ఈ నిరుపేద కుటుంబం గుడిసెలో సుమారు 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని, ఏ ఒక్క రాజకీయ నాయకుడు ఇప్పటివరకు ఈ కుటుంబం గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రాజకీయ నాయకుడు వచ్చి వీరి ఇంటిదగ్గర భోజనం చేసి ఫోటోలు దిగి వెళ్ళాడు గానీ నేటి వరకు కూడా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ స్పందించి పూరి గుడిసెలో నివాసం ఉంటున్న బాలమ్మ ఇందిరమ్మ ఇంటికి పెట్టుకున్న దరఖాస్తును పరిశీలించి ఆమెకు వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గౌనికాడి యాదయ్య కోరారు

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

.వనపర్తి ప్రతినిధి, జూన్ 16 (నినాదం న్యూస్) తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి ఉద్యమకారులను ఆత్మగౌర వంతో బ్రతికేందుకు తోడ్పాటు నందించాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు యంఏ. ఖాదర్ పాష డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ కు రాష్ట్ర సాధన ఉద్యమకారుల సంక్షేమంపై ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర సాధనలో సకల జనులు నిస్వార్థంగా త్యాగ నిరతితో దశాబ్దాల పాటు చేసిన పోరాట ఫలితంగానే రాష్ట్ర ఏర్పడిందన్నారు. తెలంగాణ కొరకు ఆరు దశాబ్దాల పాటు సాగిన తొలిదశ, మలిదశ ఉద్యమాల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని, దాదాపు 1300 మంది బలిదానా లకు పాల్పడ్డారని గుర్తు చేశారు. ఇంత ఘనమైన చరిత్రను గత పదేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే విస్మరించిందని, దీని ఫలితంగా ఉద్యమకారులు ఆర్థికంగా, గుర్తింపు లేక మానసి కంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారుల గౌరవాన్ని ఇమిడింప చేస్తామని, ఉద్యమకారుల సంక్షేమానికి తోడ్పాటునందిస్తామని ఇచ్చిన హామీ ఎంతో ధైర్యాన్ని, ఆనందాన్ని ఇచ్చిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్య మకారులు ఆత్మగౌరవంతో బతికేందుకు సహకరిం చాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.

## ములుగు డీఈఓ ఆఫీస్‌లో ఏసీబీ దాడులు




- పట్టుబడ్డ డీఈఓ జూనియర్ అసిస్టెంట్
- రూ.20వేలు తీసుకుంటూ పట్టుబడిన వైనం

.జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్): విద్యా వ్యవస్థను గాడిలో పెట్టి ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలువాల్సిన జిల్లా విద్యాధికారి లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయిన సంఘటన ములుగు జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యా శాఖ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు చేసి లంచం తీసుకుంటుండగా డీఈఓ, జూనియర్ అసిస్టెంట్‌లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రీపోస్టింగ్ కోసం డబ్బులు డిమాండ్ చేసినట్లు నిర్ధారణ కావడంతో డీఈఓ పానిని, జూనియర్ అసిస్టెంట్ దిలీప్ లను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసిన సంఘటన జిల్లాలో కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే...కన్నాయి గూడెం మండలానికి చెందిన ఓ ఉపాధ్యాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదం నుంచి కోలుకొని విధుల్లో చేరేందుకు రీపోస్టింగ్ కోసం డీఈఓ కార్యాలయాన్ని సంప్రదించాడు. అయితే ఈ ప్రక్రియను ముందుకు సాగించేందుకు డీఈఓ పానిని రూ. 15వేలు, జూనియర్ అసిస్టెంట్ దిలీప్ రూ. 5వేలు లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బాధిత ఉపాధ్యాయుడు ఏసీబీ అధికారులను సంప్రదించి విషయం చెప్పారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు సోమవారం డీఈఓ ఆఫీస్‌లో చేపట్టిన బాహ్య తనిఖీల్లో డబ్బులు తీసుకుంటున్న సమయంలో ఇద్దరు అధికారులను అడ్డంగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి మొత్తం రూ. 20వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు.

### అన్నారంలో అమ్మమాట..

# అంగన్‌వాడీ బాట



. మహాదేవపూర్ జూన్ 16, (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం అన్నారం గ్రామంలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్నినిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగరాణి హాజరై 5 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాలను పంపించాలని తల్లులకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అభ్యసన మూలాలు అమర్చడం, సామగ్రినీ అమర్చడం పిల్లల స్నేహ పూరిత వాతావరణాన్ని కల్పించేలా సెంటర్‌ను. తీర్చిదిద్దుకోవడం, పోషకాహార కిచెన్ గార్డెన్ ను అభివృద్ధి చేసుకుని సరైన పోషకాలను అందిస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ బడిబాట ర్యాలీ నిర్వహించి అంగన్‌వాడీ కెంద్రాలలో ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా పూర్వ ప్రాథమిక విద్య అందించడం జరుగుతుందని అవగాహన కల్పించారు. అనంతరం శ్రీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి స్వరూప, శ్రీలత, సుశీల, ఆయాలు గౌరక్క, దేవిక పాల్గొన్నారు.

## కాశిపాక రాజేష్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కరీంనగర్,జూన్ 16(నినాదం న్యూస్) : ఇటీవల టిపిసిసి ప్రకటించిన కార్యవర్గంలో పీసీసీ జనరల్ సెక్రెటరీగా నియమితులైన కాశిపాక రాజేష్ తొలిసారి పర్యటన సందర్భంగా జిల్లాకు చెందిన పార్టి శ్రేణులు ఘనస్వాగతం పలికారు. డీసీసీ కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల కిషన్, మూల జైపాల్, జొన్నాల రమేష్ బట్టు రాజేందర్ పూల బొకెలు,శాలువాలతో సన్మానించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, కాశిపాక రాజేష్ కు టీపీసీసీ కార్యవర్గంలో జనరల్ సెక్రెటరీగా అవకాశం ఇవ్వటం సంతోషకరమన్నారు. రాబోయే కాలంలో ఆయన మరిన్ని పదవులు అధిరోహించాలని వారు కోరారు.

## నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న పీఏసీ చైర్మన్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ డివిజన్, శేరిలింగంపల్లి డివిజన్ లలో రూ.1 కోటి 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజి నిర్మాణం పనులకు నేడు ఉదయం 10 గంటలకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్ యాదవ్, జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు ఆదివారం ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ముందుగా శ్రీ రాంనగర్ ఏ బ్లాక్ కాలనీలో రూ.55 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి నిర్మాణం పనులు, రాఘవేంద్ర కాలనీలో రూ.50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులు అలగే మసీదు బండ సుమధుర హారిజన్ లో రూ.55. లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. కొండాపూర్ డివిజన్, శేరిలింగంపల్లి డివిజన్ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, పాత్రికేయ మిత్రులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు తప్పకుండా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# సమిష్టి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- శివానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు
- తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన

**జిన్నారం/పటాన్‌చెరు, జూన్ 16 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతో పాటు స్థానిక పరిశ్రమల సహకారంతో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మండలం శివానగర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 50 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అదరపు తరగతి గదుల నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్పోరేట్ సంస్థల సహకారంతో



ఆధునిక వసతులతో నూతన పాఠశాలల భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాల కోసం. శివానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరో రెండు అదరపు అంతస్తుల నిర్మాణానికి న్యూ ల్యాండ్ పరిశ్రమ కోటి రూపాయలు



అందించేందుకు అంగీకరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, న్యూ ల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు డి.వి.రెడ్డి, రాజు, గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ప్రారంభం

**నాచారం, జూన్ 16 (నినాదం న్యూస్) :** చర్లపల్లి డివిజన్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారంభించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజారోగ్యము మరియు పారిశుద్ధ్య విషయంలో కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చర్లపల్లి డివిజన్ లో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. డివిజన్ లోని అన్ని కాలనీల యందు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ మూడు రోజులు జరుగుతుందని తెలియజేశారు. చిన్న చర్లపల్లి, పెద్ద చర్లపల్లి, బి.యన్ రెడ్డి నగర్, వాసవి శివ నగర్, ఇందిరానగర్ కాలనీల యందు వీధులను శుభ్రం చేసి ప్రత్యేక వాహనాల ద్వారా చెత్తను మరియు గ్రీన్ వేస్ట్ తొలగించడం జరిగిందని తెలిపారు. ప్రజలు చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా జిహెచ్ఎంసి ఆటో వారికే అందించడం ద్వారా వర్షాకాలంలో వచ్చే అంటువ్యాధులు, విష జ్వరాల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని ఇందుకు ప్రజలు సహకరించాలని తెలియజేశారు. ఇంటి పరిసరాలలో నీరు



నిలవకుండా దోమలు అభివృద్ధి చెందకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, యు. బి. డి సూపర్వైజర్ నరేష్, రామ్ కి సంస్థ సూపర్వైజర్ నవీన్ రెడ్డి, అనిల్, నరసింహారెడ్డి పారిశుద్ధ్య సిబ్బంది, జవాన్లు రాజన్, సుధీర్, ఎస్ ఎఫ్ ఏ లు, నరేష్, రాజ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న దూదుచౌహాన్

**మహేశ్వరం, జూన్ 16 (నినాదం న్యూస్) :** భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, మైసిగండి మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్ స్థానిక నాయకులు సభ్యులతో కలిసి డిండి మండలం గ్రామం లతీఫూర్ కట్ట మైసమ్మ దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్టుగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం నిర్వహించిన అమ్మవారిని పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. ఆలయ అభివద్ధి భక్తుల సహకారంతో జరుగుతుందన్నారు. అమ్మవారిని ఆశీర్వాదంతో నిత్యంపూజ పునస్కారాలు జరుగుతునే ఉంటాయన్నారు. అనంతరం స్థానిక



భక్తులు వారి కి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్చారణలతో పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత చింతన అలవర్చుకోవాలని దైవ మార్గంలోని సన్మార్గం ఉంటుందని లోక కళ్యాణం కోసం నిర్వహించిన అమ్మవారు. పాలభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. అమ్మవారిని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఆలయ అభివృద్ధి భక్తుల సహకారంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అమ్మవారిని ఆశీర్వాదంతో నిత్యం పూజ పురస్కారాలు జరుగుతూనే ఉంటాయన్నారు నేటి ఆధునిక ప్రపంచంలో దూరా లోచన కు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని, భక్తుని చేరుకోవాలని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు ప్రపంచ దేశాల తెలంగాణ రాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ పండుగ సందర్భంగా ప్రత్యేక శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన నాయకులు వి. మదన్ లాల్ నాయక్, కడ్తాల్ మండలం జనసేన అధ్యక్షులు జాటోత్ సరియ నాయక్, భారత్ గోర్ బంజారా సేవ సమితి తెలంగాణ రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ స్థానికులు భక్తులు, పెద్దలు అభిమానులు ప్రధాన అర్చకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగార్జున నగర్ కాలనీలో పర్యటించిన బొంతు శ్రీదేవి యాదవ్

**నాచారం, జూన్ 16 (నినాదం న్యూస్) :** నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు యావపురం రవి విజ్ఞప్తి మేరకు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బొంతు శ్రీదేవి యాదవ్ కాలనీలో ఏఈ స్వరూప, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ లతో కలిసి పర్యటించారు. కాలనీలోని వివిధ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని రోడ్డు నెంబర్ 1 బీటీ రోడ్డు పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. కాలనీలోని దెబ్బతిన్న మిగతా అంతర్గత రోడ్లను త్వరలో పునర్ నిర్మిస్తామన్నారు. అత్యవసరంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండడానికి ప్రస్తుతానికి అవసరమైన చోట పాట్ హోల్స్ ను పూడిచి, ప్యాచ్ వర్క్ చేయాలని అధికారులను సూచించారు. వీధి దీపాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోపాల్ యాదవ్, మహేందర్ గౌడ్, శ్రీశైలం, సాదిక్, నాగరాజు, సాయి వివేక్, వెంకటేష్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిల్ల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, కాసుల పోచయ్య గౌడ్, శ్రీకాంత్ యాదవ్, రఘు గౌడ్, మహిళా నాయకురాలు నీరజ తదితరులు పాల్గొన్నారు.



# మహా ధర్నాను జయప్రదం చేయండి

- న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ
- హాజరైన రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు

**జవహర్‌నగర్, జూన్ 16 (నినాదం న్యూస్):** ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా జూన్ 17వ తేదీ మంగళవారం రోజున హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద గల ధర్నా చౌక్ లో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ అంబేద్కర్ చౌరస్తాలో న్యూ డెమోక్రసీ అనురాధ ఆధ్వర్యంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిహెచ్ దశరథ, సిపిఎం వెంకటాద్రి, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డి స్వరూప, బీఎస్పీ బిర్రు యాకస్వామి, ఇప్టు షేక్షావలి, సి ఎం ఎస్ అల్లూరి సావిత్రి, మల్లేష్, తెలంగాణ జన సమితి భద్రకాళి ఆంజనేయులు, రచయిత కవి ఎస్ కే మీరా, పీకే పరమేష్, పిడిఎఫ్ రవి చారి, క్రాంతి వెంకటాచారి, భవన నిర్మాణ కార్మిక సంఘం యాదయ్య, తదితరులు హాజరైనారు. అనంతరం అనురాధ మాట్లాడుతూ 2026 మార్చి చివరికల్లా మావోయిస్టు రహిత భారత్ మారుస్తామని బిజెపి ప్రభుత్వ అమానీయ రాజకీయ హత్యలకు పాల్పడుతుందని ఎండగట్టారు. అడవిలో ఉండే ఆదివాసీలను అంతమొందించే కుట్రలో భాగమే ఆపరేషన్ కగార్ అని మండిపడ్డారు. ఆపరేషన్ కగార్ తో కేంద్ర ప్రభుత్వం గత 17 నెలల్లో సుమారు 550 మందిని పొట్టన బెట్టుకున్నారని ఇలాంటి అమానుష చట్ట విరుద్ధమైన హత్యాకాండలను ఆపాలని హక్కుల సంఘాలు, బుద్ధి జీవులు, మేధావులు, సూచించినప్పటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం శాంతి చర్చలకు సిద్ధప సిద్ధపడకపోవడానికి తీవ్రంగా దుయ్యబట్టారు. రాజ్యాంగబద్ధహక్కుల పరిరక్షణలో భాగంగా జీవించే హక్కును కాపాడాల్సిన బీజేపీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా భౌతిక దాడుల వైపే మొగ్గు చూపడానికి ఖండించారు. అస్సాం మిజోరం త్రిపుర ఈశాన్య



రాష్ట్రాలతో అప్పటి పాలకులు జరిపిన చర్చల ప్రక్రియను ఎత్తిచూపారు. పాకిస్తాన్తో చర్చలు జరిపినట్టు ప్రభుత్వం సమాజంలో నెలకొన్న ఆర్థిక రాజకీయ సామాజిక సాంఘిక వివక్షతలు అసమానతలు దోపిడి పీడన వేత్తలకు వ్యతిరేకంగా మధ్య భారతదేశం లోని ఆదివాసి హక్కులు అటవీ చట్టాలను పరిరక్షణకు పోరాడుతున్న ఈ దేశ పౌరులైన మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని జరుగుతున్న మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శంకర్, దర్శనం యాదగిరి, ఎన్ నరసింహులు, ఎల్లయ్య, కుర్మయ్య, మల్లికా, న్యూ డెమోక్రసీ అరుణ, శివ బాబు, యాదయ్య, మాస్ లైన్ లక్ష్మిబాయి, పిఓడబ్ల్యు (విముక్తి) పెరక సునీత, సుప్రియరెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు. తదనంతరం పికేఎం పరమేష్, క్రాంతి వెంకటాచారి ఆపరేషన్ కగారుపై స్వయంగా రచించి ఆలపించిన గేయాలు ప్రజలకు ఉద్యమ సంస్థలకు చెందిన నేతలను కార్యకర్తలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.


## రాజామోని రాములు ముదిరాజ్‌కు కన్నీటి వీడ్కోలు



**మహేశ్వరం, జూన్ 16 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మండలం పరిధిలోని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలూరు గ్రామానికి చెందిన రాజా మోని రాజు ముదిరాజ్ పితృ రాజా మోని రాములు ముదిరాజ్ (88) కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న స్థానిక మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, మహేశ్వరం మండలం టిఆర్ఎస్ పార్టీ ఆంగోత్ రాజు నాయక్, పార్టీ సీనియర్ నాయకులు కే .చంద్రయ్య, జాన్ రెడ్డి, దేవాల నాయక్, విద్యాకర్, మంత్రి రాజేష్, తామస్ రెడ్డి, సయ్యద్ అది అలీ, ప్రభాకర్, కృష్ణ యాదవ్, శివ, తుమ్మలూరు పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు కార్యకర్తలు సభ్యులు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ శ్మశానవాటిక సమస్యలు పరిష్కరించాలి

- జోనల్ కమిషనర్‌తో కార్పొరేటర్ సమావేశం



**అల్వాల్, జూన్ 16 (నినాదం న్యూస్):** హిందూ స్మశాన వాటిక సమస్యను వెంటనే పరిష్కరించాలనికుకట్‌పల్లి జోనల్ కమిషనర్ శ్రీ అపూర్వ చౌహాన్ ఐఏఎస్ గారిని కలసి, మా 133వ డివిజన్‌లోని హిందూ శ్మశాన వాటిక స్మశానం కు సంబంధించిన వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించాను. సమస్యలన్నింటినీ వివరంగా వివరించగా, ఆయన ఎంతో ఆహ్లాదంగా వినడం జరిగిందీ మరియు తక్షణ చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ హామీ కార్పొరేటర్ తెలిపారు. ఈ సమావేశానికి శ్మశాన కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగిస్తున్న హత్యాకాండను వెంటనే ఆపాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి

**చేవెళ్ల, జూన్ 16(నినాదం న్యూస్):** ఆపరేషన్ ఖగార్ పేరిట కొనసాగుతున్న హత్యాకాండను వెంటనే ఆపాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి పేర్కొన్నారు. సోమవారంచేవెళ్లలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన ఇందిరా పార్కు వద్ద జరిగే మహా ధర్నాకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నియోజకవర్గం ఇన్చార్జి కే రామస్వామి హాజరై పార్టీ శ్రేణులతో కలిసి గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ ఖగార్ పేరిట 2024 జనవరి నుండి మావోయిస్టులను పనిచేసే పేరిట ప్రారంభించిన యుద్ధం ఆదివాసులతో పాటు మావోయిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు హత్యా కాండను కూడా సాగిస్తుంది గత 17 నెలల్లో చంపివేసిన దాదాపు 540 మందిలో మూడోవంతు పైగా ఆదివాసులే ఉన్నారు. అభివృద్ధి పేరిట రాజ్యాంగం చట్టాలలో పేర్కొన్న ఆదివాసుల హక్కులను కాలరాచి వేయడం జరుగుతుందని ప్రకృతి వనరులు ఖనిజ సంపదను స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు చేయటమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం ఈ అచ్చా ఖండన కొనసాగిస్తుందని ఈ హత్యాకాండను హాపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు కర్రెగుట్టల ప్రాంతాన్ని వేలాదిమంది సాయుధ బలగాలు చుట్టుముట్టి నిరాయుదులుగా ఉన్న వారిని కూడా 31 మందిని అతి దారుణంగా లొంగిపోతామన్నా కూడా వారిని అమానుషంగా తుపాకీ తూటాలతో బలి గున్నారు చనిపోయిన మావోయిస్టుల



మృతదేహాలను కనీసం చూడనీయకుండా వారి కుటుంబాలకు అప్పచెప్పకుండా దహన సంస్కారాలు కూడా సాయుధ బలగాలు దహనం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ఉగ్రవాద శత్రుదేశం అయినటువంటి పాకిస్తాన్ దేశ ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మాత్రం మోడీ గారికి మనసు వస్తుంది కానీ భారతదేశ పౌరులుగా పుట్టినటువంటి మావోయిస్టులతో మాత్రం చర్చలు జరపకుండా హత్యాకాండ చేయడం దుర్మార్గమని ఒక ప్రకటనలో తెలిపారు తెలంగాణ రాష్ట్రశాంతి చర్చల కమిటీ పిలుపుమేరకు రేపు ఇందిరాపార్క్ దగ్గర మహా ధర్నాను నిర్వహించడం జరుగుతుందని ఈ మహా ధర్నాకు ప్రజలు కవులు కళాకారులు రచయితలుప్రజాసంఘాల నాయకులు పార్టీ శ్రేణులు కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల లలిత శ్రీకాంత్ పెంటయ్య నరసింహులు యాదమ్మ రామయ్య తదితరులు పాల్గొన్నారు

## 50% ఫీజు రాయితీని జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ ఆదేశాలతో సర్క్యులర్ జారీ చేసిన జిల్లా విద్యాధికారి
- ఉత్తర్వుల కాపీని టీయూడబ్ల్యూజే యూనియన్‌కు అందజేసిన డీఈవో

**జవహర్‌నగర్, జూన్ 16 ( నినాదం న్యూస్):** 2025 - 26 విద్యా సంవత్సరానికి గాను జర్నలిస్టుల పిల్లలు ప్రైవేట్ , ఎయిడెడ్ విద్యా సంస్థల్లో 50% ఫీజు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ప్రధాన కార్యదర్శి ఉద్దండ వెంకట్ లు కోరారు. సోమవారం కలక్టర్ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ఆధ్వర్యంలో యూనియన్ నేతలు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు కలెక్టర్ స్పందించి సర్క్యులర్ జారీ చేయాలని డీఈఓ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాఅధ్యక్షులు అమరేందర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రైవేట్ పాఠశాలల నుండి 50 శాతం స్కూల్ ఫీజు రాయితీ కల్పిస్తున్నామని, ఈ ఏడాది కూడా జిల్లా కలెక్టర్ కు చేసిన ప్రాతినిధ్యం మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్లకు సర్కులర్ ఉత్తలు జారీ చేయడమే గాక ఫీజు రాయితీ అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు ఉత్తర్వుల కాపీని జర్నలిస్టు ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు నాగేంద్ర బాబు,శ్రీరాములు ,కిషోర్,నవీన్ చారి,రఘు,అరుణ్,శ్రీధర్ ,బుచ్చిరెడ్డి మజీద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ




**అల్వాల్, జూన్ 16 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణిలో పలు సమస్యలపై , వినతి పత్రాలు అందుకున్న డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్యంగా అంతర్గత రోడ్లు, ఇంద్రమ్మ ఇండ్లు, మౌలిక వసతులు కల్పించాలని డిప్యూటీ కమిషనర్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు ఈ శ్రీకాంతి ,సూపర్డెంట్ స్వామి నారాయణ ,డి ఈ రఘు పాల్గొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మల్లికార్జున గౌడ్, సురేందర్ రెడ్డి, లక్ష్మణ్, సతీష్ ఉన్నారు.

## మాలల హక్కులకై ఉద్యమిద్దాం

- మాల మాహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్



**చేవెళ్ల, జూన్16( నినాదం న్యూస్):** మాలాల హక్కులకోసం పోరాడాలని మలమాహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్ పేర్కొన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలో పల్లె పల్లెకు మాలల చైతన్య యాత్ర కరపత్రం మాల మహానాడు శంకర్పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాలల పై పక్షపాత వైఖరిని వీడాలి అన్నారు. కాబట్టి మాలలు ప్రతి గ్రామంలో చైతన్యం కావాలని గ్రామ కమిటీలు మరియు మండల కమిటీలు వెయ్యాలని రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులను మాలలు కోల్పోతున్నారు. ఒకవైపు మాలలపైన దాడులు పెరుగుతున్నాయి మరోవైపు మాలలపై విష ప్రచారం జరుగుతుంది. కాబట్టి మాలలంతా ఐక్యమై పోరాటానికి సిద్ధం కావాలని, ఉనికిని కోల్పోతున్న మాలలు మౌనంగా ఉంటే భవిష్యత్తులో పెద్ద ప్రమాదం ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మాలల సమస్యల పైన పోరాటానికి సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ బౌద్ధ, మాల మహానాడు శంకర్ పల్లి మండల అధ్యక్షుడు యన్ .వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎం. మల్లికార్జున ఉపాధ్యాయులు రాములు, అశోక్, మరియు శంకర్ , ఎం నరసింహులు, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ డివిజన్ బ్లాక్ అధ్యక్షుల నియామకానికి..
# విస్తృతస్థాయి సమావేశం

**కుత్బుల్లాపూర్, జూన్ 16 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీ , నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ , కుత్బుల్లాపూర్ జంట సర్కిల జి హెచ్ ఎం సి డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షుల నియామకానికి పార్టీ శ్రేణులతో అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కో -ఆర్డినేటర్లు పారిజాత నరసింహ రెడ్డి, దుర్గం భాస్కర్, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ ముఖ్య నేతలు సమిష్టి అభిప్రాయంతో అధ్యక్షులు నియామకానికి రంగం సిద్ధం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నర్సారెడ్డి భూపతి రెడ్డి



పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు మరియు మహిళ నాయకులు పాల్గొన్నారు.

### ప్రతి గడపకు
## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్
- ధర్మరాజు పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన
- ప్రభుత్వానికి రుణపడి ఉంటాం : లబ్ధిదారులు

**.జమ్మికుంట, జూన్ 16 (నినాదం న్యూస్):** పదేళ్ల తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను నెరవేర్చడం,అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమ వారం హుజురాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో 27 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 20 మంది లబ్ధిదారు లకు పట్టాల పంపిణీ చేశారు.తదుపరి పైలెట్ ప్రాజెక్టుగా ధర్మరాజ్ పల్లిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఇళ్లను పరిశీలిస్తున్న క్రమంలో లబ్ధిదారులు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. పదేళ్లుగా గుడిసేలో నివసిస్తూ వర్షా కాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు ప్రభుత్వం ఇళ్ళు ఇచ్చి ఆదు కుందని అన్నారు.గతంలో పెద్దపాప య్యపల్లి గ్రామంలో గుండేటి సరిత అనే మహిళ ఇళ్లు అకాల వర్షానికి కూలగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మాటఇచ్చారు

# తడి పొడి చెత్తను వేరు చేసి కార్మికులకు అందించాలి

- నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫూల్ దేశాయ్

**.కరీంనగర్, జూన్ 16(నినాదం న్యూస్):** నగరంలోని వ్యాపార సముదాయ, మద్యం దుకాణాల యజమానులు వెలువడే చెత్తను తడి పొడి చెత్తగా వేరు చేసి నగరపాలక సంస్థ వాహనాలకు అందించాలని కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగర పారిశు ద్యంలో బాగంగా సోమవారం రోజు కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ ఐఏఎస్ నగరంలో పర్యటించారు. ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల ప్రణాళిక కార్యక్రమ నేపథ్యంలో నగరంలోని లక్ష్మీనగర్, ఆదర్శనగర్, మంచి ర్యాల్ చౌరస్తా తదితర ప్రాంతాలను పారిశుద్యం అధికారులతో కలిసి తనిఖీ చేసి పరిశీలించారు. స్థానికంగా ఉన్న డ్రైనేజీలను కల్వర్టులను కూడ పరిశీలించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేస్తూ,ఆదేశాలు జారీ చేశారు. అనంతరం నగరంలో ఆదర్శనగర్ వద్ద మద్యం దుకాణా దారులు షాపు ఎదుట పరిసర ప్రాంతంతో పాటు డ్రైనేజీల్లో చెత్తను వేసినందుకు గాను రెండు షాపులకు జరిమానా విధించాలని ఆదేశించారు. కమీషనర్ ఆదేశాల ప్రకారం



సానిటేషన్ అధికారులు షాపుకి 10 వేల చొప్పన రెండు మద్యం దుకాణాలకు 20 వేల జరిమాన విధించారు. లక్ష్మీనగర్ లో ఓపెన్ స్థలంలో వర్షం నీరు నిలిచిన ప్రాంతాన్ని తనిఖీ చేశారు. ఖాళీ స్థలంలోని నీటిని కచ్చా నాలా ద్వారా తొలగించి స్థల యజమానికి జరిమానా విధించాలని ఆదేశించారు. నగర పరిశుభ్రత పై సూచనలు చేస్తూ అధికారులు సిబ్బంది కి ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ సమాట్లాడూ, వర్ష కాలంలో నగర ప్రజలు విషజ్వరాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. మీ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచు కోవాడంతో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. రోడ్లు, పరిసర ప్రాంతాల్లో చెత్త వేయడం పూర్తిగా నిషేధించడం జరగిందని నిబంధనలు అతిక్రమించి చెత్తను పరిసరాలు, డ్రైనేజీల్లో వేస్తే జరిమానాలు విధిస్తామని తెలిపారు. ఆ దిశగా పారిశుద్య అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నివాస గృహాల యజమానులు, వ్యాపార దుకాణా దారులు ఉత్పత్తి అయ్యే చెత్తను తడి పొడిగా వేరు చేసి నగరపాలక సంస్థ కార్మీకులకు అందించాలని కోరారు. వర్ష కాలంలో వచ్చే విషజ్వరాలు రాకుండ తగిన నివారణ, జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరారు. నగర వ్యాప్తంగా డివిజన్ల వారిగా పారిశుద్యం అధికారులు సిబ్బంది చేసే పారిశుద్య పనుల్లో చాలా మార్పులు తేవాలని ఆదేశించారు. వర్ష కాలంను దృష్టిలో పెట్టుకొని డివిజన్ల వారిగా పని చేస్తున్న కార్మీకులు, సిబ్బంది పారిశుద్య పనులను మెరుగ్గా చేయాలన్నారు. పరిసరాలను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయడంతో పాటు డ్రైనేజీలను కూడ పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. చెత్త కలెక్షన్ పాయిట్లు, డంపర్ బిన్ పాయింట్ల వద్ద కూడ పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. వర్షాలతో నగరంలో ఎక్కడైన నీరు నిలిచి వుంటే వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలని కోరారు. ఖాళీ స్థలాలను శు భ్రం చేయించడంతో పా టు అందులో వర్షం నీరు నిలువకుండ జాగ్రత్తలు చేపట్టాలన్నారు.అసిస్టెంట్ కమీషన ర్ వేణు మాధవ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ, సానిటేషన్ ఇన్ స్పెక్టర్లు నర్సోత్తమ్ రెడ్డి, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

**జమ్మికుంట, జూన్ 16 (నినాదం న్యూస్ ) :** హుజూరాబాద్ పట్టణంలోని బేడబుడగ జంగాల కాలనీలో సోమవారం సుమారు 15 మంది బుడగ జంగాల లబ్ధిదారులకు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ లను పంపిణీ చేశారు.మెరుగైన జీవన పరిస్థితుల కోసం ఆ వర్గం ఎప్పటి నుంచో చేస్తున్న డిమాండ్‌ను నెరవేర్చింది. గత 30 సంవత్సరాలుగా హుజూరాబాద్ పట్టణంలో నివసిస్తున్న బేడ బుడగ జంగాల కాలనీ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎమ్మెల్సీలు నిర్లక్ష్యం చేశారని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు అన్నారు.అయితే, ఈ సమస్యను ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే వేగంగా చర్యలు చేపట్టారు. కేవలం



మూడు నెలల క్రితం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి సుమారు 30 టిప్పర్ల మొరం ఈ ప్రాంతంలో పోశారు. ఆ తర్వాత, అనేక కుటుంబాలు ఇంకా పూరి గుడిసెలలో నివసిస్తున్నారని తెలుసుకున్న ప్రణవ్ బాబు, వెంటనే 15 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించారు.తమ సమస్యలపై తక్షణమే, సమర్థవంతంగా స్పందించిన ప్రణవ్ బాబుకు బేడ బుడగ జంగం జన సంఘం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూరాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల తిరుపతి, హుజూరాబాద్ పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు వేముల పుష్పలత, 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర నాగరాజు ,.బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తూర్పాటి లింగయ్య, రాష్ట్ర నాయకులు వాన రాశి జాన్, రేవెల్లి వెంకటేష్, చింతల అంజి కూడా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో వాన రాశి సమ్మయ్య, భూతం అంజి, మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు వాన రాశి సమ్మక్క, నాగలక్ష్మి, రజిత, రాజేశ్వరి, కోమల, లక్ష్మి తదితరులు ఉన్నారు.

## రైతు సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి సదస్సులు

### జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి

**.జమ్మికుంట, జూన్ 16 (నినాదం న్యూస్) :** రైతు సమస్యల పరిష్కారం కోసమే భూభారతి సరస్సులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని ఈ సదస్సులో రైతులకు ప్రజలకు సంబంధించిన సమస్యలను దరఖాస్తు రూపంలో అందించి పరిష్కరించుకోవాలని జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తెలిపారు. భూభారతి సదస్సులో భాగంగా సోమవారం మండలంలోని కోరపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించగా రైతులు గ్రామస్తుల నుండి 242 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించి పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. గతంలో ఉన్న ధరణి పోర్టల్ లో ఉన్న లోపాలను సరిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం భారతి పోర్టల్ ను ప్రవేశపెట్టిందని దీనిపై గతంలోని రైతులకు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. గ్రామాలలో నిర్వహించే భూభారతి సదస్సులను రైతులు



ప్రజలు వినియోగించుకొని తమ సమస్యలను దరఖాస్తు రూపంలో అధికారులకు అందించి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకట్ రెడ్డి డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గడ్డం శంకర్, సత్యనారాయణ సర్వేయర్ మనోజ్,ఎంపీ ఎస్ ఓ రమేష్ తో పాటు పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు
## పారమిత విద్యార్థిని ఎంపిక



**.కరీంనగర్, జూన్ 16(నినాదం న్యూస్):** స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి. సిృమిత రెడ్డి ఇటీవల అండర్ 17 బాలికల విభాగంలో నిజామాబాద్ జిల్లా లో నిర్వహించిన 6 వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించి, 6 వ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల తెలంగాణా రాష్ట్ర బాక్సింగ్ అసోషి యేషన్ క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో నిజామాబాద్ లో నిర్వహించిన పోటీలలో నిర్వహించిన 6వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో 75, 80 కేజీల విభాగంలో పారమిత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి. సిృమిత రెడ్డి బంగారు పథకం సాధించి, జూన్ 18 నుండి 25 వరకు హరియాణా రాష్ట్రం లోని రోహ్ తక్ లో జాతీయ స్థాయి బాక్సింగ్ పెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించబోయే 6 వ జాతీయ స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటున్నది. ఈ సందర్భంగా జాతీయ స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనే పి. సిృమిత రెడ్డిని బాక్సింగ్ కోచ్ ఎ. రామక్రిష్ణ ను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వియుఎం.ప్రసాద్, టియస్వి.రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత సమన్వయకర్త శ్రీనాథ్ హర్షం వ్యక్తం చేశారు.

## వావిలాల పిహెచ్‌సిని తనిఖీ చేసిన జిల్లా ఉప వైద్యాధికారి

**.జమ్మికుంట, జూన్ 16 (నినాదం న్యూస్) :** జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి తనిఖీ చేశారు. తనిఖీ లలో భాగంగా ఫార్మసీ రూమ్, ల్యాబ్ రికార్డులను పరిశీలించడం జరిగింది. ఆరోగ్యశాఖ సిబ్బందికి పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు అందులో ఎన్ సి డి క్లినిక్స్ ను పగడ్బందీగా నిర్వహించాలని అందులో ఎన్ సి డి పరీక్షలు హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్ ,ఓరల్ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. 2.లెప్రసి సర్వేను ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి ప్రాథమిక దశలో గుర్తించాలని ఏసీఎఫ్ క్యాంపు పెట్టి శాంపిల్స్ సేకరించాలని అవసరం అనుకున్న వారికి ఎక్సరే తీయాలని తెలిపారు. 3.ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం శుక్ర వారం తప్పనిసరిగా నిర్వహించాలని అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 4.జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శుక్రవారం సభను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 5.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సిబ్బందికి తెలిపారు. 6.వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మీద తీసుకోవాల్సిన జాగ్రత్తలు మీద ప్రజలకు అవగాహన కల్పించాలని



సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అభ కార్డ్స్ ను ఇంప్రూవ్ చేయాలని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ , హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ సదానందం,ఫార్మసిస్ట్ శ్రీధర్,ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి



**.కరీంనగర్, జూన్ 16(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడానికి తల్లి దండ్రులు ముందుకు రావాలని ప్రభుత్వ పాఠశాలలో పోటీ పరీక్షలలో అర్హత సాధించిన ఉపాధ్యాయులు మంచి బోధన అందిస్తారన్న విషయం తల్లి దండ్రులు గ్రహించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలో ఉపాధ్యాయులు తల్లి దండ్రులు గ్రామస్తులతో కలిసి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం పిల్లలకు ఇస్తున్న ప్రోత్సాహాలను తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్ని వసతులతో పాటు మద్యాహ్న భోజనం కూడా అందిస్తుందని ప్రైవేట్ పాఠశాలలో చదివితేనే బాగా చదువుకుంటా రన్న అపోహను వీడాలని నరేందర్ రెడ్డి సూచించారు.నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు నరేందర్ రెడ్డి బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆనందం,హెడ్ మాస్టర్ నారాయణ స్వామి, ఉపాధ్యాయురాలు సుధారాణి స్థానిక నాయకులు పంజాల స్వామి గౌడ్,మడుపు మోహన్,శ్రవణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### రైతు ఖాతాల్లో నేటి నుంచి రైతు భరోసా నిధులు

**.జమ్మికుంట, జూన్ 16 (నినాదం న్యూస్):** దేశంలో రైతుల కోసం ఏ ప్రభుత్వం చేయనటువంటి సంక్షేమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం కమలాపూర్ మండల పరిధిలోని వంగపల్లి,గూడూరు గ్రామాల్లోనీ రైతు వేదికలో ముఖ్యమంత్రి,మంత్రుల వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న తొమ్మిది రోజుల్లో రైతుభరోసా నిధులను పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేపడుతుందని ఇవి రైతుల పెట్టుబడి సహాయానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణ ఆదర్శవంతంగా తయారైందని కాంగ్రెస్ ప్రభుత్వం



అంటే రైతు ప్రభుత్వమని అన్నారు.రైతు భరోసా,సన్న వడ్లకు బోనస్ ఇస్తూ రైతులకు అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ తౌటం ఝాన్సీ,డైరెక్టర్లు,మండల స్థాయి నాయకులు,సీనియర్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## బిసి బిల్లుకు చట్టబద్ధత కల్పించలేని కాంగ్రెస్

**.కరీంనగర్, జూన్ 16 (నినాదం న్యూస్):** విద్యా, ఉపాధి, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేష న్లను కల్పిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బిల్లు ఇప్పుడు స్థానిక సంస్థలలో అమలు పరిచిన తరువాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని బిసి కుల సంఘాలు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ప్రభుత్వం ఆగమేఘాల మీద కుల గణనచేసి బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టితే అన్ని రాజకీయ పార్టీలు బిల్లుకు ఆమోదం తెలిపినాయి కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం బిల్లును గవర్నర్ కు పంపి



ముఖ్యమంత్రి చేతులు దులుపుకున్నారని వారు అన్నారు. అసెంబ్లీలో బిల్లును ఆమోదించిన వెంటనే ఢిల్లీ వెళ్లి హడావుడి చేసిన ప్రభుత్వ పెద్దలు ఇప్పటివరకు గవర్నర్ ఆమోదానికి వారు చూపిన చొరవ ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలి.42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లులకు గవర్నర్ ఆమోదం కోసం కాంగ్రెస్ పార్టీ కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కానీ ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు మూడు నెలలు గడిచిన ఆ ఊసిత్తని పరిస్థితి కనబడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల బిల్లులను ఆటకెక్కించే ఉద్దేశమే తప్ప మరేమీ లేదని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

### 28తో మాస్టర్ ప్లాన్ పై
## అభ్యంతరాలకు గడువు ముగుస్తుంది



**.కరీంనగర్, జూన్ 16(నినాదం న్యూస్):** మున్సిపల్ కార్పోరేషన్ తో పాటు సుడా పరిధిలో నూతన మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రజల నుండి సూచనలు అభ్యంతరాల స్వీకరణ కోసం ఇచ్చిన గడువు ఈ నెల 28 తో ముగియనుందని ఇప్పటివరకు వచ్చిన వాటిని పరిశీలిస్తున్నామని అధికారులు తెలిపారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన మాస్టర్ ప్లాన్ ఇతర అంశాలపై సుడా వైస్ చైర్మన్, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సమావేశంలో చర్చించారు.దాదాపు ముప్పై సంవత్సరాల తరువాత అమలయ్యే నూతన మాస్టర్ ప్లాన్ పట్ల అందరికి అవగాహన కల్పించడానికి మూడు నెలల సమయం ఇవ్వడమైనదని సమయం ముగిసిన తర్వాత ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తరువాత సూచనలు అభ్యంతరాలు ఇచ్చినా ప్రయోజనం ఉండదని ప్రభుత్వం ద్వారా ప్రత్యేక జీవో తీసుకరావలసి ఉంటుందని ప్రజలు గమనించాలని కోరారు.మాస్టర్ ప్లాన్ తో సుడా అభివృద్ధి పనులుపై చర్చించారు. అభివృద్ధి పనులలో నాణ్యత విషయంలో నిక్కచ్చిగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సీపీవో ఆంజనేయులు,ఈఈ రొడ్డ యాదగిరి,డిఈ రాజేంద్ర ప్రసాద్,ఎఈ సతీష్,ఎసిపిలు బషీర్,వేణు,శ్రీధర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ

**.కరీంనగర్, జూన్ 15: (నినాదం న్యూస్) :** రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా నిస్వార్థంగా, నిర్భయంగా వృత్తిలో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఆదివారం కరీంనగర్ లోని టీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో ఫెడరేషన్ జిల్లా సీనియర్ ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య అధ్యక్షతన జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. సమస్యలపై పోరాడేందుకు జర్నలిస్టులంతా కలిసి రావాలని, రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం



చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల పట్ల నమ్మక విశ్వాసం కోల్పోయారని, అందుకే ఆయా సంఘాల నుంచి పెద్ద ఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో యూనియన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు.

### రైతు నేస్తం
## కార్యక్రమాన్ని రైతులు వీక్షించాలి

**.జమ్మికుంట, జూన్ 16 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండల పరిధిలోకి రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవము కార్యక్రమం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని వావిలాల , తనుగుల, ఆబాది జమ్మికుంట రైతు వేదిక లలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో సోమవారం ప్రజలు, రైతులు, అధికారులు పాల్గొన్నారు .రైతులు ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించే శాస్త్రవేత్తలు అందించే సలహాలు పాటించి అధిక దిగుబడులు పొందవలసిందిగా ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి



స్వప్న సదానందం ,తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి, జమ్మికుంట మండల అభివృద్ధి అధికారి కొప్పుల భీమేష్ , వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, ఆర్ ఐ గడ్డం శంకర్ ,ఏ ఈ ఓ లు రాంప్రసాద్, రాజేష్, అచ్యుత్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల్లో ఒకేషనల్ కళాశాల విద్యార్థి హవా

**జమ్మికుంట, జూన్ 16 (నినాదం న్యూస్):** ఇంటర్ బోర్డ్ సోమవారం ప్రకటించిన అడ్వాన్సుడ్ సప్లమెంటరీ ఫలితాల్లో జమ్మికుంట లోని జమ్మికుంట ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మరొకసారి తమ సత్తా చాటారు. మొదటి సంవత్సరం ఎం.ఎల్.టి విభాగంలో వేయిగండ్ల శ్రీకాంత్ 500 మార్కులకు గాను 454 సాధించి జమ్మికుంట ఒకేషనల్ కళాశాలలో మొదటి స్థానం సాధించి జమ్మికుంట మండల టాపర్ గా నిలిచారు. అత్యధిక మార్కులు సాధించిన శ్రీకాంత్ ను కళాశాల ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్లా పూల బోకె అందజేసి అభినందనలు తెలిపారు. కార్పొరేట్‌కు దీటుగా ఒకేషనల్ కళాశాల ఫలితాలు సాధించడం గొప్ప విషయమన్నారు.

# కుత కుతమనని కూరలు

## సామాన్యుడికి కూర 'గాయాలు'

కొండెక్కిన రేట్లు
**ఘాటెక్కిన పచ్చిమిర్చి**
ఏది ముట్టు'కొన్నా' రూ. 60పైమాటే
ధరలు చూసి సామాన్యుడి బెంబేలు





ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు నాగులో నాగన్నా.. ధరలు ఇట్ట పెరగవట్టే నాగులో నాగన్న..అనే సినిమా పాటను విన్న మనకు నిజంగానే ధరలు గుబేలుమనిపిస్తున్నాయి. 'టమాట' మాట తప్పి రూ. 50కి అస్సలు దిగనంటోంది. పచ్చిమిర్చి ఏకంగా రూ. 80కి చేరి 'ఘాటు' తో ఎగిరెగిరి పడుతోంది. ఇక కాకర రూ. 80తో కొర కొర చూపులు విసురుతుంటే, బీర ఇంచుమించు కత్తులు 'నూరు' తోంది. "బీట్రూటు,, అబ్బో క్యా 'రేటూ,? అంటూ ముందుకు కదిలితే , ఆకు కూరల ధరలు 'చుక్క'లు చూపిస్తున్నవి. ఏ మాత్రం కనికరం చూపని తీరు, సామాన్యుడితో కంటతడి పెట్టిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా కూరగాయల ధరలు కనీవినీ ఎరగని రీతిలో పెరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో చూస్తే ఒక రకంగా ఆల్ టైం రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గతేడాదితో పోలిస్తే అన్ని రకాలు మూడు నుంచి ఐదింతలయ్యాయి.

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)





**భగ్గుమంటున్న రేట్లు..!**

కూరగాయల రేట్లు భగ్గుమంటున్నాయి. గడచిన 15 రోజులుగా వాటి ధరలు గణనీయంగా పెరగడంతో పేద, గిరిజన, మధ్యతరగతి కుటుంబాలు ఇలా ఎవరైనా సరే కూరగాయలు కొని తినలేమంటున్నారు. ఇటీవల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఏర్పడిన మార్పుల కారణంగా కూరగాయల ఉత్పత్తి తగ్గడంతో పాటు రవాణా సమస్య వల్ల వాటి ధరలు అమాంతం పెరిగాయి. దీంతో సామాన్యులు కొని తినలేని పరిస్థితి నెలకొంది.

**ఆకుకూరలదీ అదే పరిస్థితి..!**

ఆకుకూరల ధరలు కూడా అమాంతం చుక్కలు చూపిస్తున్నాయి. నిన్నమొన్నటి వరకు కిలో 20 రూపాయలు ఉన్న తోటకూర ఇప్పుడు రూ. 40కి చేరింది. కిలో రూ. 30 ఉన్న చుక్కకూర 50కి, పాలకూర రూ.50కి చేరింది. దీంతో గిరిజనులు కనీసం ఆకుకూరలు సైతం కొని తినలేకపోతున్నారు. కారం ముద్దతోనే సరిపుచ్చుకుంటున్నారు. మే, జూన్లో ఎండల తీవ్రత, వడగాలులు ప్రభావంతో గాలిలో తేమ తగ్గి జిల్లాలో కూరగాయలు దిగుబడి తగ్గింది. దీంతో మార్కెట్లో కూరగాయలు అరకొర సరఫరా అవుతుండటంతో అవి అధిక ధరలు పలుకుతున్నాయి.



**ఏదైనా కేజీ 60 పైనే..!**

గడిచిన పక్షం రోజులుగా కూరగాయల ధరలు భారీగా పెరగడంతో ఏది ముట్టుకున్నా కేజీ రూ. 60పైనే పలుకుతోంది. కూరగాయల రేట్లన్నీ భగ్గుమని మండుతున్నాయి. ఉల్లిగడ్డతో పాటు ఉపయోగించే పచ్చిమిర్చి రేటు అమాంతం పెరిగి కేజీ రూ. 80 పలుకుతుండగా బీన్స్ ధర సైతం రూ. 100 కు పెరిగింది. వారం కింద రూ. 30కి కిలో ఉన్న టమాట పట్టణ ప్రాంతాల్లోని ప్రధాన మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల్లోని వారసంతల్లో ఏకంగా రూ. 50కి చేరింది. నెల రోజుల నుంచి పచ్చిమిర్చి రూ. 120 కలుపుతుండగా, కాకర రూ. 40 నుంచి రూ. 60కి, బీట్ రూట్ రూ. 50 నుంచి రూ. 100కి చేరుకున్నాయి. వంకాయ రూ. 60, గోరుచిక్కుడు రూ. 60, దొండకాయ, బెండకాయ, క్యాబేజీ రూ. 60కిలో పలుకుతోంది. కీరదోస రూ. 50లకు చేరాయి. గత నెలతో పోలిస్తే ఇవి మూడు నుంచి నాలుగింతల రేట్లు పెరిగాయి.



## జీలకర్ర, సోంపు
# రెండూ కలిపి ఇలా తీసుకుంటే.. !

జీలకర్ర, సోంపుతో తయారు చేసిన టీ ఒక శక్తివంతమైన ఆయుర్వేద మూలికా పానీయంగా పనిచేస్తుంది. ఇది ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనాలు కలిగిస్తుంది. ముఖ్యంగా జీర్ణక్రియ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో ఇది ప్రభావవంతంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.జీలకర్ర, సోంపు రెండింటిలోని సహజ ఎంజైములు గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి.



జీలకర్ర, సోంపుతో తయారు చేసిన టీ జీవక్రియను వేగవంతం చేస్తుంది. బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి మేలు చేస్తుంది. బరువు తగ్గే ప్రక్రియను మరింత ప్రోత్సహిస్తుంది. ఆకలిని అదుపులో ఉంచడంతో పాటు బొద్దు చుట్టూ పేరుకుపోయిన కొవ్వును కరిగిస్తుంది.

జీలకర్ర, సోంపు రెండు యాంటీఆక్సిడెంట్లు, డిటాక్స్ లక్షణాలతో నిండి ఉండడం వల్ల, కాలేయం, మూత్రపిండాల పనితీరును మెరుగుపరచడంలో ఇవి మద్దతిస్తాయి. అలాగే, సోంపులో ఉన్న పొటాషియం అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

ఈ టీ మానసిక ప్రశాంతతను అందిస్తుంది. రాత్రి నిద్రించే ముందు తాగితే మంచి నిద్ర రావడమే కాక, ఒత్తిడి కూడా తగ్గిస్తుంది. దీనిలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు



చర్మానికి కూడా మేలు చేస్తాయి. చర్మం నుండి టాక్సిన్స్ బయటకు పంపేలా చేస్తాయి. మానసిక అలసట, ఏకాగ్రత లోపం, చిరాకు వంటి సమస్యల నుంచి సైతం ఉపశమనం కలిగిస్తుంది.

జీలకర్ర, సోంపుతో చేసిన హెర్బర్ టీ కడుపులో గ్యాస్, మంట, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. జీలకర్ర జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. సోంపు కడుపును చల్లబరుస్తుంది, శ్వాసను తాజాగా చేస్తుంది. ఈ టీ కడుపు నొప్పికి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది.

# బరువు తగ్గాలనుకుంటున్నారా?

## కాఫీ తాగటం ఇలా అలవాటు చేసుకోండి..

కాఫీ అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఇష్టపడతారు. కాఫీ శరీరానికి సహజమైన శక్తిని అందిస్తుంది. అలాగే, ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది.తియ్యని కాఫీ తాగడం అనేది మీ దినచర్యలో మీరు చేసే ఆరోగ్యకరమైన మార్పు. మీ రోజువారీ ఆహారంలో తీయని కాఫీని చేర్చుకోవటం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..



బరువు తగ్గండి..
మీరు బరువు తగ్గాలనుకుంటే, కాఫీ మీకు ఉత్తమ ఎంపిక. తీయని కాఫీ తాగడం ద్వారా మీ బరువును అదుపులో ఉంచుకోవచ్చు. అలాగే, కాఫీలో ఉండే కెఫిన్ జీవక్రియను పెంచడానికి, కొవ్వును కాల్చడానికి సహాయపడుతుంది. కెఫీన్ మీ హృదయ స్పందన రేటు, శక్తి వ్యయాన్ని తాత్కాలికంగా పెంచుతుంది. రోజంతా ఎక్కువ కేలరీలను బర్న్ చేయడంలో మీకు సహాయపడుతుంది.

యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి..
యాంటీఆక్సిడెంట్ల ప్రధాన వనరులలో కాఫీ ఒకటి. క్యాన్సర్, గుండె జబ్బులు, అకాల వృద్ధాప్యంతో సహా అనేక రకాల ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్, సెల్-డ్యామేజింగ్ మాలిక్యూల్స్ హానికరమైన ప్రభావాలతో పోరాడటానికి యాంటీఆక్సిడెంట్లు శరీరానికి సహాయపడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు కొన్ని వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలవు. అలాగే, తియ్యని కాఫీ మీ శరీరం మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. తగిన మోతాదులో కాఫీ తాగితే గుండె సమస్యలు, డయాబెటీస్, స్ట్రోక్స్ తదితర సమస్యల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మ, ప్రొస్టేట్ వంటి క్యాన్సర్లు రాకుండా కాపాడుతాయి.

మూడ్ మెరుగుదల
రోజూ జరిగే కొన్ని విషయాలు మనల్ని బాగా అలసిపోయేలా చేస్తాయి. ఇది మానసిక అలసట, ఒత్తిడికి కారణమవుతుంది. తీయని కాఫీ తాగడం వల్ల మన మానసిక స్థితి మెరుగుపడుతుందని అంటారు. కాఫీలోని కెఫిన్ మన మెదడులో డోపమైన్, సెరోటోనిన్ వంటి హార్మోన్లను విడుదల చేయడానికి సహాయపడుతుంది. కాఫీ సువాసన, దాని రుచి మన మనస్సు శ్రేయస్సుకు సహాయపడుతుంది. రోజుకు రెండు లేదా మూడు కప్పుల కాఫీ తాగేవారు ఎక్కువకాలం జీవిస్తారని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. కాఫీ అలవాటు డిప్రెషన్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లకు అద్భుతమైన మూలం. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. హార్ట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే, కాఫీని మితంగా తాగితేనే మంచిది. అతిగా తాగటం వల్ల కూడా అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ఎక్కువ కాఫీలు తాగటం వల్ల ఆకలి మందగించేలా చేస్తుంది. నిద్ర లేమి సమస్యలను కలిగిస్తుంది. జీర్ణ సమస్యలు కనిపిస్తాయి. ఒత్తిడి పెరుగుతుంది. ఎసిడిటీ సమస్యలు వేధిస్తుంది.



నినాదం మార్కెట్

## మార్కెట్‌ను షేక్ చేయనున్న
# ఈ4 ఎలక్ట్రిక్ స్కూటర్లు..
## త్వరలో భారతదేశంలో లాంచ్!

**కొత్త ఎలక్ట్రిక్ స్టార్టప్‌లు మాత్రమే కాదు.. పెద్ద ఆటో కంపెనీలు కూడా కొత్త మోడళ్లతో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగంలో సందడి చేస్తున్నాయి. ఒకటి లేదా రెండు కాదు, నాలుగు కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లు త్వరలో భారత మార్కెట్లోకి ప్రవేశించబోతున్నాయి. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగుతున్న నేపథ్యంలో కంపెనీలు సరికొత్త మోడళ్లతో ఈవీలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. ఈ మోడల్స్ ఏవి, అవి ఎప్పుడు మార్కెట్లోకి విడుదల అవుతాయని తెలుసుకుందాం.**

ఇది కూడా :
Eelectric Car: వినియోగదారులకు సువర్ణావకాశం.. ఈ కారుపై ఏకంగా రూ. 4.44 లక్షలు తగ్గింపు!

సుజుకి ఈ-యాక్సెస్:

హెూండా తన మొదటి ఎలక్ట్రిక్ స్కూటర్‌ను లాంచ్ చేసినప్పుడు సుజుకి ఎలా వెనుకబడి ఉంటుంది. అందుకే సుజుకి కూడా ఒక అడుగు ముందుకేసింది. సుజుకి ఈ నెలలో తన మొదటి ఎలక్ట్రిక్ స్కూటర్‌ను 3.07kWh బ్యాటరీతో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఇందులో 4.1kWh ఎలక్ట్రిక్ మోటారు ఉంటుంది. ఈ మోడల్ ఖచ్చితమైన లాంచ్ తేదీ ఇంకా వెల్లడి కాలేదు. కానీ పరిధికి సంబంధించి ఈ స్కూటర్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 95 కి.మీ వరకు మైలేజీ ఇస్తుందని చెబుతున్నారు. ఇది కాకుండా ఈ స్కూటర్ గరిష్ట వేగం గంటకు 71 కి.మీ.

హీరో ప్యాషన్ VX2:

హీరో మోటోకార్ప్ ఈ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ వచ్చే నెల జూలై 1న లాంచ్ కానుంది. ఈ స్కూటర్‌ను చిన్న TFT డిస్‌ప్లే, 12 అంగుళాల చక్రాలతో లాంచ్ చేయవచ్చు. ఈ స్కూటర్ V%2 మోడల్ మాదిరిగానే బ్యాటరీ ఎంపికను కలిగి ఉంటుందని భావిస్తున్నారు. కానీ ప్రస్తుతం కంపెనీ దీనిని ఎలాంటి వివరాలు ధృవీకరించలేదు.

బజాజ్ చేతక్ చౌక వేరియంట్:

మీడియా నివేదికల ప్రకారం.. బజాజ్ త్వరలో భారతదేశంలో కస్టమర్ల కోసం సరసమైన ఎలక్ట్రిక్ స్కూటర్లను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఈ రాబోయే స్కూటర్ 3503 వేరియంట్ కంటే చౌకగా ఉండవచ్చు. ఈ కొత్త స్కూటర్ కంపెనీ బెస్ట్ సెల్లింగ్ వేరియంట్ అయిన చేతక్ 2903 ఆధారంగా ఉండవచ్చని తెలుస్తోంది.



టీవీఎస్ ఎలక్ట్రిక్ స్కూటర్:

TVS iQube స్కూటర్ కస్టమర్లలో బాగా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు కంపెనీ ఈ మోడల్ కంటే చౌకైన స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ రాబోయే స్కూటర్ పేరు ఆర్బిటర్ కావచ్చు. ఈ స్కూటర్ ధర దాదాపు లక్ష రూపాయలు ఉంటుందని అంచనా.

## రూ. 2 లక్షల పెట్టుబడితో
# రూ. 30 వేలు.
## పోస్టాఫీస్ స్కీమ్ అస్సలు మిస్సవ్వద్దు..

**పోస్ట్ ఆఫీస్ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తుంది. దాని కార్యకలాపాలపై ప్రభుత్వానికి ప్రత్యక్ష నియంత్రణ ఉంది. ఈ కారణంగానే పోస్ట్ ఆఫీసులో జమ చేసే ప్రతి పైసా పూర్తిగా సురక్షితం. మీరు మీ సతిమణితో కలిసి మీ పేరున పోస్ట్ ఆఫీస్ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతా తెరవవచ్చు. ఇది మీకు రెట్టింపు వడ్డీ ప్రయోజనాలను అందిస్తుంది. ఒకరు తమ ఖాతాలో రూ. 1.5 లక్షల వరకు జమ చేయవచ్చు. అదే సమయంలో, ఒక ఆర్థిక సంవత్సరంలో సతిమణి పేరున రూ. 1.5 లక్షలు జమ చేయవచ్చు. ఈ రెండు ఖాతాలకూ వడ్డీ చెల్లిస్తారు. అయితే, మీరు పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్‌లో ఇలా చేస్తే ఎలాంటి లాభాలు పొందవచ్చు చూద్దాం.**



రిజర్వ్ బ్యాంక్ ఈ సంవత్సరం రెపో రేటును మొత్తం 0.50 శాతం తగ్గించింది. ఇది రెండుసార్లు తగ్గింది. రిజర్వ్ బ్యాంక్ మొదట ఫిబ్రవరిలో రెపో రేటును 0.25 శాతం, ఆపై ఏప్రిల్‌లో 0.25 శాతం తగ్గించింది. దాని తర్వాత, రెపో రేటు ఇప్పుడు 6.50 శాతం నుంచి 6.00 శాతానికి తగ్గింది. రిజర్వ్ బ్యాంక్‌రెపోరేటును తగ్గించిన తర్వాత, అన్ని బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించాయి. అయినప్పటికీ, పోస్ట్ ఆఫీస్ ఇప్పటికీ తన వినియోగదారులకు మునుపటి వడ్డీనే ఇస్తోంది. బ్యాంకులు, పోస్ట్ ఆఫీసులలో అమలులో ఉన్న చిన్న పొదుపు పథకాల వడ్డీ రేటును కేంద్ర ప్రభుత్వం 3 నెలలకు ఒకసారి మారుస్తుంది. కాబట్టి, ఒకరు తమ సతిమణి పేరున పోస్ట్ ఆఫీసులో 2సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపా జిట్‌లో రూ.2లక్షలు జమ చేస్తే, ముగింపులో ఎంత డబ్బు పొందగలరో పరిశీలిద్దాం. పోస్ట్ ఆఫీస్ ఎఫ్‌డిని నిజానికి టిడి (టైమ్‌డిపాజిట్) అని పిలుస్తారు. పోస్ట్ ఆఫీస్ టిడి అనేది ఎఫ్‌డి వంటిది. దీనిలో ఒకనిర్దిష్టకాలం తర్వాత స్థిరమైన ఆదాయం పొందవచ్చు.

పోస్టాఫీస్ వడ్డీ విధానం..
పోస్ట్ ఆఫీస్ తన వినియోగదారులకు టిడి (టైమ్ డిపాజిట్) ఖాతాలపై 6.9 శాతం నుంచి 7.5 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. పోస్ట్ ఆఫీస్ 1 సంవత్సర టిడికి 6.90 శాతం, 2 సంవత్సరాల టిడికి 7.0 శాతం, 3 సంవత్సరాల టిడికి 7.1 శాతం, 5 సంవత్సరాల టిడికి 7.5 శాతం వడ్డీని అందిస్తోంది. పోస్ట్ ఆఫీస్ తన వినియోగదారులందరికీ సమాన వడ్డీని అందిస్తుంది.

పెట్టుబడిపై వచ్చే లాభం..
మీ సతిమణి పేరున 2 సంవత్సరాల టిడి పథకంలో మీరు రూ. 2 లక్షలు పెట్టుబడి పెడితే, ముగింపులో మొత్తం రూ. 2,29,776 మీ సతిమణి ఖాతాలో జమ అవుతుంది. జమ చేసిన రూ. 2,00,000 కాకుండా, దీనిలో రూ. 29,776 గ్యారెంటీగా వచ్చే స్థిర వడ్డీ కూడా ఉంటుంది. పోస్ట్ ఆఫీస్ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పని చేస్తుంది. దాని కార్యకలాపాలపై ప్రభుత్వానికి ప్రత్యక్ష నియంత్రణ ఉంది. ఈ కారణంగానే పోస్ట్ ఆఫీసులో జమ చేసే ప్రతి పైసా పూర్తిగా సురక్షితం.

# కస్టమర్లకు ఆ బ్యాంకుల షాక్..
## ఎఫ్‌డీలపై భారీగా వడ్డీ రేట్ల తగ్గింపు

**ఆర్‌బీఐ చర్యల నేపథ్యంలో వేగంగా స్పందించిన బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పాటు, రుణ వడ్డీ రేట్లపై కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, కోటక్ మహీంద్రా వంటి ప్రైవేట్ రంగ బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 10 నుంచి 35 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి.**

అలాగే కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ వంటి ప్రభుత్వ రంగ బ్యాంకులు కూడా తక్కువ బెంచ్‌మార్క్ వడ్డీ రేట్లకు అనుగుణంగా మార్పులు చేశాయి. ఈ నేపథ్యంలో ఏ బ్యాంకు ఎంత మేర ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను తగ్గించిందో? తెలుసుకుందాం.

దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ తన రేట్లను అన్ని వ్యవధిలకు 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. సాధారణ పౌరులకు 6.25 శాతానికి, సీనియర్ సిటిజన్లకు ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.75 శాతానికి తగ్గింది. ఈ రేట్లు జూన్ 10 నుంచి అమల్లోకి వచ్చాయి.




**ఐసీఐసీఐ బ్యాంక్**

ఐసీఐసీఐ బ్యాంక్ కూడా ఒక సంవత్సరం కాలపరిమితితో ఎఫ్‌డీలపై రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి సాధారణ పౌరులకు 6.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.75 శాతం వడ్డీని అందిస్తోంది. 18 నెలల నుంచి రెండేళ్ల కాలపరిమితి గల ఎఫ్‌డీలపై వడ్డీ రేటును 6.50 శాతానికి తగ్గించింది.

**కోటక్ మహీంద్రా బ్యాంక్**

కోటక్ మహీంద్రా తన ఒక సంవత్సరం ఎఫ్‌డీ రేట్లను సాధారణ పౌరులకు 25 నుండి 30 బేసిస్ పాయింట్ల వరకు 6.25 శాతానికి తగ్గించింది. సీనియర్ సిటీజన్లకు ఇది 50 బేసిస్ పాయింట్లు ఎక్కువగా అందిస్తుంది.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

యూనియన్ బ్యాంక్ జూన్ 12న తన వడ్డీ రేట్లను సవరించింది. సాధారణ పౌరులకు ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.6 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.1 శాతం రేటును అందిస్తోంది.

**ఇండియన్ బ్యాంక్**

ఇండియన్ బ్యాంక్ తన ఫిక్స్‌డ్ డిపాజిట్ రేటును ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాని రెండు సంవత్సరాల కంటే తక్కువ కాలపరిమితితో 6.60 శాతానికి తగ్గించింది.

అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూకో బ్యాంక్ మరియు బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి బ్యాంకులు తమ రెపో లింక్ లెండింగ్‌లో తగ్గింపును ప్రకటించాయి.

### దుద్దిళ్ళ శ్రీను బాబును

# సన్మానించిన ఎంసిపీఎఫ్ పాస్టర్స్



.మంథని టౌన్ జూన్ 16 (నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులై మొదటిసారిగా మంథని నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ళ శ్రీను బాబును మంథని పట్టణంలో ఎంసిపిఎఫ్ కమిటీ పాస్టర్స్ అందరు కలిసి సోమవారం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఎఫ్ కార్యవర్గ అధ్యక్షులు ఐతు. డేవిడ్,జనరల్ సెక్రెటరీ అశోక్ కన్నూరి, కార్యవర్గ సభ్యులు మంథని నవీన్, సుదర్శన్, జె..రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే



.ఆసిఫాబాద్ ,జూన్ 16 (నినాదం న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెబ్బెన మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన రాథోడ్ డబ్లి తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెంచికలపేట మండలం చెడ్వాయి గ్రామానికి చెందిన నందిపేట రాజయ్య తాను దివ్యాంగుడిని అని, తనకు 3 చక్రాల బండి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణంలోని నజురుల్ నగర్ 2వ క్యాంపుకు చెందిన సుమ మల్లిక తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం జైత్ పూర్ కు చెందిన గోలే వెంకట్రావు తనకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం ఇచ్చారని, జాబితాలో పేరు లేదని, తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దహేగాం మండలం ఇట్యాల గ్రామానికి చెందిన షెడ్యూల్డ్ తెగలు పర్ధాన్ కులమునకు చెందిన రైతులు తాము సాగు చేసిన భూమిని ఇతరులు ఆక్రమించినందున తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెజ్జూరు మండలం సలుగుపల్లి గ్రామానికి చెందిన నిట్టూరి పార్వతి తనకు తాటిపల్లి శివారులో దళిత బస్తీలో ఇచ్చిన భూమిని కొలతలు చేసి హద్దులు నిర్ణయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం జక్కులపల్లి గ్రామానికి చెందిన కూలీలు తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ పట్టణం జనకాపూర్ గ్రామానికి చెందిన అమీనా బేగం తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో 51 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, జిల్లా అధికారులు తమ శాఖల పరిధిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, ఖాళీ స్థలాలలో మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. గ్రామపంచాయతీలలోని నర్సరీలు, అటవీశాఖ నర్సరీలలో లక్ష్యసాధనకు అనుగుణంగా మొక్కలు అందుబాటులో ఉన్నాయని, అధికారులు సమన్వయంతో కృషిచేసి లక్ష సాధన దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు

# ఎంపికైన ఐపీఎస్ విద్యార్థులు



.సుల్తానాబాద్, జూన్ 16 (నినాదం న్యూస్): పెద్దపల్లి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జరిగిన 15,17 సంవత్సరాల బాలుర ష టిల్ బ్యాడ్మింటన్ పోటీలలో అత్యంత ప్రతిభ కన బరిచి గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ అందుకున్న ఇండి యన్ పబ్లిక్ పాఠశాల విద్యా ర్థులు టి ధను ష్, బి మణికంఠ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలియ జేశారు. ఎంపికైన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ ప్ర శంసా పత్రాలు అందించి, అభినందించారు. వారు మాట్లాడు తూ, రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని, క్రీడ లను ప్రోత్స హించడంలో ఐపీఎస్ పాఠశాల ముం దుం టుందని అన్నారు.వ్యాయామ ఉపాధ్యా యులు, శివ, సతీష్ ,మమత పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం



.ధర్మారం జూన్ 16 (నినాదం న్యూస్) : మండలంలోని పైడి చింతలపల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు తలమక్కి రవీందర్ శెట్టి ఆధ్వర్యంలో ఈరోజు సరస్వతి పూజ నిర్వహించి ప్రైమరీ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థులకు టై, బెల్ట్ లు మరియు పెన్సిల్లు పంపిణీ చేశారు అలాగే హరితహారం లో భాగంగా పిల్లల చేత చెట్లు కూడా నాటించారు. నూతన విద్యార్థిని విద్యార్థులు ఆ పాఠశాలకు తల్లిదండ్రులు చేర్పించడంలో ఎంతో కీలకపాత్ర వహించిన ప్రధానోపాధ్యాయులు గంగారెడ్డి ని లయన్స్ క్లబ్ వారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విపి వన్ ఇప్ప మల్లేష్ ట్రెజరీ లైన్స్ కట్ట రమేష్ సభ్యులు అకనపల్లి చంద్రయ్య డాక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించుకునేందుకే భూ భారతి



.సుల్తానాబాద్,జూన్ 16,(నినాదం న్యూస్): భూ సమస్యలను పరిష్కరించుకునేందుకే గ్రామా లలో భూ భారతి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు సుల్తానాబాద్ డిప్యూటీ తహసిల్దార్ రాకేష్ తెలిపారు. సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామ రైతు వేదికలో సోమవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. వ్యవ సాయ భూమి కలిగి పాత పాస్ బుక్ కలిగిన రైతు లు భూభారతిలో ఆన్ లైన్ నమోదు, ఇతర రైతు సమస్యలపై డిప్యూటీ తహసిల్దార్ రాకేష్ కు రైతు లు దరఖాస్తులు సమర్పించారు. అనంతరం సా దా బైనామా, విరాసత్, పేర్లు, సర్వే నంబర్లు సవ రించాలని రైతులు రెవెన్యూ అధికారులకు విన్న వించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**భూభారతి సదస్సులో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు...**

.సోమవారం సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామ రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూ భారతి రెవెన్యూ సదస్సులో కొంతమంది రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సర్వే నెంబర్ తో కూడిన కొన్ని గుం టల వ్యవసాయ భూమి పాస్ బుక్ లో నమోదు కావడం లేదని, దీనిపై సోమవారం నిర్వహించిన సదస్సులో కొంతమంది రైతులు రెవెన్యూ అధికా రులను సంప్రదించారు. స్పందించిన రెవెన్యూ అ ధికారులు, ఈ సమస్యపై సంబంధిత మీసేవ కేం ద్రంలో దరఖాస్తు చేసుకొని,ఇలాంటి సమస్యను మీ సేవ కేంద్రంలోనే పరిష్కరించుకోవాలంటూ రెవెన్యూ అధికారులు తెలపడంతో,మరీ ఎందుకు ఈ సదస్సులు నిర్వహిస్తున్నారంటూ, రైతులు అధికారు లను నిలదీశారు.

### కలెక్టర్ చేతుల మీదుగా

# అవార్డు అందుకోవడం చాలా సంతోషం



.సుల్తానాబాద్, జూన్ 16 (నినాదం న్యూస్): జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకో వడం ఆనందదా యకంగా ఉందని వైకే ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయి కిషోర్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రపంచ రక్తదాన దినోత్సవం సం దర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యం లో జ్ఞాపిక, ప్రశం సా పత్రం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అందజేశారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషకరమని ఆపదలో ఉన్న వారికి రక్తం అందజేయడం అంటే మరొకరికి ప్రాణదాతలుగా నిలవడమేనని రక్తదానం చేసేం దుకు యువకులు ముందుకు రావాలని కోరారు. అలాగే నా సేవలను గుర్తించి ఈ అవార్డు లో న న్ను భాగస్వామ్యం చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి రక్తదాన ఉద్యమం లో నన్ను ముం దుకు తీసుకుపోతున్న వై కే ఫౌండేషన్ వ్యవస్థా పకులు కండెం సురేష్ కి కృతజ్ఞతలు తెలియజే సారు.

# రైతు వేదికల్లో సీఎం వీడియో కాన్ఫరెన్స్



.ధర్మారం జూన్ 16 (నినాదం న్యూస్): ఈ రోజు ధర్మారం మండల కేంద్రం లోని రైతు వేదిక, కటికెనపల్లి రైతు వేదిక , బొట్ల వనపర్తి రైతు వేదిక లలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు వేదికల్లో - వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం మరియు వానకాలం రైతు భరోసా నిధుల విడుదల అనే కార్యక్రమం దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కేబినెట్ , వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, రాష్ట్రం లో నీ వివిధ రైతు వేదికల నుండి రాష్ట్ర రైతాంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అని అన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు రూ. 70 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాం అని . భవిష్యత్ లో ఇంకా 3.5 లక్షల కోట్ల రూపాయలు రైతు సంక్షేమం కొరకు ఖర్చు చేస్తాం అని అన్నారు. రైతు సంక్షేమం కొరకు రైతు రుణ మాఫీ, రైతు భరోసా , సన్న వడ్ల కు బోనస్, పంట నష్టపరిహారం ఇంకా అనేక కార్యక్రమాలు చేస్తున్నాం అని అన్నారు. వానకాలం 2025 సీజన్ కి రైతు భరోసా పథకం ఈ రోజు ప్రారంభించి రానున్న 9 రోజుల్లో పూర్తి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ధర్మారం రైతు వేదిక లో ఇంచార్జి ఆఫీసర్ ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ , బొట్ల వనపర్తి రైతు వేదిక ఇంచార్జి ఏడిఏ శ్రీనాథ్ , కటికనపల్లి రైతు వేదిక ఇంచార్జి డిటి ఉదయ్ , వ్యవసాయ విస్తరణ అధికారులు, ఏఎంసీ చైర్మన్ రూప్లా నాయక్,ఏఎంసీ మరియు పాక్స్ డైరెక్టర్లు ,రైతులు పాల్గొన్నారు.

## రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం



.మంథని జూన్ 16 (నినాదం న్యూస్): రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రాష్ట్రంలోని 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానించినట్లు మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానము ప్రారంభోత్సవ కార్యక్రమం, రైతు భరోసా విడుదల కార్యక్రమం అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియం నుండి ప్రత్యక్ష ప్రసారం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రంలోని రైతులతో రైతు వేదికల ద్వారా మాట్లాడారు. తదుపరి రైతు భరోసా విడుదల కార్యక్రమాన్ని ఉద్దేశించి సందేశం ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రైతుల కోసం ప్రవేశపెడుతున్న పథకాలను వారి దరికి చేర్చేందుకు, రైతు వేదికల ద్వారా రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా మంథని మండలం సూరయ్యపల్లి రైతు వేదికలో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ లో మంథని ఆర్డిఓ సురేష్, ఏడిఏ అంజనీ, టీజీఈఆర్సీ సభ్యులు శశిభూషణ్ కాచే, మాజీ జెడ్పిటిసి సభ్యులు మూల సరోజన, మాజీ మార్కెట్ చైర్మన్ అజీమ్ ఖాన్, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రత్యూష, సాగర్, రైతులు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు రైతులు సింగిల్ విండో చైర్మన్ ను శాలువాతో సన్మానించారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు యంఏ. ఖాదర్ షాష



.వనపర్తి ప్రతినిధి, జూన్ 16 (నినాదం న్యూస్) తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి ఉద్యమకారులను ఆత్మగౌరవంతో బ్రతికేందుకు తోడ్పాటు నందించాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు యంఏ. ఖాదర్ పాష డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ కు రాష్ట్ర సాధన ఉద్యమకారుల సంక్షేమంపై ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో సకల జనులు నిస్వార్థంగా త్యాగ నిరతితో దశాబ్దాల పాటు చేసిన పోరాట ఫలితంగానే రాష్ట్ర ఏర్పడిందన్నారు. తెలంగాణ కొరకు ఆరు దశాబ్దాల పాటు సాగిన తొలిదశ, మలిదశ ఉద్యమాల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని, దాదాపు 1300 మంది బలిదానాలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. ఇంత ఘనమైన చరిత్రను గత పదేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే విస్మరించిందని, దీని ఫలితంగా ఉద్యమకారులు ఆర్థికంగా, గుర్తింపు లేక మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల సమయంలో తెలంగాణ ఉద్యమకారుల గౌరవాన్ని ఇమిడింప చేస్తామని, ఉద్యమకారుల సంక్షేమానికి తోడ్పాటునందిస్తామని ఇచ్చిన హామీ ఎంతో ధైర్యాన్ని, ఆనందాన్ని ఇచ్చిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యమ కారులు ఆత్మగౌరవంతో బతికేందుకు సహకరించాలని కోరారు. .తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమకారు లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు పెన్షన్ ఇవ్వాలని, 250 గజాల ఇంటి స్థలం కేటాయిం చాలని, సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు వాటా కల్పించాలని, ఉద్యమకారులందరికి పెన్షన్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జిల్లా ఉద్యమ ఫోరం కన్వీనర్ యాదగిరి, నాయకులు రమేష్, బండలయ్య, ఆర్కే గౌడ్, రామస్వామి, విష్ణు, టీజేఎస్ మండల అధ్యక్షుడు షమీ, రాములు పాల్గొన్నారు

### సదరం శిబిరాలను

# సద్వినియోగం చేసుకోవాలి

.ఆసిఫాబాద్, జూన్ 16 (నినాదం న్యూస్): జిల్లాలో ఈ నెల 18వ తేదీ నుండి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించనున్న సదరం/ యు. డి. ఐ. డి. వైద్య శిబిరాలను అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీన రక్తస్రావ రుగ్మత, సికిల్ సెల్, తల సేమియా, 19వ తేదీన మానసిక వైకల్యం, 20వ తేదీన ఎముకలు, 24న మూగ/ చెవిటి, 26న కంటి చూపు సమస్యలు గల వరికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్యాంపులకు హాజరయ్యే అభ్యర్థులు ముందు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రంలో వికలత్వ పరీక్ష చేయించుకుని స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత సదరం శిబిరానికి హాజరుకావాలని, శిబిరానికి హాజరయ్యే వారు తమ వెంట వికలత్వ ఆరోగ్య పరీక్ష చేయించుకున్న పత్రములు తెచ్చుకోవడంతో పాటు కోవిడ్ నిబంధనలను పాటించాలని తెలిపారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఐదు దుకాణాలకు వేలం

### -ఎంపీడీవో దివ్యదర్శనరావు..

.సుల్తానాబాద్,జూన్ 16,(నినాదం న్యూస్): సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయ ఆవ రణలో ఉన్న 5 దుకాణాలకు ఎంపీడీవో కార్యాల యంలో వేలం నిర్వహించామని సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శన రావు అన్నారు. దుకాణ స ముదాయంలోని దుకాణము నంబరు 3 నుండి దుకాణం నెంబర్ 7 వరకు గల ( 5 ) దుకాణాల లీ జు కొరకు టెండర్ కు నోటీసులు జారీ చేశారు. సో మవారం దుకాణ సముదాయంలోని 5 దుకాణా లకు, దుకాణం నెంబరు 5 , 7 లో రెండు దుకాణా లకు మాత్రమే టెండర్ దరఖాస్తులు సమర్పించా రని అధికారులు తెలిపారు.దుకాణం నెంబరు 5కు మెంగాని చంద్రశేఖర్, దుకాణం నెంబరు 7కు మహమ్మద్ యూసుఫ్ ఒక్కొక్క దరఖాస్తు మాత్ర మే సమర్పించినందున అట్టి దుకాణాలు వారికి కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. దరఖా స్తులు రాని దుకాణం నెంబరు 3, 4 మరియు 6 గల వాటి లీజుపై ఉన్నతాధికారుల ఆదేశాల మే రకు తదుపరి నిర్ణయం తీసుకోవడం జరుగు తుందని తెలిపారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు

.ఆసిఫాబాద్, జూన్ 16 (నినాదం న్యూస్): జిల్లాలో ఈ నెల 18వ తేదీ నుండి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించనున్న సదరం/ యు. డి. ఐ. డి. వైద్య శిబిరాలను అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీన రక్తస్రావ రుగ్మత, సికిల్ సెల్, తల సేమియా, 19వ తేదీన మానసిక వైకల్యం, 20వ తేదీన ఎముకలు, 24న మూగ/ చెవిటి, 26న కంటి చూపు సమస్యలు గల వరికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్యాంపులకు హాజరయ్యే అభ్యర్థులు ముందు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రంలో వికలత్వ పరీక్ష చేయించుకుని స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత సదరం శిబిరానికి హాజరుకావాలని, శిబిరానికి హాజరయ్యే వారు తమ వెంట వికలత్వ ఆరోగ్య పరీక్ష చేయించుకున్న పత్రములు తెచ్చుకోవడంతో పాటు కోవిడ్ నిబంధనలను పాటించాలని తెలిపారు.

## పరీక్షలో తప్పిన ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



.మంచిర్యాల ప్రతినిధి, జూన్ 16(నినాదం న్యూస్ ): ఇంటర్ పరీక్ష తప్పిన బాధతో ఓ విద్యార్థిని మృతి చెందిన ఘటన నస్పూర్ పట్టణంలో చోటుచేసుకుంది. సిసిసి నస్పూర్ ఎస్సై యు.ఉపేందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం నస్పూర్ పట్టణంలోని జయశంకర్ కాలనీలో నివాసముండే కృష్ణార్జునరావు ప్రమీల దంపతుల కుమార్తె అక్షయ ఇంటర్ సెకండ్ ఇయర్ పూర్తయింది. సోమవారం ఇంటర్ సప్లమెంటరీ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యార్థిని ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురైంది. తండ్రి కార్పెంటర్ , తల్లి ప్రైవేట్ టీచర్ గా విధులు నిర్వహిస్తుండడంతో రోజు మాదిరిగానే విధులకు ఇంటి నుండి బయటకు వెళ్లారు. సోమవారం ఒంటరిగా ఉన్న అక్షయ (16) ఇంటర్మీడియట్ సెకండియర్ సప్లిమెంటరీ పరీక్షలో ఫెయిల్ కావడంతో మనస్థాపంతో ఇంట్లోనే ఫ్యాన్ కు చున్నితో ఉరేసుకొని బలవర్మనానికి పాల్పడింది.తండ్రి మధ్యాహ్నం భోజనానికి ఇంటికి రాగానే చున్నీతో ఫ్యాన్ కు ఉరివేసుకొని కనిపించింది. పరీక్షలో ఫెయిల్ అయ్యానని కారణంతో సూసైడ్ చేసుకోవడం తీవ్ర ఆవేదనకు గురిచేస్తుంది. ఏదైనా సరే విద్యార్థులు ఫెయిల్ అయితే తట్టుకోలేకపోతున్నారు. పరీక్షలో ఫెయిల్ అయితే మళ్లీ పాస్ అవ్వచ్చు. అనే ధైర్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించాలి. పిల్లలకు అనుక్షణం సలహాలు సూచనలు అందిస్తూ మార్గదర్శకంగా ఉండాలి. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

# 11 ఏళ్ల మోదీ పాలన స్వర్ణయుగం



.మంచిర్యాల ప్రతినిధి, జూన్ 16(నినాదం న్యూస్ )బీదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేత్రుత్వంలో 11 సంవత్సరాల సుపరి పాలన అద్భుతంగా ఉందని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, సీనియర్ నాయకుడు రఘునాథ్ పేర్కొన్నారు. సోమవారం నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సూపరిపాలన సందర్భంగా జిల్లా కార్యాలయంలొ ఎగ్జిబిషన్ ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దృష్టి భారత దేశం వైపు ఆకర్శించే విధంగా ప్రధాని నరేద్ర మోదీ గారి 11 సంవత్సరాల పరిపాలన జరిగిందని పేర్కొన్నారు. ఈరోజు జీ 20లొ భారత దేశం ప్రముఖ స్థానంలో గౌరవ అందుకునే స్థాయికి దిగిందని గుర్తు చేశారు. ఆర్థిక రంగంలో, సామజిక రంగంలో, రవాణ వ్యవస్థ, రైతులు, మహి ళలు, ఈ విధానం అనేక విధాలుగా అన్ని రంగాల్లో నరేంద్ర మోదీ గారి నేతృత్వంలో భారతదేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నరేంద్ర మోదీ పాలనకు ముందు భారత దేశంలో కాంగ్రెస్ పాల నలో అవినీతి కూడిన పాలనా జరిగిందని నరేంద్ర మోదీ పరిపానాలో ఒక్క అవినీతి కూడా లేకుండా దేశ ప్రజలకు సేవ చేస్తూ దేశాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్రం నుంచి వచ్చే నిధుల్లో 85 శాతం అవినీతి చేతుల్లో ఉంటే కేవలం 15 శాతం మాత్రమే ప్రజలకు చెందేదని గుర్తు చేశారు. కానీ నరేంద్ర మోదీ గారి పరిపాలనలో నేరుగా లబ్ధిదారుకు మాత్రమే లబ్ధి చేరుతుం దని గుర్తు చేశారు. భద్రత విషయంలో మొన్న జరిగిన పెహల్గామ్ దాడికి ప్రతి చర్యగా ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ కి బుద్ధి చెప్పిన తీరు వాడినా మిస్సల్స్ అద్భుతం అని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ విషయంలో బ్రమ్మోస్ మిస్సాయిల్ పాకిస్థాన్ కి చుక్కలు చూపించిన విషయాన్ని పాకిస్తాన్ అధ్యక్షులే స్వయంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ మన భారతదేశంలో ఉంటున్న కొంద రు రాజకీయ నాయకులు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ భారతదేశాన్ని, సైనిక దళాలను, మన దేశ నాయకత్వాన్ని చులకన చేస్తూ మాట్లాడడం జరుగుతుందని అలా ప్రవర్తించే ప్రవర్తనని దేశద్రోహం అని భారతీయ జనతా పార్టీ ఖండిస్తుంది అని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉయ్యాల ఎమాజి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పట్టి వెంకటకృష్ణ, దుర్గం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్‌లో గుడిసెల తొలగింపు

## అటవీ అధికారులతో స్థానికుల వాగ్వాదం - అధికారులను తరిమిన ఆదివాసీలు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రోహీర్ అటవీశాఖ పరిధిలోని భూమిలో గిరిజ నులు నిర్మించుకున్న గుడిసెలను అటవీశాఖ అధికారులు తొలగిం చారు. గత కొన్నే ళ్ళుగా ఆదివాసీలు అటవీ ప్రాంతంలోని భూమిలో గుడిసెలు నిర్మించుకుని నివాస ముంటుండగా సోమవారం జేసిబీ, డోజర్ల సహాయంతో అధికారులు తొలగించేం దుకు ప్రయత్నించారు.

ఈ క్రమంలో ఫారెస్ట్ అధికారుల కు, ఆదివాసీలకు మధ్య వాగ్వాదం చోటు చేసు కుంది. చివరకు అటవీ, పోలీసు శాఖ అధికారు లను కర్రలతో తరిమి వేయడం చర్చనీయాం శంగా మారింది. గత వారం రోజుల క్రితం మండలంలోని రాయిబంధం గుత్తి కోయ గూడెంలో భూమిలో మొక్కలు నాటాడినికి అటవీశాఖ అధికారుల వద్దకు వెళ్లిన సోడి రమేష్ అనే రైతు అధికారులను వేడుకు న్నాడు. అయితే పోడు రైతు సోడి రమేష్ మొరను అధి కారులు వినకపోవడంతో మనస్థాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మరవక ముందే మరో చోట గిరిజనుల గుడిసెలను తొలగించే ప్రయత్నం చేశారు. స్థానిక నిరుపేద గిరిజనులమైన తాము ఇళ్ళు లేక గత రెండేళ్ళుగా ఆవాసాలు ఏర్పాటు చేసుకుని నివాసముంటే రోహీర్ బీట్ పరిధిలోకి పోలీసు ప్రొటక్షన్‌తో అటవీశాఖా అధికారులు తమ సిబ్బందితో దాడులకు రావడాన్ని గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకించారు. తాము గుంట, రెండు గుంటలలో నివాసానికి ఇళ్ళు ఏర్పాటు చేసుకున్నామని, అయితే రాష్ట్రం కాని రాష్ట్రం చత్తీస్ఘడ్ నుండి వలస వచ్చిన గొత్తికోయల మాదిరిగా వందల ఎకరాలలో పోడు చేసుకోలేదని, వారి మూలంగా ఓటు బ్యాంకింగ్ పెంచు కుంటున్నారా అని స్థానిక గిరిజనులు ప్రశ్నించారు.

తమ ఇళ్ళ స్థలాలపై అటవీశాఖ అధికారుల దాడులను వెంటనే ఆపివేయాలని లేదంటే ఉద్యమాలకు తెరలేపుతా మని ఆదివాసీలు స్పష్టం చేశారు. ఈ విషయంలో మంత్రి సీతక్క గిరిజనులపై దయ చూపి తాము ఇళ్ళు నిర్మించుకునేందుకు భూమికి హక్కులు కల్పించాలని వారు వేడుకుంటున్నారు.

# రూ.11 కోట్లతో నూతన విద్యుత్ స్తంభాలు

- త్వరలో రెండు నూతన సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన
- ప్రారంభోత్సవానికి సిద్ధంగా చక్రపురి కాలనీ, రామచంద్రపురం, బీరంగూడ గోశాల సబ్ స్టేషన్లు
- విద్యుత్ శాఖ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/పటాన్ చెరు జూన్ 16 (నినాదం న్యూస్):** శరవేగంగా అభివృద్ధి చెందు తున్న పటాన్‌చెరు నియోజకవర్గంలో ప్రజలకు అంతరాయం లేని విద్యుత్ అందించడంలో భాగంగా నూతన సబ్ స్టేషన్లతోపాటు 11 కోట్ల రూపాయలతో ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్ పరిధిలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం లోని ప్రతి గ్రామంతో మొదలు డివిజన్ వరకు విద్యుత్ శాఖ అధికారులతో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి.. విద్యుత్ స్తంభాల పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా ఇనుప స్తంభాల స్థానంలో సిమెంట్ స్తంభాలతో పాటు తుప్పు పట్టిన స్తంభాలా స్థానంలో నూతన స్తంభాలు, వదులుగా ఉన్న వైర్ల స్థానంలో నూతన వైర్లు ఏర్పాటు చేసేందు కు పటాన్‌చెరు డివిజన్ పరిధిలో రెండు కోట్లు, ఇస్నాపూర్, కొల్లూరు సబ్ డివిజన్ పరిధిలో తొమ్మిది కోట్ల రూపాయలతో అంచనాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే సంబంధిత శాఖ ఉన్నతాధికా రులతో చర్చించి నిధులు మంజూ రు చేయించడం జరుగుతుందని తెలిపారు. గత వేసవిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించి ప్రజల మన్ననలు పొందడం జరిగిం దని తెలిపారు. వర్షాకాలంలోనూ ఇదేవిధంగా పనిచేయాలని సూచించారు. త్వరలో అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీ, బీరంగూడ గోశాల, రామచంద్రపురం మండల పరిషత్ ఆవరణలో 15 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కెవి సబ్స్టేషన్ల ప్రారంభించను న్నట్లు తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలో ని సింఫనీ కాలనీ, పోచారం గ్రామ పరిధిలో నూతన సబ్స్టేషన్ల

ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని త్వరలో శంకుస్థాపన చేయ నున్నట్లు తెలిపారు. నూతన కాలనీలకు సైతం విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. విద్యుత్‌శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తం గా ఉండడంతో పాటు.. ప్రజలకు జవాబుదా రీగా పని చేయాలని సూచించారు. ఈ సమా వేశంలో పటాన్ చెరు డిఈ భాస్కర్, ఏడీఈలు తులసి రామ్, సంజీవ్, దుర్గాప్రసాద్, నాగరాజు, మాధవరావు, ఏఈలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజ్ రాయితీ

- ప్రైవేట్ పాఠశాలలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి ఉత్తర్వులు
- ధన్యవాదాలు తెలిపినటి డబ్ల్యూజెఎఫ్ నాయకులు



**మేడ్చల్ మల్కాజిగిరి,జూన్16,(నినాదం న్యూస్):** పత్రికా రంగంలో సేవలు అందిస్తున్న జర్నలి స్టుల కుటుంబాలకు తీపి కబురు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యా శాఖ అధికారి విజయ కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. మల్కాజిగిరి జిల్లాలో గుర్తింపు పొందిన ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలన్న జిల్లా విద్యాధికారి విజయకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు తెలం గాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజే ఎఫ్) జిల్లా నాయకులు కోరిన ఫలితంగా ఈ ఆర్డర్ కాపీని జారీ చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఈ చర్య పత్రికా వర్గాల్లో ఆనందోత్సాహాలను కలిగించింది. ప్రభుత్వం విద్యాశాఖ జర్నలిస్టుల సేవలను గౌరవిస్తూ వారిని సామాజికంగా, ఆర్థికంగా ప్రోత్సహిం చేందుకు ఉపకరిస్తుందని టి డబ్ల్యూ జెఎఫ్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ విధంగా జర్నలి స్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో రాయితీ కల్పిస్తూ ఆర్డర్ ఇచ్చినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జెఎఫ్ నాయకులు ఏన్ శ్రీనివాస్ రెడ్డి, ఎండి హుస్సేన్, రేణు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# మాచనపల్లిలో తాగునీరు కోసం
# ఖాళీ బిందెలతో మహిళల నిరసన

- గ్రామ ప్రజల తాగునీటి సమస్య పరిష్కరిస్తాం
- మిషన్ భగీరథ ఏఈ ప్రసాద్
- ట్యాంకర్‌తో నీటి సరఫరా చేసిన మాజీ ప్రజా ప్రతినిధి
- కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**జమ్మికుంట, జూన్ 16 (నినాదం న్యూస్)** జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామా నికి చెందిన మహిళలు త్రాగునీరు రాకపోవడం తో ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టారు. మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన మహిళలు గత వారం రోజులుగా గ్రామంలో మంచినీరు సరఫరా కాకపోవడంతో తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కోవడంతో సమస్యను పరిష్కరించా లని రోడ్డుపై ఖాళీ బిందెలతో ఆందోళనను చేప ట్టారు. త్రాగునీటి సరఫరా జాప్యం జరు గుతున్న విషయంపై మిషన్ భగీరథ ఏఈని గ్రామస్తులు నిలదీశారు. ఈ సంద ర్భంగా ఏఈ మాట్లాడుతూ గ్రామంలో కొంత సమస్య ఉండడం వల్ల త్రాగునీటికి ఇబ్బంది జరిగిన మాట వాస్తవమేనని తన సిబ్బంది ద్వారా పూర్తి వివరాలు తెలుసు కొని తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామంలో ఎటువంటి సమస్య లేదని ప్రతినిత్యం త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని మిషన్ భగీరథ ఏఈ ప్రసాద్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

**మాచనపల్లిలో అసలు ఏం జరుగుతుంది..?**

మాచనపల్లి గ్రామంలో గత వారం రోజుల నుండి ఒక మాజీ ప్రజా ప్రతినిధి గ్రామంలో ఎయిర్ వాల్‌ను తన సొంత స్థలంలో ఉందని



తీసుకెళ్లి గ్రామంలో నీటి సరఫరా లేకుండా అడ్డుకున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఒక వర్గానికి చెందిన నాయకులు రాజకీయ కక్షలతో గ్రామంలో అభివృద్ధి పనులు జరగకుం డా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతుంది. మిషన్ భగీరథ ఎయిర్ వాల్ తీసుకొని వెళ్లి ప్రజలకు తాగునీరు రాకుండా ఇబ్బంది పడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకపై గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోతే ఈ విష యాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని గ్రామస్తులు తెలిపారు.

**మానవత్వం చాటుకున్న మాజీ ప్రజా ప్రతినిధి**

వారం రోజుల నుండి గ్రామంలో త్రాగునీటికి ఇబ్బంది పడుతున్న మహిళల కష్టా లను చూసిన అదే గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధి దొంతరవేన రమేష్ యాదవ్ తన సొంత ఖర్చులతో గ్రామంలో నీటి సరఫరాను ట్యాంకర్ ద్వారా అందిం చి గ్రామస్తుల దాహార్తిని తీర్చారు. పార్టీలకు అతీతంగా గ్రామ సంక్షేమమే లక్ష్యంగా ఆ ప్రజా ప్రతినిధి చేసిన సేవకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.

NINADAM CINEMA

# లండన్‌లో జాన్వీ అందాల విందు

ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరి స్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవు తూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్‌గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటిం చింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడి యాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను.





# అందాలు ఆరబోస్తున్న కన్నప్ప హీరోయిన్

టాలీవుడ్‌ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. కొత్త హీరోయిన్స్ చాలా మంది తన అందంతో నటనతో ఆకట్టు కుంటున్నారు. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజ యాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ప్రీతి ముకుం దన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలతో తన కెరీర్‌ను ప్రారంభించింది. అందాల భామ ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్‌లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆత ర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్‌గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. మంచు విష్ణు తెరకెక్కిస్తున్న కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు. కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్ర పట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్ల బెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

# పవన్ కల్యాణ్‌కు డైరెక్ట్ చేయాలని ఉంది : ధనుష్



టాలీవుడ్ స్టార్ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో సినిమా చేయాలని చాలా మంది టెక్నీషియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదు రు చూస్తుంటారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉండడం వలన సినిమాల సంఖ్య తగ్గించే అవకాశం ఉంది. గతంలో ఆయన కమిటైన మూడు సినిమాలని ప్రస్తుతం పూర్తి చేసే పనిలో ఉన్నాడు పవన్. ఇటీవలే హరిహర వీర మల్లు, ఓజీ చిత్రాల షూటింగ్ పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం చేస్తున్నాడు. అయితే పవన్ కళ్యాణ్ ని డైరెక్ట్ చేయాలనే కోరిక తనకి ఉందని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కుబేర సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో తమి ళ స్టార్ హీరో ధనుష్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తెలుగులో నాకు డైరెక్షన్ చేసే అవకాశం వస్తే, పవన్ కళ్యాణ్ సార్‌ను డైరెక్ట్ చేయాలనుంది అని ధనుష్ చెప్పగా నే, ఆడిటోరియం మొత్తమూ ఉద్రూతలూ గింది. అభిమానులు ఈలలు, కేకలతో జోరుగా స్పందించారు. పవన్ కళ్యాణ్ పట్ల తన అభిమానాన్ని ధనుష్ ఇప్పటికే ఎన్నో సార్లు వ్యక్తం చేశారు. గతంలోనూ "తెలు గులో నాకు ఇష్టమైన హీరో పవన్ కళ్యా ణ్" అని చెప్పిన ధనుష్, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి, ఆయనని నేను డైరెక్ట్ చేయాలనుకుంటున్నా అని చెప్పడం అభి మానుల్లో ఆనందం నింపింది. శేఖర్ కమ్ము ల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమాలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తు న్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్నా, నాగార్జున కీలక పాత్రల్లో కనిపించనున్నా రు. ఈ చిత్రం జూన్ 20న విడుదలకా నుంది. గత రాత్రి జరిగిన ప్రీ రిలీజ్ ఈ వెంట్‌కు దర్శక దిగ్గజం ఎస్. ఎస్. రాజ మౌళి ముఖ్య అతిథిగా హాజర య్యారు. యాంకర్ సుమతో ధనుష్ చేసిన సరదా సంభాషణ కూడా ఫ్యాన్స్‌ను ఆక ట్టుకుంది. ఇక ధనుష్ నటిస్తున్న కుబేర విజయవం తమైతే, ధనుష్ నుంచి మరిన్ని తెలుగు సినిమాలు రావడం ఖాయం అనే నమ్మకం అభిమానుల్లో నెలకొంది.

# న్యూలుక్‌తో అలరిస్తున్న శివానీ



ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్‌కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడి యా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తు న్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవి తాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటిం చింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సిని మాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియా లో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లా డుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా..

# డబుల్ డోస్



వెకేషన్‌లో ఫొటోలు షేర్ చేసిన సురేఖావాణి. సుప్రీత ప్రముఖ క్యారెక్టర్ యాక్టర్ సురేఖా వాణి, అమె ముద్దుల తనయ సుప్రీత మరోమారు సోషల్ మీడియా దుమ్ము దులిపేస్తున్నారు. రీసెంట్‌గా.. ఇద్దరు కలిసి వెకేషన్ వెళ్లిన వారు అక్కడ సరదాగా గడుపుతూ, ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. ఈ క్రమంలో తమ డ్రెస్సింగ్ స్టైల్‌లో హాట్ నెస్ పెంచి వీక్షకులకు అదిరే ట్రీట్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు తమ ఇన్ స్టాలో షేర్ చేయడంతో చూసిన వారంతా వారి గ్లామర్‌కు ఫిదా అవుతున్నారు. ఈ దృశ్యాలు తిలకించిన ఫాలోవర్లంతా సరిపోయారు ఇద్దరు.. సాగుతుంది మీకలాగా అంటూ సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలోని బామ డైలాగును వీరిద్దరికి అన్వయిస్తూ కామెంట్లు చేస్తునే ఒకటికి రెండు మార్లు ఆ చిత్రాలు చూసేస్తున్నారు. ప్రస్తుతం వీరి వీడియో, ఫొటోలు సామజిక మాధ్యమాల్లో బాగా ట్రెండ్ అవుతున్నాయి. వయస్సుకు సంధం లేకుండా చాలా మంది వారి ఫొటోలకు లైక్‌లు కొడుతూ మీరిలాగే కలకాలం హ్యాపీగా ఉండాలని కోరుకుంటున్నారు.

6tPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741